# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖరారు చేసిన ధరకు పొగాకు కొనుగోళ్లు జరగాల్సిందే

(మొదటి పేజీ తరువాయి)

సమస్యలపై మంత్రులు డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, కింజరాపు అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్, పొగాకు పండించే ప్రాంతాల శాసనసభ్యులు, పొగాకు బోర్డు చైర్మన్, ఈడీ, కొనుగోలు సంస్థల ప్రతినిధులు, వివిధ ప్రాంతాల రైతులతో సుమారు రెండు గంటలపాటు సుదీర్ఘంగా చర్చించారు. రైతుల సమస్యలు, కంపెనీల కొనుగోలు తీరు, ధరల అమలుపై సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగినట్లు మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ.....గుంటూరు టొబాకో బోర్డులో సహచర మంత్రులు అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవి తో కలిసి పొగాకు రైతులు, కొనుగోలు వ్యాపారులు, పొగాకు బోర్డు అధికారులతో సమావేశమై పొగాకు కొనుగోళ్ల పరిస్థితిపై సమీక్ష నిర్వహించాం. రైతులకు న్యాయం జరిగేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఖరారు చేసిన ధరకు పొగాకు కొనుగోళ్లు జరగాలని స్పష్టం చేశాం. ఇప్పటికే కుదిరిన ఒప్పందాలను వ్యాపారులు తప్పనిసరిగా గౌరవించాలని, కొనుగోళ్ల ప్రక్రియలో పొగాకు బోర్డు అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని ఆదేశించాం. రైతులకు కనీస మద్దతు ధర దక్కేలా ప్రభుత్వం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటుంది. రైతుల ప్రయోజనాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్నీ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశాం.రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది. వ్యవసాయ శాఖ, పొగాకు బోర్డు సమన్వయంతో తక్షణమే కార్యాచరణ చేపట్టి బోర్డు అనుమతితో పొగాకు సాగు చేసిన రైతులతో పాటు అనుమతి లేకుండా సాగు చేసిన రైతులు, కౌలు రైతులు సహా అర్హులైన ప్రతి పొగాకు రైతుకు రూ.50 వేల చొప్పున రెండు సంవత్సరాల వడ్డీలేని రుణం అందించేలా చర్యలు చేపడుతున్నామని మంత్రి వెల్లడించారు. లో గ్రేడ్ పొగాకు క్వింటా రూ.1000 రాష్ట్ర ప్రభుత్వమే ఇస్తోంది. రైతులకు ఎప్పుడు కష్టం వచ్చినా అండగా నిలబడింది టీడీపీనే. 2015లో పొగాకు రైతులకు వయాబులిటీ గ్యాప్ ఫండ్ ఇచ్చి ఆదుకున్నాం. గతేడాది రూ.300 కోట్లతో బర్లీ పొగాకు కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచాం. కూటమి ప్రభుత్వం రైతులకు అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

# ఆక్వా రైతుకు కూటమి సర్కారు తీపి కబురు

(మొదటి పేజీ తరువాయి)

కే. అచ్చెన్నాయుడు, గొట్టిపాటి రవికుమార్ హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ఆక్వా రైతులకు రూ.1.50కే విద్యుత్ సబ్సిడీ అమలుకు సంబంధించిన జీవోను మంత్రులు వేదికపై విడుదల చేయనున్నట్లు మంత్రి నిమ్మల తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ విషయంలో పలు నిబంధనలు, పరిమితులు విధించడంతో చాలామంది రైతులు ప్రయోజనం పొందలేకపోయారని పేర్కొన్నారు. ఆక్వా జోన్, నాన్ ఆక్వా జోన్, 10 ఎకరాల్లోపు సాగు వంటి నిబంధనలతో సబ్సిడీని పరిమితం చేశారని విమర్శించారు.జగన్ పాదయాత్ర సమయంలో యూనిట్ విద్యుత్తు రూ.1.50కే అందిస్తామని హామీ ఇచ్చినప్పటికీ.. అధికారంలోకి వచ్చిన తర్వాత నిబంధనలు, పరిమితులతో కొద్దిమంది రైతులకే ప్రయోజనం కల్పించారని ఆరోపించారు.

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆక్వా రంగాన్ని ఆదుకునే దిశగా తీసుకున్న నిర్ణయంతో రైతుల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఆక్వా, నాన్ ఆక్వా నిబంధనలను తొలగించి రూ.1.50కే విద్యుత్ సబ్సిడీ అమలు చేయడం ద్వారా ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకుందని మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్కు కృతజ్ఞతలు తెలిపేందుకు భారీగా రైతులు సభకు తరలిరానున్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో పోషణ అభియాన్‌తో బాలల ఆరోగ్యానికి బలమైన పునాది

(మొదటి పేజీ తరువాయి)

ద్వారా చిన్నారులకు మెరుగైన వాతావరణం, నాణ్యమైన పోషణ, ప్రాథమిక విద్య, ఆరోగ్య సంరక్షణ అందించేందుకు చర్యలు చేపడుతున్నారని పేర్కొన్నారు. సాక్షం అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎల్ఈడి స్క్రీన్లు, శుద్ధమైన తాగునీటి సదుపాయాలు, పోషణ వాటికలు, ఈసిసిఈ ఆధారిత విద్యా సామగ్రి, బాల పెయింటింగ్స్ వంటి సదుపాయాలు చిన్నారుల అభ్యాసాన్ని మరింత ఆసక్తికరంగా మార్చడంతో పాటు వారి మానసిక, శారీరక వికాసానికి దోహదపడతాయని తెలిపారు. 0--3 సంవత్సరాల పిల్లలకు ప్రారంభ దశ సంరక్షణ, 3--6 సంవత్సరాల పిల్లలకు ప్రారంభ బాల్య విద్య (ఈసిసిఈ), పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణపై ప్రత్యేక దష్టి పెట్టడం ద్వారా చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నారని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అన్నారు. ఆరోగ్యకరమైన బాల్యం, మెరుగైన విద్య, బలమైన భవిష్యత్తు లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్‌లోని వేలాది మంది చిన్నారులకు ప్రయోజనం చేకూరుస్తాయని తెలిపారు. బాలల ఆరోగ్యం, పోషణ, విద్యపై పెట్టే ప్రతి అడుగు దేశ భవిష్యత్తుపై పెట్టుబడేనని ఆయన పేర్కొన్నారు.

# ప్రియాంక కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండ

(మొదటి పేజీ తరువాయి)

వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రియాంక తండ్రి, కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ.20 లక్షల ఆర్థిక సాయం చెక్కును ప్రియాంక తండ్రికి అందించారు. ఈ సందర్భంగా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ.. ప్రియాంక మతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఇందుకు కారణమైన నేరస్థులపై కఠిన చర్యలు తీసుకుని, వారికి కఠిన శిక్షలు పడేలా చూస్తామని హామీ ఇచ్చారు.ప్రియాంక చికిత్స పొందిన సమయంలో ఆసుపత్రిలో అయిన వైద్య ఖర్చులతో పాటు, ఆమె మెడికల్ పీజీ సీటుకు సంబంధించిన ఫీజు ఖర్చులను కూడా రాష్ట్ర ప్రభుత్వం తరఫున అందిస్తామని మంత్రి తెలిపారు. ఈ కష్ట సమయంలో ప్రియాంక కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రియాంక కుటుంబానికి అవసరమైన సహాయ సహకారాలను ప్రభుత్వం అందిస్తుందని, కుటుంబ సభ్యులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని విధాలా తోడుగా ఉంటామని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు.

# ఎఫ్‌సీవీ పొగాకు రైతుకు నష్టం రానివ్వం

(మొదటి పేజీ తరువాయి)

సమావేశాలు నిర్వహించి, ఎట్టి పరిస్థితుల్లోనైనా ఎఫ్‌సీవీ పొగాకు రైతులను ఈ సంక్షోభం నుంచి బయటపడేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. కేంద్ర వాణిజ్య శాఖతో పాటు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తోను పలుమార్లు చర్చించి సమస్యకు శాశ్వత పరిష్కారం తీసుకొచ్చేందుకు ప్రయత్నించామని చెప్పారు.

రైతులకు అదనపు ఆర్థిక సహాయం అందించే అంశంపై తొలుత కేంద్రంతో చర్చలు జరిపామని, అయితే ఇతర పొగాకు పండించే రాష్ట్రాల నుంచి కూడా ఇలాంటి డిమాండ్లు వచ్చే అవకాశం ఉందన్న కారణంతో ఆ ప్రతిపాదన ముందుకు సాగలేదన్నారు. దీంతో అధికారులు, రైతులు, పొగాకు బోర్డు ప్రతినిధులతో మరోసారి చర్చించి ఈ ఏడాది రైతులకు నష్టం జరగకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టామని వివరించారు. పొగాకును నాలుగు గ్రేడ్లుగా విభజించి ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే తక్కువకు కొనుగోలు చేయవద్దని కంపెనీలకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు మంత్రి తెలిపారు. బ్రైట్ గ్రేడ్‌కు కిలో రూ.230కు తగ్గకుండా, మీడియం గ్రేడ్‌కు రూ.190కు తగ్గకుండా, ఆఫ్‌స్టైల్‌కు రూ.130కు తగ్గకుండా, లో గ్రేడ్‌కు రూ.110కు తగ్గకుండా కొనుగోలు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఈ నెల 5వ తేదీన ముఖ్యమంత్రి ఈ ధరలపై నిర్ణయం తీసుకున్నారని, అనంతరం కేంద్ర సహాయ మంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పొగాకు బోర్డు అధికారులు, ట్రేడర్లతో మాట్లాడి నిర్ణయించిన ధరలకు కొనుగోలు చేయాలని స్పష్టం చేశారని తెలిపారు.అయితే కొన్ని కంపెనీలు క్షేత్రస్థాయిలో నిర్ణయించిన ధరలను పాటించడం లేదన్న విషయం ప్రభుత్వం దష్టికి వచ్చిందన్నారు. అందుకే ఈరోజు ప్రత్యేక సమావేశం నిర్వహించి కంపెనీలకు స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశామని చెప్పారు. ''రేపటి నుంచి నాలుగు గ్రేడ్లకు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు అనుగుణంగానే ప్లాట్‌ఫారమ్‌లపై కొనుగోళ్లు జరగాలి. నిబంధనలు ఉల్లంఘిస్తే తీవ్ర చర్యలు తప్పవు'' అని మంత్రి హెచ్చరించారు. కంపెనీల ప్రతినిధులు తమ యాజమాన్యాలతో మాట్లాడి రేపటి నుంచి నిర్ణయించిన ధరలకు కట్టుబడి కొనుగోళ్లు చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. పొగాకు బోర్డు రైతులు చెల్లించిన నిధులతోనే నడుస్తున్న నేపథ్యంలో రైతులకు తిరిగి అండగా నిలవాల్సిన బాధ్యత బోర్డుపై ఉందని కేంద్రానికి స్పష్టం చేశామని మంత్రి తెలిపారు. దీనికి సానుకూలంగా స్పందించి ప్రతి రైతుకు రూ.50 వేల చొప్పున రెండు సంవత్సరాలపాటు వడ్డీలేని రుణం అందించేందుకు అంగీకరించారని చెప్పారు. ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. వ్యవసాయ శాఖ, పొగాకు బోర్డు సమన్వయంతో తక్షణమే కార్యాచరణ చేపట్టి బోర్డు అనుమతితో పొగాకు సాగు చేసిన రైతులతో పాటు అనుమతి లేకుండా సాగు చేసిన రైతులు, కౌలు రైతులు సహా అర్హులైన ప్రతి పొగాకు రైతుకు రూ.50 వేల చొప్పున రెండు సంవత్సరాల వడ్డీలేని రుణం అందించేలా చర్యలు చేపడుతున్నామని మంత్రి వెల్లడించారు.దీనితోపాటు ఆఫ్‌స్టైల్, లో గ్రేడ్ పొగాకు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా అండగా నిలవాలని నిర్ణయించిందన్నారు. 94 మిలియన్ కేజీల ఆఫ్‌స్టైల్, లో గ్రేడ్ పొగాకుకు క్వింటాల్‌కు రూ.1,000 చొప్పున రాష్ట్ర ప్రభుత్వం సహాయం అందించాలని నిర్ణయించిందని, అంటే కిలోకు రూ.10 మేర అదనపు సాయం అందుతుందని తెలిపారు.

# మిగిలిన వారికి వారంలోగా నేతన్న సేవలో

**అమరావతి,ఆగస్టు,10,(మనం ప్రత్యేక ప్రతినిధి):** అర్హులైన నేతన్నలందరికీ నేతన్నల సేవలో పథకం కింద ఆర్థిక సహాయమందిస్తామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. ఇప్పటి వరకూ వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, వాటిలో అర్హులను గుర్తించి, వారం రోజుల్లోగా రూ.25 వేల ఆర్థిక సాయం అందిస్తామన్నారు.

రాష్ట్ర సచివాయంలోని తన ఛాంబర్ లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. నేతన్నలందరూ గౌరవ ప్రదమైన జీవనం సాగించాలన్నదే సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ లక్ష్యమన్నారు. ఇందులో భాగంగా చేనేత రంగ అభివద్ధికి కార్యక్రమాలు చేపడుతూనే, నేతన్నలకు వ్యక్తిగత లబ్ధి కలిగించేలా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. 50 ఏళ్లు నిండిన చేనేతలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 ఏళ్లు నిండిన 85,678 మంది చేనేతలకు రూ.నాలుగు వేల చొప్పున పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినవిధంగా చేనేతలకు ఉచిత విద్యుత్ అందజేస్తున్నామన్నారు.

62,541 మందికి నేతన్నల కుటుంబాలకు ఉచిత విద్యుత్ పథకం కింద 200 యూనిట్లు, 500 యూనిట్లు అందజేస్తున్నామన్నారు. చేనేత కుటుంబాలకు మరింత ఆర్థిక మేలు కలుగజేయాలన్న ఉద్దేశంతో సీఎం చంద్రబాబునాయుడు ఇటీవల నేతన్నల సేవలో పథకాన్నికి శ్రీకారం చుట్టారన్నారు. ఇందులో భాగంగా 71,536 మందికి రూ.25 వేల చొప్పున్న ఆర్థిక సాయం అందించామన్నారు. అర్హులు ఇంకా ఉన్నారన్న ఉద్దేశంతో దరఖాస్తులు కూడా స్వీకరించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 13,678 మంది నేతన్నల సేవలో పథకానికి దరఖాస్తులు చేసుకున్నారన్నారు. వారిలో అర్హులను గుర్తించి వారం రోజుల్లోగా రూ.25 వేల ఆర్థిక సాయాన్ని అందజేస్తామని మంత్రి సవిత తెలిపారు.

**ఆర్థిక సాయం అందలేదనే ఫిర్యాదు రాకూడదు...**

అంతకుముందు చేనేత, జౌళి శాఖాధికారులతో మంత్రి సవిత తన ఛాంబర్ లో సమీక్షా సమావేశం నిర్వహించారు. చేనేతలకు ఆర్థిక దన్ను కల్పించాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న నేతన్న సేవలో పథకాన్ని అర్హులకు అందజేయాలన్నారు. ఈ పథకం కోసం వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలించి, అర్హులను గుర్తించాలన్నారు. వారందరికీ ప్రభుత్వం అందజేసే పథకం కింద లబ్ధిదారులుగా ఎంపిక చేయాలన్నారు. తమకు ఆర్థిక సాయం అందలేదనే ఫిర్యాదులుగాని, దరఖాస్తులుగాని మరోసారి రాకూడదన్నారు. సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్ లక్ష్య సాధనకు అధికారులంతా చిత్తశుద్ధితో పనిచేయాలని స్పష్టంచేశారు.

ఈ సమీక్షా సమావేశంలో చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, ఇతర అధికారులు, వర్చువల్ గా ఆయా జిల్లాలకు చెందిన ఏడీలు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా వైయస్ఆర్‌సీపీ డీఎస్సీ నిరసన ర్యాలీలు

- డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణకు డిమాండ్



**తాడేపల్లి, ఆగస్టు 10 (మనం ప్రతినిధి):** డీఎస్సీ-2025 నియామకాల్లో అవకతవకలపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలని, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ రాజీనామా చేయాలని కోరుతూ వైయస్ఆర్‌సీపీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరసన ర్యాలీలు పలు జిల్లాల్లో ఉధతంగా కొనసాగాయి. పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ర్యాలీలను అడ్డుకునేందుకు పోలీసులు భారీగా మోహరించడం, బారికేడ్లు ఏర్పాటు చేయడం, నోటీసులు ఇవ్వడం, హౌస్ అరెస్టులు చేయడం, అరెస్టులు చేయడం వంటి చర్యలు చేపట్టినా పార్టీ శ్రేణులు నిరసనలకు తరలివచ్చాయి. డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ, లోకేశ్ రాజీనామా ప్రధాన డిమాండ్లుగా నిరసనలు కొనసాగాయి.

**వైయస్సార్ జిల్లా**

కడపలో వైయస్ఆర్‌సీపీ కార్యాలయం నుంచి ప్రారంభమైన డీఎస్సీ నిరసన ర్యాలీలో కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి పాల్గొన్నారు. ర్యాలీని అడ్డుకునేందుకు పోలీసులు భారీగా మోహరించినా పార్టీ శ్రేణులు ముందుకు సాగాయి. జమ్మలమడుగులో ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీకి సిద్ధమైన నాయకులు, కార్యకర్తలను అడ్డుకునేందుకు పోలీసులు భారీ గేట్లు ఏర్పాటు చేశారు. బద్వేలులో జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించగా ఎమ్మెల్సీ గోవింద్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా, రాష్ట్ర విద్యార్థి విభాగ ప్రధాన కార్యదర్శి ఆదిత్‌రెడ్డి పాల్గొన్నారు. పులివెందులలో ఆర్డీవో కార్యాలయానికి వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్లిన వైయస్ఆర్‌సీపీ శ్రేణులను పోలీసులు అడ్డుకుని లాఠీఛార్జ్ చేసినట్లు ఫైల్‌లో పేర్కొంది. అనంతరం పులివెందులలో భారీ ర్యాలీ నిర్వహించారు.

**చిత్తూరు జిల్లా**

పూతలపట్టు నియోజకవర్గ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో భారీ డీఎస్సీ నిరసన ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ సాగింది. పోలీసులు ఆంక్షలు విధించినప్పటికీ వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సమగ్ర భూసర్వే వైఎస్ జగన్ ఘనత

- జగన్ చేసిన పనులకు క్రెడిట్ కొట్టేస్తున్నారు
- ఒకే ఒక్క జీవోతో 22-ఏలోని భూములను జగన్ గారు విడుదల చేశారు
- చంద్రబాబు అబద్ధాలపై ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ ఆగ్రహం



**తాడేపల్లి,ఆగస్టు,10,(మనం ప్రతినిధి):** వైఎస్ జగన్ గారు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చేపట్టిన సమగ్ర భూసర్వేకు ఇప్పుడు చంద్రబాబు క్రెడిట్ కొట్టేస్తున్నాడని ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్ మండిపడ్డారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ పట్టాదారు పాస్‌బుక్స్, సమగ్ర భూసర్వే, ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్, 22- ఏ భూముల విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పచ్చి అబద్ధాలు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వందేళ్ల తర్వాత రాష్ట్రంలో సమగ్ర భూసర్వేకు శ్రీకారం చుట్టింది వైఎస్ జగన్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. జగన్ హయాంలో సమగ్ర భూసర్వే ప్రారంభించినప్పుడు భూములు కొట్టేయడానికి సర్వే చేస్తున్నారంటూ చంద్రబాబు నాయుడు ప్రజలను తప్పుదోవ పట్టించారని, ఇప్పుడు అధికారంలోకి వచ్చి అదే సమగ్ర భూసర్వేను తానే ప్రారంభించానంటూ గొప్పలు చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు.

ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ విషయంలోనూ చంద్రబాబు నాయుడిది ద్వంద్వ వైఖరేనని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వ అనుమతితో ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ తీసుకొచ్చి అమలు చేయాలని జగన్ ప్రభుత్వం ప్రయత్నించినప్పుడు భూములు లాక్కుంటున్నారంటూ చంద్రబాబు దుష్ప్రచారం చేశారని, ఇప్పుడు అదే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను చంద్రబాబు ప్రభుత్వం అమలు చేస్తోందని విమర్శించారు. టెక్నాలజీ గురించి గొప్పలు చెప్పుకునే చంద్రబాబుకు వాస్తవానికి 'అబద్ధం అనే సాఫ్ట్‌వేర్' మాత్రమే బాగా తెలుసని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఘాటుగా విమర్శించారు. బ్లాక్‌చెయిన్ టెక్నాలజీ, క్యూఆర్ కోడ్, సమగ్ర భూసర్వే వంటి కార్యక్రమాలను తానే ప్రారంభించానని చంద్రబాబు చెప్పుకోవడం క్రెడిట్ చోరీకి నిదర్శనమని మొండితోక అరుణ్ కుమార్ పేర్కొన్నారు. సమగ్ర భూ సర్వే కోసం విమానాలు, హెలిక్యాప్టర్లు, హైఎండ్ డ్రోన్లు వాడాం వైఎస్ జగన్ హయాంలో సమగ్ర భూసర్వే కోసం రెండు విమానాలు, నాలుగు హెలికాప్టర్లు, 200కుపైగా హైఎండ్ డ్రోన్లను మేము వినియోగించాం. (జి.ఎన్.యస్.యస్)., (సిఓఆర్.యస్),, (ఆర్టీకె), (ఎన్ఆర్టీకె), (జిఐయస్) వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి భూసర్వే నిర్వహించాం. ఈ టెక్నాలజీ అంతా మేము ఉపయోగిస్తే, ఈరోజు మీరు అసలు ఈ టెక్నాలజీ అంతా నేనే తీసుకొచ్చాను, నేనే భూసర్వే చేశాను అన్నట్టుగా మాట్లాడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 17,461 రెవెన్యూ గ్రామాలు ఉంటే, వైఎస్ జగన్ హయాంలో మేము సుమారు 6,800 గ్రామాల్లో సమగ్ర భూసర్వే నిర్వహించాం.

# మీ భూమి–మీ హక్కు

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ నేతత్వంలో ప్రజలు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రైతులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో సీఎం పాల్గొని వారి భూ సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదిక బహిరంగ సభలో ఆయన ప్రజలనుద్దేశించి కీలక ప్రసంగం చేశారు. ''మీ భూమి.. మీ పట్టా పుస్తకంపై ఇతరుల ఫోటోలు వేసుకోవడానికి వీల్లేదు. అందుకే గతంలో ఉన్న వివాదాస్పద పద్ధతులను పక్కనబెట్టి, కరెన్సీ నోట్లకు ఉండే తరహాలోనే అత్యంత భద్రతా ఫీచర్లు, క్యూఆర్ కోడ్ రాష్ట్ర ప్రభుత్వ అధికారిక రాజముద్రతో కూడిన సరికొత్త పాస్‌బుస్తకాలను దళారీ వ్యవస్థకు తావులేకుండా నేరుగా గ్రామసభల్లోనే అందిస్తున్నాం'' అని సీఎం తెలిపారు.సెక్షన్ 22ఏ నిషేధిత జాబితా నుండి విముక్తి:గత ప్రభుత్వ హయాంలో ఎవరైనా భూమి ఇవ్వకపోతే కక్షపూరితంగా వారి భూములను సెక్షన్ 22ఏ నిషేధిత జాబితాలో పెట్టేశారని చంద్రబాబు ఆరోపించారు. దీనివల్ల కట్టలు కట్టలుగా భూ సమస్యలు పేరుకుపోయాయన్నారు. ఈ సమస్యలన్నింటికీ ముగింపు పాడుతూ ఏలూరు జిల్లాలో మొత్తం 2024 ఎకరాలకు, ప్రత్యేకంగా కలిదిండి మండలంలో 495 ఎకరాల అసైన్డ్ మరియు మాజీ సైనికుల భూములకు 22ఏ నిబంధనల నుండి విముక్తి కల్పిస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసిందని, తద్వారా రైతులకు వారి భూములపై పూర్తి యాజమాన్య హక్కులు కల్పించామని ప్రకటించారు. గత వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన 'ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్' ప్రజల ఆస్తులను కాజేసేలా భయాందోళనలు సష్టించిందని మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం అధికారంలోకి రాగానే ఆ నల్లచట్టాన్ని రద్దు చేసి, భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి దఢ సంకల్పంతో ముందుకు వెళ్తున్నట్లు వెల్లడించారు. కేంద్రంలోని ప్రధాని మోదీ గారి నేతత్వంలో రాష్ట్రంలో 'డబుల్ ఇంజిన్' సర్కార్ వేగంగా అభివద్ధి పనులు చేపడుతోందని పేర్కొన్నారు.ముగింపు:కలిదిండి వేదికపై సీఎం చంద్రబాబు చేతుల మీదుగా పాస్‌బుస్తకాలు అందుకున్న రైతులు తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. భూ సమస్యలు తీరిన ఒక రైతు కుటుంబం సభలోనే ముఖ్యమంత్రికి పాదాభివందనం చేసి కతజ్ఞతలు తెలపడం అక్కడి వారిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సీసీఎల్ఏ జి. జయలక్ష్మి, రెవెన్యూ ఉన్నతాధికారులు మరియు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు. అనంతరం మధ్యాహ్నం స్థానిక ఏఎంసీ ఆవరణలో కైకలూరు నియోజకవర్గ టీడీపీ శ్రేణులతో సీఎం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

# భూమిలో పాతిపెట్టిన రూ. 5 లక్షలను చెదపురుగులు తినేశాయి

**కోటా, ఆగష్టు 10:** ఒక రైతు దొంగలకు భయపడి రూ.5 లక్షలను భూమిలో పాతిపెట్టారు. అయితే ఆ ప్రదేశాన్ని మర్చిపోవడంతో ఏడాది పాటు అవి దొరకలేదు. చివరికి ఆ డబ్బు దొరికినప్పటికీ అప్పటికే చెదపురుగులు తినేశాయి. రాజస్థాన్‌లో చోటు చేసుకున్న ఈ ఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. నెవాయి గ్రామ రైతు మంగిలాల్ ఏడాది కింద తన భూమి విక్రయించడంతో వచ్చిన రూ.5 లక్షలను ఓ సంచిలో మూటకట్టి వ్యవసాయ భూమిలో పాతిపెట్టారు. కొన్ని నెలల తర్వాత ఆ డబ్బు దాచిపెట్టిన స్థలం మర్చిపోవడంతో ఆందోళనకు గురయ్యారు. అదే విషయాన్ని కుటుంబసభ్యులకు చెప్పారు. దీంతో దాదాపు ఆరు ఎకరాలు ఉన్న పొలంలో పలుచోట్ల తవ్వి చూసినా దొరకలేదు. దానితో వారు ఆ సొమ్ముపై ఆశలొదిలేసుకున్నారు. అయితే, ఇటీవల విత్తనాలు వేయడానికి పొలం దున్నుతున్న సమయంలో డబ్బు సంచి బయటపడింది. కానీ, తెరిచి చూస్తే.. నోట్లను చెదపురుగులు తినేశాయి. వాటిలో స్వల్పంగా దెబ్బ తిన్న నోట్లను తీసుకొని ఆ కుటుంబం స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను సంప్రదించగా నోట్ల పరిస్థితి చూసి వాటిని తీసుకునేందుకు బ్యాంకు అధికారులు నిరాకరించారు. దానితో వారు ఆసొమ్ముపై మరోసారి ఆశలొదిలేసుకుని ఇంటి బాట పట్టారు.

# పిల్లాడి మంకు పట్టుతో ఆగిపోయిన విమానం

**ఒట్టావా, ఆగష్టు 10:** ఓ చిన్నారి సీటు బెల్ట్ పెట్టుకోకపోవడం వల్ల ఏకంగా విమాన సర్వీరద్దయిన వింత ఘటన కెనడాలో జరిగింది. విక్టోరియా అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి పోర్టర్ ఎయిర్లైన్స్ విమానం టొరంటోకు వెళ్లడానికి సిద్ధమైంది. అయితే, టేకాఫ్ కు సిద్ధంగా ఉన్న సమయంలో విమానంలోని ఓ చిన్నారి సీటు బెల్ట్ పెట్టుకోకుండా సీటుపై నిల్చొని ఉండడాన్ని సిబ్బంది గమనించారు. పాప తల్లి, క్యాబిన్ సిబ్బంది కలిసి సీటు బెల్ట్ పెట్టడానికి కొన్ని నిమిషాలపాటు ప్రయత్నించారు. అయితే చిన్నారి ఎంతకూ వినకుండా ఏడుస్తూ.. మంకు పట్టు పట్టడంతో ఏమీ చేయలేకపోయారు. దానితో విమానాన్ని టేకాఫ్ చేయడం అసురక్షితమని భావించిన సిబ్బంది వారిని దించేయాలని నిర్ణయించుకున్నారు. దీంతో విమానం తిరిగి టర్మినల్కు వెళ్లింది. చిన్నారిని, వారి తల్లిదండ్రులను విమానం నుంచి దించేసి.. నిబంధనల ప్రకారం వారి ఫ్లైట్ ప్లాన్లను తిరిగి ఫైల్ చేసేసరికి రాత్రి 12:30 గంటలు దాటింది. ఆ సమయానికి రన్ వేను మూసివేయడంతో విమాన ప్రయాణాన్ని రద్దు చేశారు. దీంతో అందులోని ప్రయాణికులు రాత్రి విమానాశ్రయంలోనే ఉండిపోవాల్సి వచ్చింది. మరునాడు వారిని అదే విమానంలో గమ్యస్థానాలకు తీసుకువెళ్లారు. ఈ ఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది.

# 'డాల్ఫిన్' తుపాను బీభత్సం

(మొదటి పేజీ తరువాయి)

తీరప్రాంత నగరాల్లోని దాదాపు 10లక్షల మందికి పైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. జెజియాంగ్ ప్రావిన్స్‌లో 1,500కు పైగా తాత్కాలిక శిబిరాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు.

షాంఘైలో గత 24 గంటల వ్యవధిలో దాదాపు 313 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యింది. గత 150 ఏళ్ల చరిత్రలో ఇదే అత్యధిక వర్షపాతమని అధికారులు పేర్కొన్నారు. వందకు పైగా వీధులు జలమయం అవ్వడంతో ఇళ్లలోనే ఉండాలని ప్రజలకు సూచించారు. తుపాను కారణంగా షాంఘైలోని రెండు ప్రధాన విమానాశ్రయాల్లో 1,300కు పైగా విమాన సర్వీసులను రద్దు చేశారు. కొండచరియలు విరిగిపడడంతో అనేక ప్రాంతాల్లో రోడ్డు, రైలు మార్గాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. చైనాలోని డాల్ఫిన్ తుపాను ప్రభావం తైవాన్, భారత్‌లపైనా పడే అవకాశం ఉన్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. దీనివల్ల చైనా సరిహద్దుల్లో ఉన్న భారత భూభాగంలోనూ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్లు తెలిపాయి.

చైనా తూర్పు తీరంలోని జెజియాంగ్ ప్రావిన్స్‌ను ఆదివారం మధ్యాహ్నం డాల్ఫిన్ తుపాను తాకింది. ఈ సంవత్సరం చైనాలో సంభవించిన తుపానుల్లో ఇది 13వది. దీంతో చైనా జాతీయ వాతావరణ సంస్థ అత్యున్నత స్థాయి రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఈ తుపానువల్ల గాలులు ఒక సెకనుకు 42 మీటర్ల వేగంతో వీస్తున్నాయి. తుపాను కారణంగా షాంఘైలోని రెండు ప్రముఖ విమానాశ్రయాల్లో దాదాపు 2,230 విమానాలు రద్దయ్యాయి. హాంగ్‌జవ్ నగరంలోని విమానాశ్రయంలో రాకపోకలు సాగించాల్సిన దాదాపు 500 విమానాలు రద్దయ్యాయి.

## 'అణు డిమాండ్' లేకుండానే ఇరాన్ తో డీల్..

# ట్రంప్ యూటర్న్?

(మొదటి పేజీ తరువాయి)

విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ అమెరికా మీడియా సంచలన కథనం ప్రచురించింది.ఇరాన్ ఎలాంటి షరతులు లేకుండా హర్మూజ్ జలసంధిని పూర్తిగా అందుబాటులోకి తెస్తే ఆ దేశంతో ఒప్పందం కుదుర్చుకుందామని ట్రంప్ తన సన్నిహిత వర్గాలకు ప్రైవేటుగా చెప్పినట్లు సమాచారం. అణు డీల్ లేకుండానే ఈ యుద్ధాన్ని ముగించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ఆయన పేర్కొన్నారట. శాంతి ఒప్పందం విషయంలో ఇటీవల అమెరికా-ఇరాన్ మధ్య జరిగిన చర్చలు ఫలించలేదు. మరోవైపు, పశ్చిమాసియాలో ఘర్షణలు ఎంతకాలమైనా కొనసాగించేందుకు టెహ్రాన్ సిద్ధంగా ఉన్నట్లు సంకేతాలు వెలువడ్డాయి. ఈ పరిణామాల నేపథ్యంలోనే ట్రంప్ అణు డీల్‌పై వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది. హర్మూజ్ జలసంధిని తెరిచే విషయంలో ఇరాన్ తన డిమాండ్లను స్పష్టంగా చెబుతోంది. అమెరికా దిగ్బంధనాన్ని వెంటనే ఎత్తివేయడంతో పాటు ఈ ప్రాంతం నుంచి అగ్రరాజ్య దళాలు వెళ్లిపోవాలని టెహ్రాన్ డిమాండ్ చేసింది. యుద్ధాన్ని శాశ్వతంగా ముగించేవరకూ హర్మూజ్‌ను తెరవబోమని కరాఖండీగా చెప్పింది. ఇవన్నీ చర్చలకు అడ్డంకిగా మారాయి.

మరోవైపు, అమెరికాలో మధ్యంతర ఎన్నికలు దగ్గరపడుతున్నాయి. ఈ ఏడాది నవంబరులో అక్కడ ఎన్నికలు జరగనున్నాయి. ఇక, హర్మూజ్‌లో నౌకల రవాణాకు అంతరాయం కొనసాగుతుండటంతో చమురు ధరలు దిగిరావట్లేదు. ఈ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని యుద్ధం నుంచి బయటపడాలని ట్రంప్ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే, బహిరంగంగా మాత్రం ఈ ఉద్రిక్తతలపై ట్రంప్ చేస్తున్న ప్రకటనలు భిన్నంగా ఉంటున్నాయి. తాజాగా ఓ మీడియాతో మాట్లాడుతూ.. 'ఇరాన్‌తో చర్చల విషయంలో తొందరేం లేదు. మేం ప్రశాంతంగా ఉన్నాం. టెహ్రాన్‌లో ద్రవ్యోల్బణం తీవ్రంగా ఉంది. వారి వద్ద సరిపడా నగదు లేదు' అని వ్యాఖ్యానించడం గమనార్హం.

మరోవైపు, అమెరికాపై ఇరాన్ మళ్లీ తీవ్ర హెచ్చరికలు చేసింది. ఒకవేళ అగ్రరాజ్య సిబ్బంది తమ దేశంలో అడుగుపెడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆ దేశ బ్రిగేడియర్ జనరల్ అలీ జహన్‌షాహీ హెచ్చరించారు. ప్రత్యర్థి చర్యలకు గట్టిగా బదులిస్తామన్నారు.

# చంద్రగిరిలో ఎగసిపడ్డ 'జనాగ్రహం'..!

**చంద్రగిరి ఆగస్టు 10 మనం న్యూస్:** చంద్రగిరి బైపాస్ జంక్షన్ వద్ద ఉదయం నుంచే సందడి మొదలైంది. సమయం గడిచేకొద్దీ ఒక్కొక్కరుగా చేరిన జనంతో జంక్షన్ కిక్కిరిసిపోయింది. చేతుల్లో జెండాలు.. మెడల్లో కండువాలు.. చేతుల్లో ప్లకార్డులు.. ప్రతి ఒక్కరి నోట నినాదాలు. కొద్దిసేపటికే బైపాస్ జంక్షన్ జనసంద్రంగా మారింది. డీఎస్సీ-2025 నియామకాలపై నిరసనగా వైఎస్ఆర్సీపీ చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జి చెవిరెడ్డి మోహిత్రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన భారీ ర్యాలీ మొదలైంది. 'డీఎస్సీ అక్రమాలపై సీబీఐ విచారణ జరపాలి.. నిరుద్యోగులకు న్యాయం చేయాలి.. మంత్రి లోకేశ్ రాజీనామా చేయాలి' అంటూ నినాదాలు ఒక్కసారిగా హోరెత్తాయి. ముందువరుసలో యువత, విద్యార్థులు కదలగా.. వెనుక నుంచి పార్టీ శ్రేణులు, మహిళలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అడుగులు కలిపారు. బైపాస్ నుంచి ప్రధాన రహదారిపైకి ర్యాలీ చేరే సరికి ఎటు చూసినా జనమే కనిపించింది. ర్యాలీ నెమ్మదిగా ముందుకు కదులుతున్నా నినాదాల వేగం మాత్రం తగ్గలేదు. 'న్యాయం కావాలి.. డీఎస్సీ అక్రమాలపై విచారణ జరపాలి.. మంత్రి పదవికి నారా లోకేష్ రాజీనామా చేయాలి' అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తూ యువత గర్జించింది.. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కార్యకర్తల మధ్య నడుస్తూ వారిని ఉత్సాహ పరిచారు. ఆయన వెంట భారీగా జనప్రవాహం కదిలింది. ఆ మార్గమంతా వైఎస్ఆర్సీపీ జెండాలు రెపరెపలాడటంతో చంద్రగిరి ప్రధాన వీధులన్నీ రాజకీయ నిరసన వేదికగా మారాయి. గతంలో




ఎన్నడూ లేని విధంగా 15వేల మంది జనం ఒక్కసారిగా చంద్రగిరి పట్టణంలోకి ప్రవేశించడంతో పోలీసులు ఉలిక్కి పడాల్సిన పరిస్థితి వచ్చింది. రెండు కిలోమీటర్ల ర్యాలీ నాలుగు గంటల పాటు సాగడంతో ప్రధాన రహదారి మొత్తం జనంతో నిండిపోయింది.. పోలీసులు అప్రమత్తమై ట్రాఫిక్ను దారి మళ్లించి ర్యాలీలో ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకున్నారు.చంద్రగిరి నియోజకవర్గం కేంద్రంగా చెవిరెడ్డి మోహిత్రెడ్డి నాయకత్వంలో చేపట్టిన భారీ నిరసన ర్యాలీ విజయవంతమైంది. చందగ్రిరి బైపాస్ రోడ్డు నుంచి టవర్ క్లాక్ వరకు సోమవారం చేపట్టిన నిరసన ర్యాలీలో 15వేల మందికిపైగా యువత, విద్యార్థులు, మహిళలు, నిరుద్యోగులు, వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ముందుగా బైపాస్రోడ్డు జంక్షన్ వద్ద ప్రచార రథంపైకి ఎక్కిన చెవిరెడ్డి మోహిత్రెడ్డి అందరికీ అభివాదం చేస్తూ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం

చంద్రబాబు ప్రభుత్వం మూడు మోసాలు..

ఆ ఇద్దరు.. జనంతో మమేకమై..

చంద్రగిరి పట్టణంలో చేపట్టిన భారీ నిరసన ర్యాలీలో చెవిరెడ్డి మోహిత్రెడ్డి, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డిలు ఇద్దరు జనంతో మమేకమైపోయారు. ర్యాలీ సాగినంత దూరం ప్లకార్డులు చేతబట్టుకుని పోరాటం తమకు కొత్తకాదు అన్నట్టుగా అడుగులు ముందుకు వేస్తూ నినాదాలతో హోరెత్తించారు. ప్రభుత్వ పతనానికి చంద్రగిరి నుంచే ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడుతోందని, ప్రభుత్వం చేసిన తప్పులు సరిదిద్దుకోకుంటే ప్రజల ముందు దోషిగా నిలబడటం ఖాయమని హెచ్చరించారు.

రెండు కిలోమీటర్లు.. నాలుగు గంటలు..

చంద్రగిరి బైపాస్ రోడ్డు నుంచి చంద్రగిరి టవర్క్లాక్ వరకు సుమారు రెండు కిలోమీటర్ల దూరం.. నాలుగు గంటల పాటు సాగిన ర్యాలీకి సుమారు 15 వేల మంది హాజరై తమ నిరసనను వ్యక్తం చేశారు. ఉదయం 9గంటలకు ప్రారంభమైన ఆ ర్యాలీ టవర్ క్లాక్ వద్దకు మధ్యాహ్నం 1 గంటలకు చేరుకుంది. మంత్రి నారా లోకేష్ స్వగ్రామం వున్న సొంత మండలంలోనే ఆయన శాఖకు సంబంధించిన డీఎస్సీ అంశంపై ఇంత భారీ ఎత్తున నిరసన జరగడం రాజకీయంగా చర్చకు దారితీసింది. ప్రభుత్వం స్పందించకపోతే ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని వైఎస్ఆర్ సీపీ నేతలు హెచ్చరించారు.

భద్రతలో చేతులెత్తేసిన పోలీసులు

చంద్రగిరిలో చేపట్టిన నిరసన ర్యాలీకి అనూహ్యంగా జనం పెరిగిపోవడంతో పోలీసులు కట్టడి చేయలేక చేతులెత్తేశారు. బైపాస్ జంక్షన్ నుంచి వాహనాలను దారిమళ్లించినప్పటికీ జనం విపరీతంగా రావడంతో ఆ వీధులన్నీ జనంతో కిక్కిరిశాయి. ఒకరిపై మరొకరు తొక్కుకుంటూ ముందుకు రావాల్సిన పరిస్థితి వచ్చింది. దీంతో చంద్రగిరి పోలీసులు భద్రత కల్పించలేమని చేతులెత్తేయగా ముందస్తు జాగ్రత్తలో భాగంగా చెవిరెడ్డి మోహిత్రెడ్డి 25 మంది ప్రయివేటు సెక్యూరిటీని ఏర్పాటు చేసుకోగా వారు రంగంలోకి దిగి నిరసన ర్యాలీ సజావుగా సాగేలా చర్యలు తీసుకున్నారు. టవర్క్లాక్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఈ ప్రభుత్వం యువతకు, నిరుద్యోగులకు, విద్యార్థులకు చేసిన మోసాన్ని బహిర్గతం చేస్తూ ర్యాలీని ముగించారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 333 అర్జీలు

**తిరుపతి, ఆగష్టు 10 మనం న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోవింద రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.



సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కు వచ్చిన అర్జీదారులకు గౌరవప్రదంగా కుర్చీల ఏర్పాటుతో, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు త్రాగునీటి సౌకర్యం, మెడికల్ క్యాంప్, గ్రామాల నుండి వచ్చు అర్జీదారులకు టి సరఫరా తదితర సౌకర్యాలను కల్పించి వారి సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా పీ జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ ఓపెనింగ్ లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. పీ జి ఆర్ ఎస్ లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లా రెవిన్యూ అధికారి నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు శివశంకర్ నాయక్, భరత్ నాయక్, నాగార్జున, రామాంజనమ్మ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ గీతాంజలి లతో కలసి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో సిబ్బంది రసీదులు అందించారు.

శాఖల వారీగా అర్జీల వివరాలు: రెవిన్యూ - 202, పంచాయితీ రాజ్- 41, సర్వే శాఖ -11, మునిసిపల్ శాఖ -9, స్వర్ణ గ్రామం/ స్వర్ణ వార్డు -9, హోం శాఖ - 8, పబ్లిక్ హెల్త్ -7, రూరల్ డెవలప్మెంట్ -7 , స్కూల్ ఎడ్యుకేషన్ -6, సెర్ప్-4, ఎండోమెంట్ -3, సివిల్ సప్లైస్ -3, సెకండరీ హెల్త్-3, వ్యవసాయ శాఖ -3, హౌసింగ్ -2, చేనేత-2, ఇరిగేషన్ -1, విద్యుత్ -1, ఆర్టిసి -1, గనులు శాఖ -1, మత్స్య శాఖ-1, గిరిజన సంక్షేమ శాఖ -1, ఉద్యాన శాఖ -1, ఎపి ఐ ఐ సి- 1, ఎన్టిఆర్ వైద్య సేవ-1, సోషల్ వెల్ఫేర్ -1, పంచాయితీ రాజ్ ఇంజనీరింగ్ -1, ఎం.జె.పి.ఎ.బి.-1 మొత్తం 333 అర్జీలు రావడం జరిగిందని, సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరయిన వివిధ శాఖలకు సంబందించిన జిల్లా అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదలకు ఆర్థిక భరోసా

- అత్యవసర వైద్య సహాయం అందించడంలో ప్రత్యేక శ్రద్ధ
- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్
- జీడీ నెల్లూరు నియోజకవర్గానికి ఇప్పటివరకు రూ.6.50 కోట్ల వరకు మంజూరు: జీడి నెల్లూరు ఎమ్మెల్యే వి.థామస్

**వెదురుకుప్పం, ఆగస్టు 10 మనం న్యూస్:** పేద, మధ్యతరగతి కుటుంబాల్లో అనుకోని వైద్య ఖర్చులు, కుటుంబ సభ్యుల మృతి వంటి అత్యవసర పరిస్థితుల్లో ఆర్థికంగా అండగా నిలిచేందుకు ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ (సిఎంఆర్ఎఫ్) ద్వారా సహాయం అందిస్తోందని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు.

సోమవారం జీడీ నెల్లూరు నియోజకవర్గంలోని వెదురుకుప్పం మండలం దేవళంపేట గ్రామంలో నిర్వహించిన సీఎం రిలీఫ్ ఫండ్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ నియోజక వర్గ శాసన సభ్యులు వి.థామస్ తో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం సుమారు రూ.400 కోట్ల మేర సీఎం రిలీఫ్ ఫండ్ కింద ఖర్చు చేస్తోందన్నారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలవాలనే మంచి ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు.

అత్యవసర వైద్య పరిస్థితుల్లో బాధితులకు తక్షణ



సహాయం అందించేందుకు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని తెలిపారు. ఇటీవల శకుంతల అనే యువతిని పాము కాటువేయడంతో ఆమెను సిమ్స్ ఆసుపత్రిలో చేర్పించగా, వైద్య చికిత్సకు సుమారు రూ.8 లక్షల వరకు బిల్లు అయినట్లు తెలిపారు. విషయం తన దృష్టికి వచ్చిన వెంటనే స్పందించి, 24 గంటల్లోనే సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.8 లక్షలను ఆసుపత్రికి జమ చేయించి ఆమెకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకున్నట్లు వివరించారు.

కుటుంబ సభ్యుడిని కోల్పోయిన కుటుంబానికి రూ.లక్ష ఆర్థిక సాయం

నియోజకవర్గానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త బుజ్జి కుమార్తె గంగానదిలో ప్రమాదవశాత్తు మృతి చెందిన ఘటనలో, గత ఐదారు సంవత్సరాలుగా సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, చెక్కు మంజూరయ్యేలా చర్యలు తీసుకున్నామని, ప్రస్తుతం బాధిత కుటుంబానికి రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు చెప్పారు.

మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు

నియోజకవర్గంలో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని గుర్తించే అంశంపై ఇప్పటికే జిల్లా కలెక్టర్తో చర్చించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో పరిశ్రమ ఏర్పాటు చేసి స్థానికంగా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

పాఠశాల భవనాల అభివృద్ధిపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని తెలిపారు. దేవళంపేటలోని విలేజ్ క్లినిక్ శిథిలావస్థకు చేరిన విషయాన్ని గుర్తించి, దాని అభివృద్ధికి సుమారు రూ.36 లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు. అదేవిధంగా శిథిలావస్థలో ఉన్న వెటర్నరీ భవనం విషయాన్ని కూడా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి, దాని అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

అవినీతికి తావులేకుండా ప్రజలకు సేవ

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ యువతరానికి చెందిన అధికారిగా, అవినీతికి తావులేకుండా పారదర్శకంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. రాష్ట్రంలోనే ఉత్తమంగా పనిచేస్తున్న కలెక్టర్లలో సుమిత్ కుమార్ ఒకరని పేర్కొన్నారు.జిల్లాలో ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో కలెక్టర్ పనిచేస్తున్నారని, ఆయన సేవలను రాష్ట్రవ్యాప్తంగా వినియోగించుకోవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి కూడా ఆయనను రాష్ట్రస్థాయిలో సేవలు అందించేందుకు ఆహ్వానిస్తున్నారని తెలిపారు. అయితే జిల్లాలో పెండింగ్లో ఉన్న పనులను పూర్తి చేసి వెళ్లేలా మరికొంతకాలం ఇక్కడే కొనసాగాలని కలెక్టర్ను కోరారు.

ప్రజలు చిన్నచిన్న సమస్యలపై పరస్పరం గొడవలు పడకుండా, ఒకరిపై ఒకరు ఫిర్యాదులు చేసుకోకుండా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య సమన్వయంతో సమస్యలను పరిష్కరించుకోవడమే అభివృద్ధికి మార్గమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రూఫ్ టాప్ సోలార్ లో ఎపిఎస్పిడిసిఎల్ కు మరో మైలురాయి

- ఎస్సీ, ఎస్టీల గృహాలపై సోలార్ వ్యవస్థ ఏర్పాటు పనులు వేగవంతం
- 50 వేల సర్వీసులు గ్రిడ్ కు అనుసంధానం

**తిరుపతి, ఆగష్టు 10 మనం న్యూస్ :** సాంప్రదాయేతర ఇంధన వనరుల వినియోగాన్ని ప్రోత్సహించడంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు సౌర విద్యుత్తును అందుబాటులోకి తీసుకువచ్చే పనులను ఎపిఎస్పిడిసిఎల్ వేగవంతం చేసింది. ఎస్సీ, ఎస్టీ విద్యుత్ వినియోగదారుల గృహాలపై రూఫ్ టాప్ సోలార్ వ్యవస్థలను ఏర్పాటు చేసి, వాటిని గ్రిడ్ కు అనుసంధానం చేసే క్రమంలో ఎపిఎస్పిడిసిఎల్ 50వేల సర్వీసుల మైలు రాయిని చేరుకుంది. రాష్ట్రంలోని మూడు విద్యుత్ పంపిణీ సంస్థల పరిధిలో అమలు చేస్తున్న రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ పనుల్లో 50 వేల సర్వీసులను గ్రిడ్ కు అనుసంధానం చేసిన తొలి విద్యుత్ పంపిణీ సంస్థగా ఎపిఎస్పిడిసిఎల్ నిలిచింది. రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ ఏర్పాటు అంశంలో జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్ 4వ స్థానంలో నిలవడం గొప్ప విషయం.

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు




చేస్తున్న పిఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం కింద దేశవ్యాప్తంగా ఒక కోటి రూఫ్ టాప్ సోలార్ సిస్టమ్స్ ను ఏర్పాటు చేయాలనే లక్ష్యంలో భాగంగా నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లో 415 మెగావాట్ల సామర్థ్యంతో 2.07 లక్షల ఎస్సీ, ఎస్టీ వినియోగదారుల గృహాలపై రూఫ్ టాప్ సోలార్ వ్యవస్థలను ఏర్పాటు చేయడంపై ఎపిఎస్పిడిసిఎల్ ప్రత్యేక దృష్టి సారించింది. ఈ పనుల్లో భాగంగా ప్రస్తుతం నూతన, పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ (ఎంఎన్ఆర్ఇ) పోర్టల్ యుటిలిటీ లెడ్ అగ్రిగేషన్ (యుఎల్ఎ) అధికారిక గణాంకాల మేరకు 203.95 మెగావాట్ల సామర్థ్యంతో 1.01 లక్షల గృహాలపై సోలార్ వ్యవస్థలను ఎపిఎస్పిడిసిఎల్ ఏర్పాటు చేసింది. మిగిలిన గృహాలకు కూడా సోలార్ ఏర్పాటు పనులను ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది.

రూఫ్ టాప్ సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు వీలుగా ఎస్సీ, ఎస్టీ వినియోగదారుల నుంచి అంగీకార పత్రాల స్వీకరణ నుంచి సౌర వ్యవస్థ ఏర్పాటు, తనిఖీ, గ్రిడ్ కు అనుసంధానం చేసే వరకు ప్రక్రియను వేగవంతం చేయడం జరుగుతోంది. అర్హులైన ఎస్సీ, ఎస్టీ కుటుంబాలు తమ గృహాలపై సోలార్ విద్యుత్ వ్యవస్థను ఏర్పాటు చేసుకుని, ఉత్పత్తి చేసిన విద్యుత్తును గ్రిడ్ కు పంపించడం ద్వారా సాంప్రదాయేతర ఇంధన వనరుల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు అవకాశం ఏర్పడుతోంది.

అధికారులు, సిబ్బందికి అభినందనలు: శివశంకర్ లోతేటి, సిఎండి, ఎపిఎస్పిడిసిఎల్

సిఎస్పిడిసిఎల్ పరిధిలో క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బందితోపాటు సంబంధిత ఏజెన్సీల సమన్వయంతో సోలార్ ఏర్పాటు పనులను త్వరితగతిన పూర్తి చేయాలనే లక్ష్యంతో ఎపిఎస్పిడిసిఎల్ పని చేస్తోంది. సౌర విద్యుత్ వినియోగాన్ని మరింత ప్రోత్సహించడంతోపాటు గ్రిడ్ కు అనుసంధానం పనుల్లో సంస్థ 50 వేల మైలు రాయిని చేరుకోవడం చాలా సంతోషంగా వుంది. ఈ ప్రక్రియలో సంస్థ అధికారులు, సిబ్బంది, సోలార్ ఏజెన్సీల కృషి అభినందనీయం. ఇప్పటివరకు 1.01 లక్ష గృహాలపై సోలార్ వ్యవస్థలను ఏర్పాటు చేశాం. మిగిలిన 1.06 లక్షల గృహాలపై కూడా నిర్ణీత గడువు లోగా సోలార్ ఏర్పాటు పనులను పూర్తి చేస్తాం.

# రైతన్న మీ కోసం కార్యక్రమం

- ప్రకృతి వ్యవసాయ క్షేత్రాల సందర్శన
- విత్తన గుళికలు తయారీ
- ఎల్ నినో రైతులకు అవగాహన

**వడమాలపేట ఆగస్టు 10 మనం న్యూస్:** పిఎండిఎస్ సాగు, సీడ్ పెల్లటైజేష్న ప్రత్యేక దృష్టి వడమాలపేట మండలంలో నిర్వహిస్తున్న రైతన్న మీ కోసం కార్యక్రమాన్ని తనిఖీ చేసేందుకు కమిషనర్ కార్యాలయం, గుంటూరు సంయుక్త వ్యవసాయ సంచాలకులు, ప్రత్యేక అధికారి ఎం. విజయభారతి తిరుపతి జిల్లా వనమాల పేట మండలం పాదిరేడు గ్రామం లోని ఈ .భాస్కర్ నాయుడు పొలాలను సందర్శించారు .ఈ సందర్భంగా వేరుశెనగ పంటలు, పిఎండిఎస్ సాగు, ప్రతి సర్వే నెంబర్ పంట ఆరోగ్య పరిస్థితి , అలాగే ఎల్నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను క్షేత్రస్థాయిలో



పరిశీలించారు. ఎల్నినో ప్రభావం నేపథ్యంలో రైతులు బీడు భూముల్లో పిఎండిఎస్ విత్తనాల సాగును ప్రోత్సహించాలని, అలాగే వ్యవసాయ శాఖ, రైతు సాధికార సంస్థ (ప్రకృతి వ్యవసాయ శాఖ) ఆధ్వర్యంలో చేపడుతున్న సీడ్ పెల్లటైజేషన్ విధానాన్ని వినియోగించుకోవాలని ప్రత్యేక అధికారి సూచించారు. సీడ్ పెల్లటైజేషన్ ద్వారా విత్తనాల నాణ్యత, మొలక శాతం మెరుగుపడటంతో పాటు భూసారాన్ని పెంపొందించుకోవడానికి, ఎరువుల వినియోగం మరియు సాగు ఖర్చులను తగ్గించుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు.

ఈ సందర్భంగా తిరుపతి జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ ఎస్. ప్రసాదరావు మాట్లాడుతూ, 2026 ఖరీఫ్ సీజన్లో తిరుపతి జిల్లాలో ఇప్పటికే సుమారు 55 వేల ఎకరాల్లో పిఎండిఎస్ విత్తనాల సాగును, సీడ్ పెల్లటైజేషన్ ద్వారా మరో 10 వేల ఎకరాల్లో సాగును చేపడుతున్నట్లు తెలిపారు. రైతులందరూ ఈ క్రాప్ బుకింగ్ చేసుకుని పార్మర్ యాప్ ను డౌన్లోడ్ చేసుకుని వ్యవసాయానికి అవసరమైన సాంకేతిక సహాయాన్ని ఎప్పటికప్పుడు పొందాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ కార్యాలయ ఏ డి ఏ జి. ధనంజయ రెడ్డి, ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఏ .షణ్ముగం, జిల్లా టెక్నికల్ ఇన్చార్జి రవిచంద్ర ప్రసాద్, అడిషనల్ డిపిఎం పట్టాభి రెడ్డి, టీం లీడర్ విమల, జిల్లా వ్యవసాయ అధికారి వి. హరిత, పుత్తూరు సహాయ వ్యవసాయ సంచాలకులు కె. లక్ష్మీదేవి, సాంకేతిక వ్యవసాయ అధికారి జి. యామిని, వడమాలపేట మండల వ్యవసాయ అధికారి ఎ. విజయకుమార్, గ్రామాభ్యుదయ రైతు ఈ.భాస్కర్ నాయుడు, ఎత్తిరాజులు,

గ్రామ వ్యవసాయ సహాయకులు మోహన్, సాగర్ రెడ్డి, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది శ్రీధర్, ప్రభాకర్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# మదనపల్లె జైల్ భరో సందర్బంగా 35 మంది అరెస్ట్

## సంయుక్త కిసాన్ మోర్చా,,జాతీయ కార్మిక సంఘాల పిలుపు మేరకు కలెక్టరేట్ ముట్టడి.

**మదనపల్లె ఆగస్టు 10 మనం న్యూస్:** సంయుక్త కిసాన్ మోర్చా , కార్మికసంఘాల పిలుపుమేరకు దేశ వ్యాప్త జైల్ భరో కార్యక్రమం లో భాగంగా మదనపల్లె కలెక్టర్ కార్యాలయం వద్ద,, రైతు సంఘాలు,, బికెయంయు,, ఎఐటియుసి, సి ఐ టియు ఆధ్వర్యంలో సోమవారం పికెటింగ్ నిర్వహించారు.. ఈ సందర్బంగా పోలీసులు 35 మంది రైతు సంఘం,, కార్మికసంఘాల, నేతలను అరెస్ట్ చేశారు..

జైల్ భరో కార్యక్రమం లో భాగం తొలుత మిషన్ కాంపౌండ్ నుండి ప్రదర్శన గా




కార్మిక,కర్షక సంఘ నేతలు కలెక్టరేట్ వైపు నినాదాలతో వచ్చారు. మోడీ డౌన్ డౌన్,, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలు నశించాలి,, కార్మికుల కనీస వేతనం 31 వేలు ఇవ్వాలి,, కార్మిక చట్టాలు, నాలుగు కోడ్లుగా కుదించడం దుర్మార్గం ,, రైతుఆదాయం రెట్టింపు చేసే చర్యలు చేపట్టాలని,, వ్యవసాయ కూలీల పని దినాలు 200 కు పెంచి,, రోజుకు 700 అందచేయాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం కలెక్టరేట్ వద్ద శాంతియుతంగా పికెటింగ్ చేస్తున్న రైతు సంఘం, రాష్ట్ర నాయకులు,, డా.టి. జనార్దన్,, బికెయంయు, జిల్లా అధ్యక్షులు తోపు. కృష్ణప్ప,, ఎఐటియుసి నాయకులు మనోహర్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, సిఐటియు జిల్లా అధ్యక్షుడు హరి శర్మ, అంగన్వాడీ టీచర్స్ కార్యదర్శి గంగాదేవి తోపాటు 35 మంది కార్మిక రైతు సంఘ నేతలను వన్ టౌన్ పోలీసులు అరెస్టు చేసి తీసుకెళ్లారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం గత 12 సంవత్సరాలుగా కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను కొనసాగిస్తూ గతంలో సాధించిన కార్మిక చట్టాలను రద్దు చేయడం,, కనీస వేతనాలు ఇవ్వకపోవడం దుర్మార్గమన్నారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని నేడు రైతుల ఆత్మహత్యలకు కారణం అవుతూ, వారికి కనీస గిట్టుబాటు ధర అమలు చేయడం లేదని విమర్శించారు. ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ, కార్పొరేట్ లకు ఊడిగం చేయడం,, ఉపాధి కల్పన లేకపోవడం వల్ల నిరుద్యోగ యువకుల్లో అశాంతి, అలజడికి కారకులతున్నారని పేర్కొన్నారు. కార్మికులకు కనీస వేతనం 31,000, అందజేయాలని, వ్యవసాయ కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించాలని వారు కోరారు.. కార్మిక రైతు సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో మరింత ఉధృతంగా పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిహెచ్ పి ఎస్ కార్యదర్శి హరి,, బి కెయంయు నేత మునిరత్నం నాయుడు,,గజపతి,,తిరుమల,,దేవా,, రాధా సియుటియు నాయకులు గంగాదేవి,, మధురవాణి,, జ్యోతి , విజయ తదితరులు పాల్గొన్నారు అనంతరం వన్ టౌన్ పోలీసులు సొంత పూచికత్తు మీద అరెస్టయిన కార్మిక,, రైతు నేతలను విడుదల చేశారు.

# స్వాతంత్ర్య దినోత్సవం-2026 వేడుకలను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలి

**తిరుపతి ఆగస్టు 10 మనం న్యూస్:** భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన దేశ నిర్మాణంలో భాగస్వాములు ప్రచార కార్యక్రమాన్ని జిల్లాలో ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం స్థానిక జిల్లా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోవింద రావు జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు తో కలసి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన ముందస్తు ప్రచార కార్యక్రమాలు, ప్రత్యక్ష కార్యక్రమాలు, సోషల్ మీడియా ప్రచారం, విద్యార్థుల భాగస్వామ్యం, మొక్కలు నాటే కార్యక్రమం, హర్ ఘర్ తిరంగా, మువ్వన్నెల విద్యుత్ దీపాలంకరణ తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... స్వాతంత్ర్య దినోత్సవాన్ని కేవలం వేడుకగా కాకుండా దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడి భాగస్వామ్యాన్ని చాటే కార్యక్రమంగా నిర్వహించాలన్నారు. ప్రజలు కేవలం వేడుకలను వీక్షించే వారిగా కాకుండా, తమ బాధ్యతను గుర్తించి దేశ, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములుగా మారేలా ఆగస్టు 10 నుంచి 15వ తేదీ వరకు విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. ఆగస్టు 13 నుంచి 15వ తేదీ వరకు జిల్లాలోని ప్రతి ఇంటిపై, వాణిజ్య సముదాయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలపై జాతీయ జెండాను ఎగురవేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆగస్టు 14న జిల్లావ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యతను కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. జాతీయ జెండాను చేతబట్టి దేశ నిర్మాణంలో నా వంతు కృషి చేస్తాను అనే స్ఫూర్తితో ప్రతిజ్ఞ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయాలన్నారు. ఆగస్టు 14, 15 తేదీల్లో జిల్లాలోని ప్రభుత్వ భవనాలు, జన సంచారం ఎక్కువ ఉన్న ప్రదేశాలు, ఆసుపత్రులు, రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు తదితర ముఖ్య ప్రదేశాలను జాతీయ జెండాలోని మువ్వన్నెలతో విద్యుత్ దీపాలతో ప్రజల్లో జాతీయ భావాన్ని, దేశభక్తిని పెంపొందించేలా అలంకరించాలని సంబంధిత శాఖలను ఆదేశించారు.

జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల్లో ఆగస్టు 10 నుంచి 15వ తేదీ వరకు అనే నేను కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో అవగాహన ర్యాలీలు నిర్వహించాలని తెలిపారు. అనే నేను కార్యక్రమం ద్వారా విద్యార్థులు భవిష్యత్తులో తాము ఏమవ్వాలనుకుంటున్నారో, రాష్ట్రానికి, దేశానికి ఎలా సేవ చేయాలనుకుంటున్నారో, దేశ నిర్మాణంపై వారి దృష్టికోణం ప్రతిబింబించేలా ఉండాలని సూచించారు. ఉత్తమ ప్రతిజ్ఞలను స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రదర్శించి విద్యార్థులను ప్రోత్సహించాలని తెలిపారు.

# స్వాతంత్ర్య దినోత్సవం-2026 వేడుకలను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలి

**తిరుపతి ఆగస్టు 10 మనం న్యూస్:** భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన దేశ నిర్మాణంలో భాగస్వాములు ప్రచార కార్యక్రమాన్ని జిల్లాలో ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ఆర్. గోవిందరావు తెలిపారు.

సోమవారం మధ్యాహ్నం స్థానిక జిల్లా కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోవింద రావు జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు తో కలసి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన ముందస్తు ప్రచార కార్యక్రమాలు, ప్రత్యక్ష కార్యక్రమాలు, సోషల్ మీడియా ప్రచారం, విద్యార్థుల భాగస్వామ్యం, మొక్కలు నాటే కార్యక్రమం, హర్ ఘర్ తిరంగా, మువ్వన్నెల విద్యుత్ దీపాలంకరణ తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... స్వాతంత్ర్య దినోత్సవాన్ని కేవలం వేడుకగా కాకుండా దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడి భాగస్వామ్యాన్ని చాటే కార్యక్రమంగా నిర్వహించాలన్నారు. ప్రజలు కేవలం వేడుకలను వీక్షించే వారిగా కాకుండా, తమ బాధ్యతను గుర్తించి దేశ, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములుగా మారేలా ఆగస్టు 10 నుంచి 15వ తేదీ వరకు విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. ఆగస్టు 13 నుంచి 15వ



తేదీ వరకు జిల్లాలోని ప్రతి ఇంటిపై, వాణిజ్య సముదాయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలపై జాతీయ జెండాను ఎగురవేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆగస్టు 14న జిల్లావ్యాప్తంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. మొక్కలు నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యతను కూడా ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. జాతీయ జెండాను చేతబట్టి దేశ నిర్మాణంలో నా వంతు కృషి చేస్తాను అనే స్ఫూర్తితో ప్రతిజ్ఞ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమాలకు సంబంధించిన ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేయాలన్నారు. ఆగస్టు 14, 15 తేదీల్లో జిల్లాలోని ప్రభుత్వ భవనాలు, జన సంచారం ఎక్కువ ఉన్న ప్రదేశాలు, ఆసుపత్రులు, రైల్వే స్టేషన్లు, బస్ స్టేషన్లు తదితర ముఖ్య ప్రదేశాలను జాతీయ జెండాలోని మువ్వన్నెలతో విద్యుత్ దీపాలతో ప్రజల్లో జాతీయ భావాన్ని, దేశభక్తిని పెంపొందించేలా అలంకరించాలని సంబంధిత శాఖలను ఆదేశించారు.

విద్యాసంస్థల భవనాలను మువ్వన్నెల విద్యుత్ దీపాలతో అలంకరించేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆగస్టు 15న సమాచార శాఖ సమన్వయంతో వాట్సాప్,ఐవిఆర్ ఎస్ తదితర డిజిటల్ మాధ్యమాల ద్వారా స్వాతంత్ర్య దినోత్సవ సందేశాలను ప్రజలకు చేరేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.జిల్లాలో నిర్వహించే ప్రతి కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలు, వీడియోలు, ప్రజల భాగస్వామ్యాన్ని ప్రతిబింబించే అంశాలను సేకరించి మీడియా, సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు.

దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడి భాగస్వామ్యమే ప్రచారం ప్రధాన లక్ష్యమని, ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని ప్రజల భాగస్వామ్యంతో స్ఫూర్తిదాయకంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జాయింట్ కలెక్టర్ తెలిపారు.

ఈ సమీక్షా సమావేశంలో డీపీఓ సుశీలా దేవి, ఆర్ఐఓ గోపాల్ రెడ్డి, డీఈఓ కుమార్, సెట్విన్ అధికారి యశ్వంత్, డ్వామా పీడీ మద్దిలేటి, బీసీ కార్పొరేషన్ అధికారి భరత్ రెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి జయభారత్ రెడ్డి, జీఎస్డబ్ల్యూఎస్ కోఆర్డినేటర్ జగదీష్, సమాచార శాఖ డి.ఐ.పి.ఆర్.ఓ.గురుస్వామి చెట్టి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నిశ్శబ్దం

ఎవరి నిశ్శబ్దం కూడా
అర్థరహితమైనది కాదు
బలహీనత అంతకంటే కాదు!
ఒక సన్నద్ధత కోసం
మూల్యాంకనంలో లీనమైపోవడం
శక్తియుక్తులను కూడ తీసుకోవడం!

గాయపడ్డ వాని మౌనం
కంటికి కనిపించేదాకా
ఉప్పొంగని లావానే!
రెచ్చగొట్టు మాటలకు
స్పందించడం లేదంటే
వేటగాడు తెలివైన వాడుని అర్థం!

సమూహాలను చూసుకొని
మీసం మేలేసి తొడలు చర్చొద్దు
అవన్నీ గోడ మీది పిల్లులే!
కనుమరుగయ్యే కాలం వస్తే
జట్లన్నీ తారుమారై
నీ రహస్యాలన్నీ గుట్టు విప్పుతాయి!

అవకాశమున్నప్పుడన్నా
పేదల పెన్నిధై వెలగకపోతే
నీ దీపం కొండెక్కక మానదు!
చరిత్ర చెప్పే పాఠం ఒకటే
ప్రజాగ్రహం ముందు
ఎవరి విజయాలు శాశ్వతం కావు!!

**- కోట్ల వెంకటేశ్వర రెడ్డి**
9440233261

**ఎడిట్ పేజీ కోసం మీ సామాజిక విశ్లేషణలు, సాహిత్య వ్యాసాలు**
**manamlekhalu@ gmail.com**
**మెయిల్ అడ్రస్‌కు పంపగలరు.**

**ఈ పేపర్ కోసం**
**https://www.manamepaper.com/**
**వెబ్‌సైట్‌లో చూడండి- ఎడిటర్**

# గ్రామీణ ఉపాధికి ఆర్థిక గ్రహణం..!



కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో తీసుకొచ్చిన నూతన ఆర్థిక నిబంధనలు ప్రస్తుతం దేశవ్యాప్తంగా కేంద్ర-రాష్ట్ర సంబంధాలలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక కీలకమైన సామాజిక సంక్షేమ పథకంలో పెద్ద ఎత్తున వ్యయాన్ని పంచుకోవాలని కేంద్రం కోరడం రాష్ట్ర ప్రభుత్వాలకు మింగుడుపడని అంశంగా తయారైంది. ముఖ్యంగా శాసనసభ ఎన్నికల్లో విజయం సాధించడం కోసం రకరకాల ఉచిత హామీలు గుప్పించి, ఇప్పటికే తీవ్ర ఆర్థిక ఒత్తిడిలో ఉన్న రాష్ట్రాలకు ఈ నిర్ణయం ఒక పెద్ద సవాలుగా మారింది. ఫలితంగా, ప్రతిపక్షాలు పాలించే రాష్ట్రాలు కేంద్ర నిర్ణయంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

రెండు దశాబ్దాల క్రితం ప్రారంభమైనప్పటి నుండి 'మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం' (ప్రస్తుతం 'వికసిత్ భారత్-గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ ఆజీవికా మిషన్-గ్రామీణ్'గా వ్యవహరిస్తున్నది) పూర్తిగా కేంద్ర నిధులతోనే నడిచింది. 2006లో యుపిఎ ప్రభుత్వం దీనిని ప్రారంభించిన మొదటి పదేళ్లు, ఆ తర్వాత వచ్చిన ఎన్డీయే ప్రభుత్వం కూడా కూలీల వేతనాలకు సంబంధించిన పూర్తి ఖర్చును యూనియన్ బడ్జెట్ నుంచే సమకూర్చాయి. కానీ నూతన మార్పుల ప్రకారం, ఒక రాష్ట్రానికి ఉపాధి కల్పన కోసం రూ. 100 కోట్లు అవసరమైతే, అందులో రూ. 60 కోట్లు మాత్రమే కేంద్రం ఇస్తుంది. మిగిలిన రూ. 40 కోట్లను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలే తమ సొంత బడ్జెట్ నుంచి కేటాయించాలి. కేవలం హిమాలయ, ఈశాన్య రాష్ట్రాలకు 90:10 నిష్పత్తిని, శాసనసభలు లేని కేంద్రపాలిత ప్రాంతాలకు పూర్తి నిధులను మినహాయింపుగా ఉంచారు.

ఈ నిర్ణయం వల్ల కేవలం ప్రతిపక్ష రాష్ట్రాలే కాకుండా, బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాలు కూడా అంతర్గతంగా ఆర్థిక ఒత్తిడికి గురవుతున్నాయి. పరిమితంగా ఉండే రాష్ట్రాల రాబడిలో ఇంత పెద్ద మొత్తాన్ని ఒకే పథకానికి కేటాయించాల్సి రావడం వల్ల ఇతర అభివృద్ధి పనులకు నిధులు కొరవడే పరిస్థితి ఏర్పడింది. బహిరంగంగా విమర్శించలేక పోయినా, బీజేపీ పాలిత రాష్ట్రాల ఆర్థిక మంత్రులు కూడా తమ పరిమితుల మధ్య మౌనంగానే సతమతమవుతున్నారు. వనరుల పంపిణీలో తమకున్న పరిమితులను పరిగణనలోకి తీసుకోకుండా కేంద్రం సేకరించే పన్నుల్లో తగిన వాటా ఇవ్వకపోవడం, పైగా పథకాల భారాన్ని రాష్ట్రాలపై మోపడం న్యాయం కాదని అంతర్గత చర్చల్లో భావిస్తున్నారు. మరోవైపు తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, కేరళ, పంజాబ్, జార్ఖండ్ వంటి ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు మాత్రం కేంద్ర నిర్ణయాన్ని బహిరంగంగానే తీవ్రంగా ఖండిస్తున్నాయి.



ఈ వ్యతిరేకతకు కేవలం రాజకీయ కారణాలే కాకుండా సామాజిక, ఆర్థిక మూలాలు కూడా ఉన్నాయి. రాజకీయంగా చూస్తే, ఇది కాంగ్రెస్ హయాంలో వచ్చిన పథకం కావడం, బీజేపీ దీని ప్రాధాన్యతను తగ్గించే ప్రయత్నం చేస్తోందనే విమర్శలు ఉన్నాయి. సామాజిక కోణంలో పరిశీలిస్తే, గ్రామీణ ప్రాంతాల్లో సరైన పని దొరకని పేద రైతులు, వ్యవసాయ కూలీలకు ఇది ఒక ప్రాథమిక జీవనాధారంగా, ఆదాయ భద్రతగా మారింది. గ్రామాల్లో కరువు పరిస్థితులు ఏర్పడినప్పుడు లేదా వ్యవసాయ పనులు లేని సీజన్‌లో ఈ పథకమే కోట్లాది కుటుంబాలకు ఆసరాగా నిలుస్తోంది. ఇక ఆర్థికపరంగా, ఈ పథకం ఇచ్చే దిన సరి కూలీ గ్రామీణ ప్రాంతాల్లో వేతనాలకు ఒక కనీస ప్రామాణికంగా పనిచేస్తోంది. ఈ పథకం అందుబాటులో ఉండటం వల్ల కూలీలు అతి తక్కువ వేతనాలకు పని చేయాల్సిన దుస్థితి తప్పింది. ఒకవేళ ఈ పథకం బలహీనపడితే గ్రామీణ వేతనాలు దారుణంగా పడిపోయే ప్రమాదం ఉంది.

రాష్ట్రాల ఆర్థిక మంత్రులు తమ బడ్జెట్ ప్రసంగాల్లో ఈ నిబంధనల మార్పును తీవ్రంగా తప్పుపట్టారు. తెలంగాణ ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఉపాధి హామీని కేవలం ఒక పథకంగా కాకుండా పౌరుల ఉపాధి హక్కుగా అభివర్ణిస్తూ, గత రెండు దశాబ్దాలుగా ఇది గ్రామాల్లో నిశ్శబ్ద విప్లవం తెచ్చిందని గుర్తుచేశారు. కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య గ్రామీణ కార్మికుల హక్కులను, సమాఖ్య వ్యవస్థలోని వికేంద్రీకరణ సూత్రాలను కాపాడేందుకు న్యాయపోరాటానికి కూడా వెనుకాడబోమని స్పష్టం చేశారు. కేరళ, తమిళనాడు, పంజాబ్ రాష్ట్రాలు కూడా కేంద్ర వైఖరి గ్రామీణ పేదల ప్రయోజనాలను దెబ్బతీసేలా ఉందని తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయి. నిధుల కేటాయింపును తగ్గించడం అంటే రాజ్యాంగం ప్రసాదించిన అధికార వికేంద్రీకరణ భావనకు విఘాతం కలిగించడమేనని స్పష్టం చేశాయి.

ఈ నిరసనలు, విమర్శలు ఎలా ఉన్నప్పటికీ, ఆచరణలోకి వచ్చేసరికి ప్రతిపక్ష రాష్ట్రాలు సైతం వాస్తవ రాజకీయ పరిస్థితిని అంగీకరించక తప్పలేదు. కేంద్రం నిబంధనలు మార్చినప్పటికీ, ఈ ఆర్థిక సంవత్సరపు బడ్జెట్లలో రాష్ట్రాలు ఈ పథకానికి నిధులు కేటాయించక తప్పలేదు. తమిళనాడు ప్రభుత్వం రూ. 5,057 కోట్లను కేటాయించి, తన 40 శాతం వాటాను నిలబెట్టుకోవడమే కాకుండా, అదనంగా మరో రూ. 100 కోట్లు వెచ్చించింది. ఉపాధి అవకాశాలను 150 రోజులకు పెంచుతున్నట్లు ప్రకటించింది. కర్ణాటక, తెలంగాణ, జార్ఖండ్ రాష్ట్రాలు కూడా తమ బడ్జెట్‌లో సరిగ్గా 40 శాతం వాటా నిధులను కేటాయించాయి. కేరళ, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాలు మొదటి విడతగా కొంత మొత్తాన్ని కేటాయించి, సంవత్సరం చివరినాటికి మిగిలిన నిధులను భరిస్తామని తెలిపాయి.

కేంద్రంపై తీవ్ర అసంతృప్తి ఉన్నప్పటికీ రాష్ట్రాలు ఈ పథకానికి భారీగా నిధులు కేటాయించడానికి బలమైన కారణం ఉంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను, పేదల జీవన ప్రమాణాలను స్థిరంగా ఉంచడంలో ఈ పథకం కీలక పాత్ర పోషిస్తోంది. ఉపాధి భద్రతతో పాటు ఆర్థిక నిలకడను ఇచ్చే ఇటువంటి పథకాన్ని నిర్లక్ష్యం చేస్తే గ్రామీణ ప్రాంతాల్లో తీవ్రమైన ఆర్థిక సంక్షోభం చెలరేగే అవకాశం ఉంది. అందుకే, ఎంత ఆర్థిక భారం పడు తున్నప్పటికీ, కేంద్ర విధానాలతో విభేదిస్తూనే రాష్ట్రాలు తమ వంతువాటాను కేటాయించి ఉపాధి హామీని ముందుకు తీసు కెళ్తున్నాయి. సమాఖ్య వ్యవస్థలో సంక్షేమ పథకాల నిధుల భారాన్ని రాష్ట్రాలపై నెట్టడం శ్రేయస్కరం కాదు. కేంద్రం కూడా ఈ క్షేత్ర స్థాయి వాస్తవాలను గుర్తించి, తన నిర్ణయాన్ని పునఃపరిశీలిం చాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**- వెంక గారి భూమయ్య**
9848559863

# పుస్తక సేవకుడు రాజేశ్వరరావు

అక్షరం సమాజ పరిణామానికి మూల స్తంభం. 'పుస్తకం మనిషిని జ్ఞానవంతుడిగా మాత్రమే కాదు, చైతన్యవంతమైన పౌరుడిగా తీర్చిదిద్దే అద్భుత సాధనం' అనే సత్యాన్ని అణువణువునా విశ్వసించి, తన జీవితాంతం పఠన సంస్కృతి వ్యాప్తికే అంకితమైన విలక్షణ వ్యక్తిత్వం రాజేశ్వరరావుది. హైదరాబాద్ బుక్ ఫెయిర్ వ్యవస్థాపకులలో అగ్రగణ్యుడిగా, మూడు తరాల పుస్తక ప్రియులకు సుపరిచితమైన అక్షర సేవకుడిగా ముద్ర వేసుకున్న రాజేశ్వరరావు (75) అస్తమయం తెలుగు ప్రచురణ, సాహిత్య, సాంస్కృతిక రంగాలకు తీరని లోటు. ఆయన భార్య జ్యోతిర్మయి, కుమార్తెలు శైలజారావు, గౌతమిలతో కూడిన ఆయన కుటుంబానికి ఈ భౌతిక దూరం వర్ణనాతీతమైన వేదనను మిగిల్చినప్పటికీ, ఆయన అందించిన సాహిత్య సేవ సమాజంలో నిరంతరం ప్రకాసిస్తూనే ఉంటుంది.



1951లో ఆంధ్రప్రదేశ్లోని అనంతపురం జిల్లా తాడిపత్రి సమీపంలోని చీమలవాగుపల్లెలో వెంగమ నాయుడు, నారాయణమ్మ దంపతులకు జన్మించిన ఆయన, అత్యంత సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి ఉద్భవించి, స్వీయ క్రమశిక్షణ, శ్రమశక్తితో మహావృక్షమై పఠనాభిలాషులకు నీడనిచ్చారు.

రాజేశ్వరరావు పుస్తక బంధం ఒక వృత్తిగా ప్రారంభమై, కాలక్రమంలో ఒక బృహత్తర సామాజిక ఉద్యమంగా పరిణామం చెందింది. 1976లో విజయవాడ విశాలాంధ్ర ముద్రణాలయంలో పుస్తకాలు ప్యాక్ చేసే అత్యంత సాధారణ ఉద్యోగిగా ప్రస్థానం ప్రారంభించిన ఆయన, పనిపట్ల అంకితభావం, నిబద్ధతలతో అంచెలంచెలుగా ఎదిగి ఆ సంస్థ జనరల్ మేనేజర్ స్థాయిని అధిరోహించారు. దాదాపు నాలుగు దశాబ్దాల పాటు విశాలాంధ్ర సంస్థతో ఆయనకు ఉన్న అనుబంధం కేవలం ఉద్యోగానికి పరిమితం కాలేదు; పుస్తక ముద్రణ, పంపిణీ, అక్షర ప్రచారంపై ఆయనకు లోతైన అవగాహనను కల్పించింది. విజయవాడలో ప్రసిద్ధ విజయవాడ పుస్తకోత్సవం ప్రారంభమై విజయవంతంగా రూపుదిద్దుకోవడంలో ఆయన నిర్వహించిన పాత్ర చారిత్రాత్మకమైనది. ప్రచురణ రంగంలోని అనుభవంతో ఆయన 'ప్రగతి పబ్లికేషన్'ను స్థాపించి, విలువైన సాహిత్య గ్రంథాలను వెలువరించి రచయితలకు, పాఠకులకు మధ్య బలమైన వారధిగా నిలిచారు.

పుస్తకాన్ని నాలుగు గోడల గ్రంథాలయాల పరిధి దాటించి, పాఠకుడి ఇంటి గడప ముందుకు తీసుకెళ్లాలనే తపనతో హైదరాబాద్లో పుస్తక ప్రదర్శనల సంస్కృతికి నాంది పలికిన ప్రముఖులలో రాజేశ్వరరావు ప్రథములు. హైదరాబాద్ బుక్ ఫెయిర్ సొసైటీకి తొలి కార్యదర్శిగా, ఆ తర్వాత ఉపాధ్యక్షుడిగా, కోశాధికారిగా వివిధ బాధ్యతలు నిర్వహిస్తూ, వరుసగా 36 జాతీయ పుస్తక ప్రదర్శనల నిర్వహణలో కీలక పాత్ర పోషించారు. 2024లో జరిగిన 36వ హైదరాబాద్ జాతీయ పుస్తక ప్రదర్శన సందర్భంగా కూడా నిర్వాహకులు ఆయనను 'బుక్ ఫెయిర్ వ్యవస్థాపకుడిగా' అధికారికంగా గౌరవ పూర్వకంగా ప్రస్తావించడం ఆయన సుదీర్ఘ సేవలకు మకుటాయమానం. తొలినాళ్లలో కొద్దిమంది సాహిత్యాభిమానులకు మాత్రమే పరిమితమైన ఈ పుస్తక మేళా, నేడు లక్షలాది మంది సందర్శకులను ఆకర్షించే బృహత్ సాంస్కృతిక వేదికగా రూపాంతరం చెందింది. ఈ ప్రదర్శనల గణాంకాలు గమనిస్తే, 36వ జాతీయ పుస్తక ప్రదర్శనలో తెలుగు సాహిత్యానికి 184, ఆంగ్ల సాహిత్యానికి 144, బాలల పుస్తకాలకు 18, ప్రభుత్వ సమాచారానికి 7, మీడియా సంస్థలకు 15 స్టాళ్లు చొప్పున ఏర్పాటు చేశారు. అంతకుముందు జరిగిన 35వ బుక్ ఫెయిర్‌ను 11 రోజుల పాటు నిర్వహించగా దాదాపు 10 లక్షల మంది పఠనాభిలాషులు సందర్శించడం రాజేశ్వరరావు వంటి నిర్వాహకుల అకుంఠిత శ్రమకు, దార్శనికతకు సజీవ సాక్ష్యం.

ఆయన జీవితంలో ఎదురైన తీవ్ర శారీరక వైకల్యం లేదా వ్యక్తిగత విషాదాలు కూడా ఆయన సంకల్ప బలాన్ని సడలించలేక పోయాయి. ఒక దారుణమైన రైలు ప్రమాదంలో ఒక కాలు, ఒక చేయి కోల్పోయినప్పటికీ ఆయన ఏనాడూ నిర్వేదానికి గురికా లేదు. ఆ వైకల్యాన్ని తన లక్ష్యానికి ప్రతిబంధకంగా కాకుండా, ఆత్మ విశ్వాసానికి సవాలుగా స్వీకరించారు. వైకల్యాన్ని జయించి, నిరంతరం పుస్తకాల మధ్య సంచరిస్తూ, ఆ క్రమంలోనే శేష జీవితాన్ని అక్షర సేవకు ధారపోశారు. 2024 నాటి బుక్ ఫెయిర్ కార్యక్రమాల్లోనూ ఆయన అత్యంత క్రియాశీలకంగా కోశాధికారి బాధ్యతలు నిర్వర్తించడం ఆయన నిరంతర శ్రమకోరతకు నిదర్శనం.

తెలుగు సాహిత్యం ప్రాచీన కాలం నుండి ఆధునిక యుగం వరకు మానవ వికాసానికి, సామాజిక చైతన్యానికి పీఠం వేసింది. 'దేశమంటే మట్టి కాదోయ్.. దేశమంటే మనుషులోయ్' అని ప్రబోధించిన గురజాడ అప్పారావు మానవతావాదం, 'మహాప్రస్థానం'తో శ్రమజీవుల చైతన్యాన్ని రగిలించిన శ్రీశ్రీ కవిత్వం, విశ్వనాథ సాహిత్యంలో ప్రతిబింబించే సంస్కృతి సమగ్రతలకు పుస్తకమే ప్రధాన వాహకమని రాజేశ్వరరావు గాఢంగా నమ్మారు. 'పుస్తకం ఒక తరానికి మాత్రమే కాక, తరతరాల మానవాళికి మార్గదర్శనం చేసే జ్ఞానదీపం' అన్న సూత్రాన్ని ఆయన ఆచరణలో చూపి మార్గదర్శకుడిగా నిలిచారు.

నేటి వేగవంతమైన డిజిటల్ యుగంలో, డిజిటల్ తెరలు మరియు సామాజిక మాధ్యమాల ప్రభావంతో యువత పఠన అలవాట్లకు దూరమవుతున్న కాలంలో, పుస్తక ప్రదర్శనల ప్రాధాన్యత మరింత పెరిగింది. ఒక మంచి పుస్తకం ఒక వ్యక్తి ఆలోచనా సరళిని మార్చగలదు; ఆ ఆలోచన ఒక కుటుంబంలో పరివర్తన తెచ్చి, సమాజంలో మహోన్నత చైతన్యానికి దారితీస్తుంది. అటువంటి పఠన సంస్కృతిని సమాజంలో సజీవంగా ఉంచేందుకు తన జీవితాన్ని అర్పించిన రాజేశ్వరరావు భౌతికంగా మన మధ్య లేకపోయినా, హైదరాబాద్ బుక్ ఫెయిర్ రూపంలో, ప్రతి పుస్తక ప్రియుడి హృదయ స్పందనలో ఆయన జ్ఞాపకాలు నిరంతరం నిలిచే ఉంటాయి. అక్షరానికి, అక్షర సేవకుడికి మరణం ఉండదని నిరూపించిన రాజేశ్వరరావు గారి జీవిత ప్రస్థానం తెలుగు సాహిత్య చరిత్రలో ఒక స్వర్ణాక్షరం.


**(రాజేశ్వరరావుకు అక్షర నివాళి)**

**- రామ కిష్టయ్య సంగన భట్ల**
9440595494

# నిజాం కాలం నాటి వందేళ్ల 'పోచారం'



తెలంగాణ రాష్ట్రంలోని కామారెడ్డి - మెదక్ జిల్లాల సరిహద్దు ప్రాంతంలోని పోచంరాల్ వద్ద లింగంపేట్ పెద్దవాగుపై వెలసిన మధ్య తరహా పోచారం ప్రాజెక్టు శత వసంతాలు పూర్తి చేసుకొని ఉత్తర తెలంగాణ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. నిజాం ప్రభుత్వ పాలనలో పోచారం ప్రాజెక్టు నిర్మాణం 1917లో శంకుస్థాపన రాయి వేసి రూపాయలు 27.11లక్షల వ్యయంతో, 1922లో పటిష్టంగా డంగు సున్నం రాయితో నిర్మించారు. అల్లాయిర్ నది, లింగంపేట్ నది, మంచి ప్పవాగు వరద నీటి ఆధారంగా నిర్మించారు. తెలంగాణలో నిజాం చేపట్టిన మొట్టమొదటి ప్రధాన సాగునీటి ప్రాజెక్టు కావడం గమనార్హం. 1.7 కి.మీ పొడవు, 21 అడుగుల ఎత్తు గల కట్ట ఇది. మొదటి సామర్థ్యం 2.423 టీ ఎం సీ, ఇప్పుడు ఒండ్రు కారణంగా 1. 82టి ఎం సీకి పడిపోయింది. అధికారికంగా 10, 500 ఎకరాలకు సాగు నీరు, తాగునీరు అందిస్తుంది. కానీ అనధికారికంగా 17, 000ఎకరాల వరకు సాగు నీరు అందిస్తుంది. 58 కి.మీ కాలువలు, 73 పంపిణీ కాలువలు (డిస్ట్రిబ్యూటరీస్)ఉన్నాయి. ఇప్పటికి 103 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. 2025 వరదల్లో 1.82 లక్షల క్యూసెక్కుల వరదను కూడా తట్టుకుని నిలబడింది. నిజాం ప్రభుత్వం నిర్మించిన ఈ జలాశయం 104వ ఏట అడుగు పెట్టి వేలాది ఎకరాలకు సాగునీరు అందిస్తూ.... రైతుల జీవితాలకు ఆధారంగా నిలుస్తోంది. కాలం మారినా, ప్రభుత్వాలు మారినా పోచారం ప్రాజెక్టు ప్రాధాన్యం మాత్రం ఏమాత్రం తగ్గలేదు. పోచారం పేరు వినగానే ప్రకృతిఅందాలు, పచ్చని కొండలు, విశాల జలాశయం కళ్లముందు మెదులు తాయి. వర్షాకాలంలో ప్రాజెక్టులోకి వరద నీరు ఉప్పొంగి చేరే దృశ్యం ఎంతో కనువిందు చేస్తుంది. ప్రస్తుతం గేట్లు సక్ర మంగా పనిచేయని పరిస్థితుల్లో, ప్రాజెక్టు నిండిన పుడు అదనపు నీరు కట్టపై నుంచి పాలపొంగు లా ప్రవహిస్తూ కిందకు జాలువారడం ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఆ నీరు మంజీరా నది ద్వారా నిజాంసాగర్ జలాశయానికి చేరి, చివరకు గోదావరి నదిలో కలుస్తుంది.



ఈ ప్రాజెక్టు కేవలం ఒక జలాశయం మాత్రమే కాదు. రైతుల జీవనాధారం కూడా. సాగునీటి పంపిణీ విషయంలో గతంలో తీవ్ర వివాదాలు, ఘర్షణలు చోటుచేసుకున్నాయి. నీటికోసం రైతులు పరస్పరం తలపడిన సందర్భాలు కూడా ఉన్నాయి. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో హైకోర్టు జోక్యం చేసుకుని సాగునీటి పంపిణీకి ప్రత్యేక విధానాన్ని రూపొందించింది. దీని ప్రకారం 'ఏ' జోన్‌గా నాగిరెడ్డిపేట్ మండలం,'బీ'జోన్‌గా ఎల్లారెడ్డి మండలాన్ని విభజించారు. రబీ సీజన్లో ఒక సంవత్సరం ఒక జోన్‌కు, తదుపరి సంవత్సరం మరో జోన్‌కు నీటిని విడు దల చేసే విధానం అమలులో ఉంది. అయితే ఖరీఫ్ పంటకు మాత్రం రెండు జోన్‌లకు రైతులకు అవసరాన్ని బట్టి నీటిని అందిస్తారు. ఈ విధానం వల్ల వివాదాలు తగ్గి, నీటి పంపిణీలో కొంత పారదర్శకత ఏర్పడింది. ఇటీవలి వర్షాలతో పోచారం ప్రాజెక్టులో నీటిమట్టం వేగంగా పెరగడం రైతుల్లో కొత్త ఆశలు నింపింది. కొద్ది రోజుల క్రితం డెడ్ స్టోరేజ్ స్థాయిలో ఉన్న జలాశయం ఇప్పుడు గణనీయమైన నిల్వలను నమోదు చేయడం ఖరీఫ్ సాగుకు ఊరటనిచ్చింది. వర్షాలు ఆలస్యమైనా,ప్రాజెక్టులోకి వచ్చిన వరద నీరు ఆయకట్టు రైతులకు భరోసా కల్పిస్తోంది.

పోచారం ప్రాజెక్టుకు మరో ప్రత్యేకత పోచారం వన్యప్రాణి అభయారణ్యం. జలాశయం చుట్టూ ఉన్న అడవులు, పక్షులు, జంతువులు, ప్రకృతి సోయగాలు ఈ ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా నిలబెట్టాయి. వర్షాకాలంలో ఇక్కడి అందాలు మరింత ఆహ్లాదాన్ని పంచుతాయి. సరైన ప్రచారం, పర్యాటక సదుపాయాలు కల్పిస్తే పోచారం తెలంగాణలో ప్రముఖ ఎకో-టూరిజం కేంద్రంగా ఎదిగే అవకాశం ఉంది. నేటి పరిస్థితుల్లో పోచారం ప్రాజెక్టుకు మరమ్మతులు, గేట్ల ఆధునీకరణ, కాలువల పునరుద్ధరణ, పూడిక తొలగింపు వంటి పనులు అత్యవసరంగా మారాయి. చారిత్రక వారసత్వాన్ని కాపాడుతూ, ఆధునిక సాంకేతికతతో ఈ ప్రాజెక్టును బలోపేతం చేస్తే రాబోయే తరాలకు కూడా ఇది జీవనాడిగా నిలుస్తుంది. పోచారం ప్రాజెక్టు కేవలం నీటిని నిల్వ చేసే జలాశయం కాదు. చరిత్రకు సాక్ష్యం, రైతుకు భరోసా, ప్రకృతికి అందం, ఉత్తర తెలంగాణ అభివృద్ధికి చిరస్మరణీయ చిహ్నంగా నిలుస్తుంది.

**- ఉక్కల్ కర్ రాజేందర్ నాథ్**
9440287170

## యువత భవిష్యత్తును కాపాడుదాం.. మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మిద్దాం

తిరుపతి ఆగష్టు 10 మనం న్యూస్:జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఆదేశాల మేరకు జిల్లాలో గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల వినియోగం, విక్రయం, అక్రమ రవాణా, సరఫరాను అరికట్టేందుకు పోలీసు శాఖ విస్తృత స్థాయిలో చర్యలు చేపడుతోంది. యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడటం, మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించడమే లక్ష్యంగా ప్రత్యేక నిఘా, తనిఖీలు, నిర్ధారణ పరీక్షలు మరియు అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

ఈ చర్యల్లో భాగంగా సోమవారం ఊరందూరు రోడ్డులోని లలిత్ ఇన్నోవేషన్ రైస్ మిల్లులో పనిచేస్తున్న కార్మికులకు గంజాయి ఇతర మాదకద్రవ్యాలపై శ్రీకాళహస్తి రూరల్ సీఐ ఇబ్రహీం వారి సిబ్బందితో కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గంజాయి వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, కుటుంబ, ఆర్థిక సామాజిక అనర్థాలతో పాటు, మాదకద్రవ్యాల వినియోగం, విక్రయం, అక్రమ రవాణా సరఫరాకు పాల్పడితే ఎదురయ్యే చట్టపరమైన పరిణామాలపై కార్మికులకు అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడటం వల్ల వ్యక్తిగత జీవితం, కుటుంబ సంబంధాలు, ఉపాధి మరియు భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని వివరించారు.



అవగాహన కార్యక్రమంతో పాటు కార్మికులకు గంజాయి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగాన్ని ప్రారంభ దశలోనే గుర్తించి నివారించడం, ముఖ్యంగా కార్మికులు, యువతను మాదకద్రవ్యాలకు దూరంగా ఉంచడం, పని ప్రదేశాల్లో మాదకద్రవ్యాల వినియోగానికి అవకాశం లేకుండా చేయడం లక్ష్యంగా ఇటువంటి ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు.

గంజాయి వినియోగాన్ని గుర్తించడం మాత్రమే కాకుండా, దాని వెనుక ఉన్న సరఫరా వ్యవస్థను గుర్తించి అరికట్టడంపై కూడా పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారిస్తోంది. గంజాయి విక్రేతలు, సరఫరాదారులు, మధ్యవర్తులు మరియు అక్రమ రవాణాకు పాల్పడే వ్యక్తులపై నిఘా కొనసాగిస్తూ, అందుబాటులో ఉన్న సమాచారాన్ని ఆధారంగా చేసుకుని చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు.మాదకద్రవ్యాల నిర్మూలనలో పోలీసుల చర్యలతో పాటు ప్రజల సహకారం కూడా అత్యంత కీలకమని అధికారులు తెలిపారు. గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల వినియోగం, విక్రయం, అక్రమ రవాణా లేదా సరఫరాకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిసినట్లయితే వెంటనే పోలీసులకు తెలియజేయాలని కోరారు. మాదకద్రవ్యాల నిర్మూలన కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదు. మాదకద్రవ్యాలకు దూరంగా ఉండటం ద్వారా యువత తమ భవిష్యత్తును కాపాడుకోవడంతో పాటు సమాజ భద్రతకు కూడా దోహదపడతారు అని జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు పిలుపునిచ్చారు.మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని, ప్రజలు కూడా మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం ఉంటే పోలీసులకు తెలియజేసి మాదకద్రవ్య రహిత తిరుపతి జిల్లా నిర్మాణంలో భాగస్వాములు కావాలని జిల్లా పోలీసులు కోరారు.

## భారతీయ ప్రాచీన వైద్యం అమూల్యమైనది : ఎస్వీయూ విసి

**తిరుపతి ఆగష్టు 10 మనం న్యూస్:** సాంప్రదాయ వైద్యాన్ని ప్రోత్సహించడానికి 'మూలికా వైద్య సాంకేతికత : ప్రస్తుత ధోరణులు, భవిష్యత్ అవకాశాలు' అనే అంశంపై మరింత లోతుగా అధ్యయనం సాగించాలని శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య టాటా నరసింగరావు అన్నారు. భారతీయ ప్రాచీన వైద్యశాస్త్రం ఎంతో అమూల్యమైనదన్నారు. రాష్ట్రీయ ఉన్నత శిక్షా అభియాన్ (రూసా) రెండో దశ కింద శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం సెనెట్ హాల్లో పద్నాలుగు రోజుల అధ్యాపక అభివృద్ధి కార్యక్రమం సోమవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రారంభోత్సవ సభకు విసి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గౌరవ అతిథిగా రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. భూపతి నాయుడు, ప్రత్యేక ఆహ్వానితులుగా జ్యుడిషియల్ మేజిస్ట్రేట్, ప్రెసిడెంట్, పోతన సాహిత్య పీఠం అధ్యక్షులు (ఒంటిమిట్ట) పసుపులేటి శంకర్, ఏ.పి. ఔషధ, సుగంధ మొక్కల బోర్డు సిఈఓ ఆవుల చంద్రశేఖర్ (విజయవాడ) హాజరయ్యారు. వృక్షశాస్త్ర విభాగాధిపతి, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ - 1 ప్రొఫెసర్ టి. విజయ, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ - 2, బోర్డ్ ఆఫ్ స్టడీస్ డీన్ ప్రొఫెసర్ ఎం. నాగాలక్ష్మి దేవమ్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఎఫ్డిపి లీడ్ డాక్టర్ జె. కామక్షమ్మ తదితరులు పాల్గొన్నారు.




ఏపీఎంఏపీ బోర్డు సిఈఓ ఆవుల చంద్రశేఖర్ మాట్లాడుతూ, ప్రస్తుత కాలంలో మూలికా వైద్య సాంకేతికత నానాటికీ అభివృద్ధి చెందుతోందన్నారు. సాంప్రదాయ మూలికా జ్ఞానాన్ని ఆధునిక నానోటెక్నాలజీ, బయోటెక్నాలజీలతో అనుసంధానించడం ద్వారా మందుల సామర్థ్యాన్ని పెంచుతున్నారని చెప్పారు. దీనివల్ల దుష్ప్రభావాలు లేని సహజ వైద్య విధానాలకు గ్లోబల్ మార్కెట్లో ఆదరణ పెరుగుతోందన్నారు. ప్రస్తుత ధోరణుల్లో పసుపు వంటి మూలికలను నానో కణాలుగా మార్చి శరీరంలో త్వరగా శోషించుకునేలా చేయడం చూస్తున్నామన్నారు. మూలికల్లోని సక్రియ రసాయన భాగాలను గుర్తించి నాణ్యతను ప్రామాణికంగా నిర్ధారించాలన్నారు. ఆధునిక వైద్యంతో అనుసంధానం చేసి, దీర్ఘకాలిక వ్యాధుల నివారణకు అల్లోపతితో పాటు మూలికా మందులను ప్రత్యామ్నాయంగా వాడవచ్చన్నారు. కంప్యూటర్ ఆధారిత విశ్లేషణతో మూలికల గుణాలను అంచనా వేయాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా గ్లోబల్ ఎగుమతులకు అవకాశాలున్నాయన్నారు. ఆయుర్వేద, సహజ సిద్ధమైన భారతీయ మూలికా ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్లో అపారమైన డిమాండ్ పెరుగుతుందన్నారు. వ్యాధి నివారణ, ఆరోగ్య సంరక్షణ కోసం రోగ నిరోధక శక్తిని పెంచే న్యూట్రాస్యూటికల్స్ తయారీ విస్తరించాలన్నారు. స్థిరమైన సేకరణ కోసం, అడవులకు నష్టం వాటిల్లకుండా మూలికలను శాస్త్రీయంగా సాగు చేయాలన్నారు. పలు వ్యాధుల నివారణకు పరిశోధనాత్మకంగా పుస్తకాలు వెలువరించి, ఐదు అంతర్జాతీయ అవార్డులు సాధించిన సీఈవో చంద్రశేఖర్ ను ఈ సందర్భంగా సత్కరించారు. వరల్ బుక్ ఆఫ్ రికారడ్స్ (లండన్) నుంచి మూడు, అమెరికన్ మెరిట్ కౌన్సిల్ నుంచి రెండు అవార్డులను ఆయన దక్కించుకోవడం అభినందనీయమన్నారు.

## సింహాచలంలో భక్తిశ్రద్ధలతో శ్రీ సుదర్శన హోమం నిర్వహణ



**సింహాచలం, ఆగస్టు 10(మనం న్యూస్):** సింహాచలం కొండపై ఉన్న 'శ్రీ శ్రీ లక్ష్మీ కాంత నాయక్ దాస్డు ధర్మశాల' ఆవరణలో నేడు సుదర్శన హోమ కార్యక్రమం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో జరిగింది.ఉదయం 8:00 గంటలకు ప్రారంభమైన ఈ విశేష పూజా కార్యక్రమంలో ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణల నడుమ హోమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు.అనంతరం మధ్యాహ్నం 11:30 నుండి 12:00 గంటల మధ్య పూర్ణాహుతి ఘనంగా జరిగింది. పూర్ణాహుతి అనంతరం విచ్చేసిన భక్తులకు మధ్యాహ్నం 12:30 గంటలకు తీర్థప్రసాదాలు (అన్నప్రసాదం) వితరణ చేశారు.ఈ పవిత్ర కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి శ్రీ జల్లేపల్లి వెంకట్రావు, ఆలయ స్థానాచార్యులు టి పి రాజగోపాల్ ప్రధానార్చకులు శ్రీనివాస్ ఆచార్యులు, సీతారామాచార్యులు, ఇతరజ ఆలయ అర్చకులు మరియు సిబ్బంది విశేషంగా పాల్గొన్నారు.లోక కళ్యాణార్థం, సర్వజన సౌఖ్యాన్ని మరియు భక్తుల శ్రేయస్సును కాంక్షిస్తూ ఈ సుదర్శన హోమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్త మండల సభ్యులు చలుమూరి భారతి, మధుపడ సన్యాసిరావు పలువురు భక్తులు పాల్గొని స్వామివారి దివ్య ఆశీస్సులు అందుకున్నారు.

# ఐటీ ప్రాజెక్టుల పనులు వేగంగా పూర్తి చేయాలి

- ప్రాజెక్టుల పురోగతిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్



**విశాఖపట్నం, ఆగస్టు 10(మనం న్యూస్):** విశాఖపట్నం జిల్లాలో మంజూరైన ఐటీ ప్రాజెక్టుల పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులోగా గ్రౌండింగ్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ అధికారులను, కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు. సోమవారం తన ఛాంబర్లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లాలో మంజూరైన 27 ఐటీ కంపెనీల ప్రతినిధులతో వర్చువల్గా, సంబంధిత శాఖల అధికారులతో ప్రత్యక్షంగా సమావేశమై ప్రాజెక్టుల గ్రౌండింగ్ పురోగతి, వివిధ అనుమతులు, క్లియరెన్సుల జారీ స్థితిని కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రాజెక్టుల అమలుకు అవసరమైన అన్ని అనుమతులను త్వరితగతిన పొందుతూ వెంటనే పనులు ప్రారంభించాలని కంపెనీ ప్రతినిధులను కోరారు.
వివిధ శాఖల మధ్య సమన్వయంతో పెండింగ్లో ఉన్న అంశాలను పరిష్కరించేందుకు ఏపీఐఐసీ కీలక పాత్ర పోషించాలని సూచించారు. ప్రతి కంపెనీ ప్రతినిధితో విడివిడిగా మాట్లాడి, ఇంకా పొందాల్సిన అనుమతులు, ఎదురవుతున్న సమస్యలపై వివరాలు తెలుసుకున్నారు.
సంబంధిత శాఖల అధికారులు సానుకూల దృక్పథంతో వ్యవహరించి, అవసరమైన అనుమతులు, క్లియరెన్సులను వేగంగా మంజూరు చేయాలని ఆదేశించారు. అక్టోబర్ నెలలో విశాఖపట్నంలో ప్రాంతీయ పెట్టుబడుల సదస్సు (రీజినల్ సమ్మిట్) జరగనున్న నేపథ్యంలో, ఈలోగా ప్రాజెక్టుల గ్రౌండింగ్ పనులు పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యాలయం నుంచే ఐటీ ప్రాజెక్టుల పురోగతిని రోజువారీగా పర్యవేక్షిస్తున్నారని, కంపెనీల నుంచి వచ్చే ఫిర్యాదులు, అభ్యర్థనలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. దరఖాస్తుదారులు, కంపెనీ ప్రతినిధులతో అధికారులు నిరంతరం సంప్రదింపులు జరుపుతూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించడం ద్వారా విశాఖపట్నాన్ని ఐటీ, పారిశ్రామిక రంగాల్లో మరింత ముందంజలో నిలపాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, ఆర్డీవో సంగీత్ మాథుర్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ ఆదిశేషు, ఏపీఐఐసీ జెడ్.ఎం. సింహాచలం, జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ ప్రభాకర్, అటవీ, కాలుష్య నియంత్రణ మండలి, విద్యుత్, అగ్నిమాపకశాఖల అధికారులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం

- ఇంటింటికీ టీడీపీ.. ప్రజల్లోకి నాయకులు
- సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న టీడీపీ నాయకులు



**నందవరం ఆగస్టు 10(మనం న్యూస్):** నందవరం మండల పరిధిలోని స్థానిక పూలచింత గ్రామంలో గ్రామ టిడిపి సీనియర్ నాయకులు బండి గురుస్వామి అధ్వారణంలో పులచింత గ్రామంలో టిడిపి పెట్టిన పథకాలను ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బండే గురుస్వామి జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ టిడిపి మండల కన్వీనర్ ఖాసింవలి మాట్లాడుతూ ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బి వి జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పథకాలు సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్ అయిందని ప్రజలకు తెలియజేశారు పూలచింత గ్రామంలో టీడీపీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని నాయకులు హామీ ఇచ్చారు. టీడీపీ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నాయకులు కార్యకర్తలకు సూచించారు. గ్రామంలో పార్టీకి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# పేదలను మోసగిస్తున్న కూటమి పాలకులు

### ఇళ్ల స్థలాలు గృహ నిర్మాణాలకు రుణాలు ఇవ్వడంలో నిర్లక్ష్యం₹

### 18న జరిగే చలో కలెక్టరేట్ ను జయప్రదం చేయండి: పి రామకృష్ణారెడ్డి




**కర్నూలు, ఆగస్ట్ 10(మనం న్యూస్):** పేద ప్రజలను మోడీ కూటమి ప్రభుత్వం మోసం చేస్తున్నాయని సిపిఐ కర్నూల్ నగర కార్యదర్శి పి రామకృష్ణారెడ్డి విమర్శించారు సిపిఐ దేశ వ్యాప్త పాదయాత్రలో భాగంగా ఐదవరోజు కర్నూలు నగరంలోని 38వ వార్డులోని సంతోష్ నగర్, గీతముఖర్జీ నగర్, విజయలక్ష్మి నగర్, సమతా నగర్, పులిపాటి నగర్ లో ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి నగర కార్యవర్గ సభ్యులు వి నాగరాజు అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ దేశంలో గత 12 సంవత్సరాలుగా పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం చెందిందని తామ అధికారంలోకి వస్తే సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మోడీ ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించకపోగా ప్రభుత్వ రంగ సంస్థలన్నీ మూసివేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు బిజెపి పాలనలో భాగస్వామి అయిన కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు తమ అధికారంలోకి వస్తే అర్హులందరికీ రెండు సెంట్ల ఇళ్ల స్థలం ఇస్తామని గృహ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇస్తామని అధికారం చేపట్టి రెండు సంవత్సరాలు అయితా ఉన్న ఇళ్ల స్థలాల గురించి పట్టించుకోకపోవడం సిగ్గుచేత అన్నారు అదేవిధంగా 38వ వార్డు సమతా నగర్ లో గత 25 సంవత్సరాలుగా పేద ప్రజలు వేసుకున్న గుడిసెలకి పట్టాలు లేక అవస్థలు పడతా ఉన్నారని వారికి వెంటనే పట్టాలు ఇవ్వాలని, ఈ కాలనీలో డ్రైనేజీ రోడ్లు సక్రమంగా లేక ప్రజల అవస్థలు పడతా ఉన్నారని వీటికి వెంటనే మరమ్మత్తులు చేయాలని ఆయన డిమాండ్ చేశారు దేశంలో మార్పు కావాలనే నినాదంతో ప్రచార పాదయాత్ర నిర్వహిస్తూ కర్నూలు నగరంలోని ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి ఆగస్టు 6 తేది నుండి పాదయాత్ర ద్వారా ప్రజల కలుసుకొని వారి సమస్యలు తెలుసుకుని వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఈనెల 18వ తేదీన చలో కలెక్టరేట్ నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి 38వ వార్డు నుంచి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని మన సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు సిపిఐ పోరాటంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె శ్రీనివాసులు, నగర సహాయ కార్యదర్శులు సీ మహేష్ డి శ్రీనివాసరావు, నగర కార్యవర్గ సభ్యులు బిషన్న, అశోక్,భద్ర కుమారు, నల్లన్న గీత ముఖర్జీ నగర్ శాఖ సహాయ కార్యదర్శి శ్రీకాంతు, మహిళలు ఆశా బేగం, నాగేశ్వరమ్మ, సోఫియా, నగర నాయకులు కళాకారు,అశోక్, ప్రసాద్, సుంకన్న, అఖిల్, కళాకారులు శివ, మల్లి,డప్పు మాణిక్యం, బద్రి, మధు కుమార్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## 'ఫరెవర్ మిస్ యూనివర్స్ ఇండియా-2025' విజేత డా. సృజనాదేవి

### ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ను మర్యాదపూర్వకంగా కలిశారు

**విశాఖపట్నం /విజయవాడ, ఆగస్టు 10(మనం న్యూస్):** 'ఫరెవర్ మిస్ యూనివర్స్ ఇండియా-2025' టైటిల్ విజేత, విశాఖపట్నానికి చెందిన ప్రముఖ అనస్థీషియాలజిస్ట్ డా. ఎం. సృజనాదేవి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మేజిస్ట్రేట్ డా. జి. లక్ష్మీశ మర్యాదపూర్వకంగా కలిశారు.

జైపూర్లోని ే స్టూడియోస్లో నిర్వహించిన ఫరెవర్ స్టార్ ఇండియా - మిస్ యూనివర్స్ ఇండియా 2025 గ్రాండ్ ఫినాలేలో దేశవ్యాప్తంగా దాదాపు 10,000 మంది పోటీపడగా, 100 మంది ఫైనల్స్కు ఎంపికయ్యారు. వివిధ రౌండ్లలో ప్రతిభ చూపిన డా. సృజనాదేవి విజేతగా నిలిచి కిరీటాన్ని సొంతం చేసుకున్నారు. ఎండీ పూర్తి చేసి అనస్థీషియాలజిస్టా సేవలందిస్తూనే జాతీయ స్థాయి అందాల పోటీలో విజయం సాధించడం విశేషమని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

కలెక్టర్ డా. జి. లక్ష్మీశతో జరిగిన సమావేశంలో డా. సృజనాదేవి తన విజయ ప్రస్థానం, వైద్య వృత్తి, పోటీ అనుభవాలను పంచుకున్నారు. వైద్య రంగంతో పాటు జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించినందుకు కలెక్టర్ ఆమెను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.వైద్య సేవలతో పాటు విభిన్న రంగాల్లో మహిళలు ప్రతిభ చాటవచ్చని డా. సృజనాదేవి విజయం స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.

## వెస్ట్ జోన్ లో ఆగస్టు 26 న బహిరంగ వేలం నిర్వహణ

### జివిఎంసి జోనల్ కమిషనర్ బి.హేమావతి

**విశాఖపట్నం ఆగస్టు 10:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ వెస్ట్ జోన్ పరిధిలోని ఖాళీగా ఉన్న దుకాణాలు, కళ్యాణ మండపాలు, రోడ్ సైడ్ మార్కెట్లకు ఆగస్టు 26వ తేదీన ఉదయం 11 గంటలకు వెస్ట్ జోన్ జోనల్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహించబడునని జోనల్ కమిషనర్ బి. హేమావతి సోమవారం ఒక ప్రకటన లో తెలియజేశారు. వార్డు నెం.60 లో గుల్లల పాలెం షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణము నెం.8,16,23,24,25, 26,33,41,46,47,56, 57, ములగాడ షాపింగ్ కాంప్లెక్సు లో దుకాణము నెం.03 , ప్రకాష్ నగర్ షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణము నెం.05 షాప్ లకు మూడు సంవత్సరాల కాల పరిమితి కి మరియు మార్కెట్లలో గుల్లలపాలెం దుకాణము రోడ్ పక్కన మార్కెట్లకు (హాకర్ మండలం) లకు ఒక సంవత్సరం కాల పరిమితి కి గుత్త కు ఇచ్చుటకు తేది ఆగస్టు 26, 2026 ఉ.గం. 11 లకు వేలం పాట జరుగునని వెస్ట్ జోన్ జోనల్ కమిషనర్ తెలిపారు. కావున ఆసక్తి గల వ్యక్తులు గాని సంస్థలు గాని పూర్తి వివరాల కొరకు వెస్ట్ జోన్ గౌరీ నగర్, ఎన్ఏడి జంక్షన్ కార్యాలయంలోని పని దినాలలో పర్యవేక్షకులను సంప్రదించాలని జోనల్ కమిషనర్ తెలియజేశారు.


## ఆరిలోవలో పులి హల్చల్ అవాస్తవం

- సి ఐ ఎస్ శ్రీనివాస్

**ఆరిలోవ ఆగస్టు 10(మనం న్యూస్):** ఆరిలోవలో పులి సంచరిస్తుందన్న ప్రచారం అవాస్తవమని ఆరిలోవ సీఐఎస్ శ్రీనివాస్ ప్రకటించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల వాట్సాప్ లలో ఫేస్బుక్లో ఆరిలోవ ప్రాంతంలో పులి సంచరిస్తుందని ప్రచారం జోరుగా హల్చల్ చేస్తుందన్నారు. ఆ ఫోటోలు గ్రూపులలో షేర్ చేసిన వ్యక్తులను విచారించగా అది తప్పుగా నిర్ధారణ జరిగిందని అసలు పులి సంచరించడం లేదని ఆయన ఈ సందర్భంగా ప్రకటించారు. తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను భయాందోళన గురి చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఇకపై యువత వాస్తవాలనే ప్రచారం చేయలే కానీ అవాస్తవాలను తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయరాదని ఈ సందర్భంగా శ్రీనివాస్ హెచ్చరించారు

## చాతుర్మాస దీక్షను స్వీకరించిన శ్రీమఠం పీఠాధిపతులు సుభుదేంద్ర తీర్థులు

**మంత్రాలయం, ఆగస్టు 10(మనం న్యూస్);** ఆధ్యాత్మిక క్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి మఠం పీఠాధిపతులు సుభుదేంద్ర తీర్థులు మఠంలో సాంప్రదాయ పద్ధతిలో 14వ చాతుర్మాస దీక్షను సోమవారం స్వీకరించారు. చాతుర్మాస దీక్ష పురస్కరించుకుని గ్రామ దేవత మంచాలమ్మకు పూజలు చేసి , రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. సంస్థాన పూజల్లో భాగంగా మూల రాముల దేవత లకు పూజలు చేసి , దీప దూప నైవేద్యాలయం సమర్పించే. అనంతరం వదీంద్ర తీర్థుల బృందావనానికి , తదితర బృందావనాలకు పీఠాధిపతులు సుభుదేంద్ర తీర్థులు పూజలు చేసి మంగళహారతి ఇచ్చారు. మఠం పీఠాధిపతులు భక్తులకు అనుగ్రహ సందేశం అందించారు.ఈనెల 10 నుంచి సెప్టెంబర్26 తేది వరకు 48 రోజుల మంత్రాలయం గ్రామ సరిహద్దులు దాటకుండా మఠంలో ఉంటూ ఆధ్యాత్మిక ,సాంస్కృతిక , సామాజిక కార్యక్రమాలు . పాల్గొంటారు.



## కొబ్బరి చెట్ల ఆదాయానికి గండి...


### ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు

### కలెక్టర్ గ్రీవెన్స్ లో మేకల కృష్ణ ఫిర్యాదు



**శంఖవరం, ఆగస్టు 10(మనం ప్రతినిధి):** శంఖవరం లోని గ్రామపంచాయతీ కి చెందిన కొబ్బరి చెట్ల నుండి వచ్చే ఆదాయం గత కొన్ని సంవత్సరాలుగా శంఖవరం గ్రామపంచాయతీకి జమ కావడం లేదని, వచ్చే ఆదాయాన్ని కొంతమంది అక్రమార్కులు పంచుకు తింటున్నారని సామాజిక కార్యకర్త, శంఖవరం గ్రామ అభివృద్ధి సేవా సంఘం సభ్యులు మేకల కృష్ణ సోమవారం కాకినాడ కలెక్టర్ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మేకల కృష్ణ మాట్లాడుతూ, శంఖవరం గ్రామం పెత్తందారుల చేతుల్లోనే ఉంటూ అభివృద్ధికి నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. శంఖవరం లోని గ్రామపంచాయతీకి చెందిన 124/3 సర్వే నెంబర్ లో 56 కొబ్బరి చెట్లు ఉన్నాయన్నారు. కొబ్బరి చెట్లు నుండి వచ్చే ఆదాయం 1989వ సంవత్సరం నుండి నేటి వరకు పంచాయతీకి జమ కాలేదని అన్నారు. దీనిపై శంఖవరం మండల అధికారులైన ఎంపీడీవో, తహసిల్దార్, డిప్యూటీ ఎంపీడీవో, శంకవరం గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారికి స్వయంగాను, రిజిస్టర్ పోస్టు ద్వారా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఫిర్యాదు చేసి సుమారు 60 రోజులు అయిన మండల అధికారులు పట్టించుకోలేదని అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుందని అన్నారు. అధికారులు ఇంకా వైసీపీ పాలన మత్తులోనే ఉండి అక్రమార్కులు, పెత్తందారులు చెప్పిన ప్రకారం నడుచుకుంటున్నారని విమర్శించారు. దీనిపైమండల అధికారులు స్పందించకపోవడంతో సోమవారం కాకినాడ కలెక్టర్ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. జిల్లా అధికారులు స్పందించి పంచాయతీకి చెందిన కొబ్బరి తోటను బహిరంగ వేలం నిర్వహించి వచ్చే ఆదాయాన్ని పంచాయతీకి జమ అయ్యేలా చూడాలని మేకల కృష్ణ, బొమ్మిడి చిట్టిబాబు కోరారు.

## అక్రమ మద్యం పట్టివేత



**మంత్రాలయం, ఆగస్టు 10(మనం న్యూస్);** అక్రమంగా తరలిస్తున్న ఆంధ్రప్రదేశ్ మద్యాన్ని మంత్రాలయం పోలీసులు సోమవారం పట్టుకున్నారు. ఎస్ఐ మల్లికార్జున తెలిపిన వివరాలు మేరకు నందవరం మండలం ఇబ్రహీంపురం గ్రామానికి చెందిన మాదిగ బాస్కర్ ఎమ్మిగనూరు నుంచి మంత్రాలయం కు ఆటో వస్తుండగా మంత్రాలయం నుంచి ల్యాప్ ట్యాబ్ , ప్రింటర్ మిషన్ ఎమ్మిగనూరు కు తీసుకొని వెళ్ళుత్తుం డా మమ్మల్ని చూసి ఆటో ఎమ్మిగనూరు వైపు మలించా డు అనుమానం వచ్చి నా సిబ్బంది తో ఆటో తనిఖీ చేయగా 9 మద్యం బాక్స్ లు ఉన్నాయి. అనుమతి లేకుండా మద్యం తరలిస్తున్న వ్యక్తి , మద్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. 180 ఎం.ఎల్ ఓల్ బ్రాందీ 96 బాక్సులు , 180 ఎంఎల్ 48 రాయల్ విక్సీ , 180 ఎంఎల్ ఏప్రిల్ బ్లూ విస్కీలో మద్యం ఉందని దీని విలువ సుమారు 60 వేల 480 ఉంటుందన్నారు కేసు నమోదు చేసి వ్యక్తిని రిమాండ్కు తరలించినట్లు ఎస్త్స తెలిపారు ఈ దాడులలో కానిస్టేబుల్ రామకృష్ణ , బాస్కర్ , రాముడు ,తదితరులు ఉన్నారు.

## డీఎస్సీ అవకతవకలపై ర్యాలీకి అనుమతి నిరాకరణ అప్రజాస్వామికం

**యు. కొత్తపల్లి, ఆగస్టు 10(మనం న్యూస్):** డీఎస్సీ ఉద్యోగ నియామకాల్లో అవకతవకలను నిరసిస్తూ నిర్వహించ తలపెట్టిన ర్యాలీకి అనుమతి నిరాకరించడంతో పాటు నాయకులకు నోటీసులు జారీ చేయడం కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలకు పరాకాష్ఠ అని వడిశెట్టి నారాయణరెడ్డి సోమవారం విమర్శించారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కాలరాయడం నియంతృత్వ ధోరణికి నిదర్శనమని అన్నారు. డీఎస్సీ నియామకాల్లో చోటుచేసుకున్న అవకతవకలపై ప్రశ్నిస్తున్న వారిని అడ్డుకోవడం ద్వారా ప్రభుత్వం అసలు విషయాన్ని పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. శాంతియుతంగా నిరసన తెలిపేందుకు ప్రయత్నిస్తున్న నాయకులకు నోటీసులు ఇవ్వడం, ర్యాలీకి అనుమతి నిరాకరించడం సరికాదన్నారు. నిరుద్యోగులు, అభ్యర్థుల సమస్యలపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజా ఉద్యమాలను అణచివేసే చర్యలను తక్షణమే విరమించుకోవాలని, డీఎస్సీ నియామకాల్లో జరిగిన అవకతవకలపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని నారాయణరెడ్డి డిమాండ్ చేశారు.



## పెనుగొండ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

### ఎమ్మెల్యే ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధి సమావేశం



**వాసవి పెనుగొండ, ఆగస్టు 10(మనం న్యూస్):** పెనుగొండ గ్రామ అభివృద్ధికి అవసరమైన చర్యలపై అధికారులు, కూటమి నాయకులతో గ్రామ అభివృద్ధి సమావేశం నిర్వహించారు. ఆచంట నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ పితాని సత్యనారాయణ ఆధ్వర్యంలో పెనుగొండ గ్రామ ప్రత్యేక అధికారి, పశ్చిమగోదావరి జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు సంచాలకులు డాక్టర్ కె. సిహెచ్ .అప్పారావు అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది.సమావేశంలో పెనుగొండ గ్రామ అభివృద్ధికి అవసరమైన అంశాలపై అధికారులు, కూటమి నాయకుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించారు. గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు తదితర అంశాలపై చర్చించారు. గ్రామ అభివృద్ధికి అందరి సహకారంతో సమష్టిగా ముందుకు సాగాలని నిర్ణయించారు.ఈ సమావేశంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, మండల స్థాయి అధికారులు, కూటమి నాయకులు, పంచాయతీ కార్యదర్శి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## నేతన్న సేవ అర్హులందరికీ వర్తింపజేయాలి

- అర్హుల ఎంపికలో తీవ్ర అన్యాయం
- రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్రెడ్డి మదనపల్లె



**ఆగస్టు 10 మనంన్యూస్:** చేనేత కార్మికుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'నేతన్న సేవలో' పథకాన్ని అర్హత ఉన్న ప్రతి చేనేత కార్మికుడికి వర్తింపజేయాలని రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్రెడ్డి డిమాండ్ చేశారు. పథకం అమలులో అర్హుల ఎంపిక తీవ్ర అన్యాయంగా జరుగుతోందని అన్నారు. మదనపల్లెలో చేనేత కార్మికులు పెద్ద ఎత్తున నిరసనలు చేపడుతున్న నేపథ్యంలో సోమవారం ఆయన మాట్లాడుతూ.. చేనేత రంగం ఎన్నో ఏళ్లుగా అనేక సమస్యలను ఎదుర్కొంటోందని, చేనేత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం 'వైఎస్సార్ నేతన్న నేస్తం' పథకాన్ని అమలు చేసిందన్నారు. ఐదేళ్లపాటు అర్హత ఉన్న చేనేత కార్మికులను గుర్తించి, పథకాన్ని పారదర్శకంగా అమలు చేశామని పేర్కొన్నారు. ఒక్క మదనపల్లి లోనే 3 వేల కుటుంబాలకు పైగా అర్హులకు నేతన్న నేస్తం అందలేదని సమాచారం ఉందన్నారు. అర్హుల జాబితాపై అనుమానాలు 'నేతన్న సేవలో' పథకానికి సంబంధించి తాజాగా రూపొందించిన లబ్ధిదారుల జాబితాపై చేనేత కార్మికుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు. అర్హత కలిగిన అనేక మంది చేనేత కార్మికులకు పథకం వర్తించకుండా పోయిందని, అదే సమయంలో రాజకీయంగా పలుకుబడి ఉన్న కొంతమందికి ప్రయోజనం కల్పిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయని తెలిపారు. సోమవారం వేల మంది నేతన్నలు రోడ్లపైకి స్వచ్ఛందంగా వచ్చి నిరసన తెలపడమే ఇందుకు నిదర్శనం అన్నారు. అర్హులైన నేతన్నలందరికీ పథకం వర్తింపజేసి వారి ఖాతాల్లో డబ్బులు వెంటనే జమ చేయాలని ఎంపీ మిథున్ రెడ్డి డిమాండ్ చేశారు. లేదంటే నేతన్నలకు మద్దతుగా ఉద్యమం చేపడతామని అర్హులకు న్యాయం జరిగేంత వరకు తమ పార్టీ పోరాడుతుందని ఆయన పేర్కొన్నారు.

# చిత్తూరు పట్టణంలోని లాడ్జీలపై మెరుపు దాడులు నిర్వహించిన చిత్తూరు ఒన్ టౌన్ పోలీసులు

- చిత్తూరు పట్టణములోని వ్యభిచారం నిర్వహిస్తున్నవారిపై కేసులు నమోదు
- లాడ్జి మేనేజర్తో పాటు ముగ్గురు విటులను అదుపులోకి తీసుకున్న చిత్తూరు ఒన్ టౌన్ ఇన్స్పెక్టర్ చిన్నపెదయ్య

**చిత్తూరు ఆగస్టు 10 మనం న్యూస్:** చిత్తూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు చిత్తూరు జిల్లా నందు వ్యభిచారం, అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపడుతున్న నేపథ్యంలో సోమవారం చేపట్టిన ప్రత్యేక చర్యల్లో భాగంగా, చిత్తూరు డిఎస్పీ.వెంకటనారాయణ పర్యవేక్షణలో చిత్తూరు వన్టౌన్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ చిన్న పెద్దయ్య ,ఒన్ టౌన్ ఎస్.ఐ.లు శివశంకర్, మారెప్ప మరియు సిబ్బందితో కలిసి పట్టణంలోని పలు లాడ్జీలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ దాడుల్లో వ్యభిచార కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించి ముగ్గురు విటులను అలాగే ఈ కార్యకలాపాలకు సహకరించిన సంబంధిత లాడ్జీ మేనేజర్ పై చట్టపరమైన కేసులు నమోదు చేయడం జరిగిందని, ఇన్స్పెక్టర్ తెలియజేసారు.ఈ సందర్భంగా ఒన్ టౌన్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ, చిత్తూరు జిల్లాలో వ్యభిచారం, మహిళల అక్రమ రవాణా, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ఎలాంటి రాజీ లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లాడ్జీలు, హోటళ్లు, గెస్ట్ హౌస్ యాజమాన్యాలు తమ సంస్థల్లో జరుగుతున్న కార్యకలాపాలపై పూర్తి బాధ్యత వహించాలని, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు అవకాశం కల్పిస్తే యజమానులు, నిర్వాహకులపైనా కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పద లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలు గమనించినట్లయితే వెంటనే సమీప పోలీస్ స్టేషన్కు లేదా డయల్ 112కు లేదా చిత్తూరు పోలీస్ వాట్సాప్ 9440900005 కు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేసారు.

CHITTOOR POLICE
DUTY · HONOR · SAFETY

# సమాజ తోడ్పాటుకు కులవృతులే కీలకమంటూ 'అసిపె'తో నిరూపితమైంది

రచయిత వనపట్ల సుబ్బయ్య తన తండ్రి నుండి వారసత్వంగా వచ్చిన కులవృత్తి క్షౌర వృత్తిని లిఖించడమే కాదు తండ్రి చేసిన కులవృత్తి లోని వివిధ సేవలను మరోమారు యాదికి చేసుకున్నారు. ఊర్లో భూస్వాముల ఇళ్ల దగ్గరకు వెళ్లి చేసిన క్షౌరం, బీద బిక్కి వ్యవసాయ కూలీలకు సవురాలు చేస్తూ ఊరిలో ఏ ఇంట్లో శుభకార్యాలు జరిగినా మంగలాయన ముందుండాల్సిందే అంటూ తన తండ్రి శ్రమను కవిత్వీకరించారు. తమ కుల వృత్తిని చిన్న చూపు చూసే వారికి దీటుగా ఈ పుస్తకంతో బదులు ఇచ్చారు, తమ వృత్తిని సాహిత్య పుటలకి దూరమైంది అంటూ తనే స్వయంగా మంగలి వారి పని తీరును తెలుపుతూ బహుజన కవి రచయిత వనపట్ల సుబ్బయ్య 'అసిపె' దీర్ఘ కావ్యంతో కుల వివక్షతకు గురై ఇరుకు గదులలో పరిమితం చేసిన మనుగడ నుండి తమ వృత్తిని కూడా గౌరవ ప్రధానమని సగర్వంగా ప్రకటిస్తూ చరిత్ర పుటల్లో లిఖిస్తూ బాహ్య ప్రపంచంలోకి ఈ పుస్తకాన్ని తీసుకు రావాడం జరిగింది. పుస్తకంలోకి వెళ్లినట్లు అయితే కోడి తొలి కూతతో లేచి రైతు భుజాన నాగలితో ప్రయణించినట్లు సంకన అసిపెతో తన తండ్రి మంగలి బాలయ్య ఊరిల సవురాలకు బయలు దేరుతారని అంటారు. 'గద్ద గూళ్లలా మాసిన నెత్తులు కాశ గడ్డిలా పెరిగిన గడ్డాలు సాలు పట్టిండంటే మునుమెల్లినట్లే' అంటూ సవురాలు వొడిసెటాలకు అంబటాలయ్యేద'ని చెప్పారు. నేను బడి నుండి ఇంటికి వచ్చే యాలకు మా నాన్న వచ్చే వాడంటూ తన భుజాన సెల్ల చూసేది' తిన్నడానికి ఏమైన తెచ్చాడేమోనని అని చిన్ననాటి రోజులు గుర్తుకు తెచ్చుకున్నారు. ఊరిలో పెండ్లైతే మైలపోలు, సన్నాయి బ్యాండు మేళాలు మావే అంటారు. 'అసిపెనే మా ఇంటికి బువ్వ' అంటూ జీవనోపాధిని యాదికి చేశారు. 'మా బతుకు పెట్టె మణి దీపం మా అసిపె'అని గౌరవించుకున్నారు. ఊరు అందంగా లేదంటే ఊరిల అసిపె లేనట్లే అంటారు. సెలబ్రిటీల మొదలు అందరిని అందంగా తీర్చిదిద్దేది మేమే అంటారు. మా త్యాగాలు మరువనివి అంటూ సన్నాయి శక్తి గొప్పదన్నారు. స్వయం కృషితో ఎదిగామంటూ మమ్మల్ని తక్కువ చేసి మాట్లాడుతే పాలకులపై తిరగబడుతామని రాశారు. పెండ్లిలో సన్నాయి పాటలు మంచి సందర్భాన్ని గుర్తుకు చేస్తూ నాద స్వరం ప్రత్యేకతను తెలిపారు. బ్యూటీ పార్లర్లు కార్పోరేట్ సెల్యూన్ లు పెరిగడంతో సామాన్యుల మంగలి వారి జీవనాధారం కష్టమైందంటారు. పెరిగిన ప్రపంచీకరణలో కుల వృత్తులు కనుమరుగైపోతున్నా యంటూ ఆవేదన చెందారు. మానవుడు పుట్టిన నాటి నుండి చచ్చే వరకు మంగలి వారే అంటూ వారి సేవలను గుర్తించక అవహేళన చేస్తున్నారంటూ ఆవేదన చెందారు. స్వాతంత్ర్య ఉద్యమంలో తెలంగాణ సాధించడంలో మా పాత్ర ఉందంటారు. మంగలి వారంతా ఒక్కే కుటుంబం అంటూ ఐక్యమత్యంతో మెలగాలని సూచించారు. కరోనా కాలంలో అందరూ కష్టాలు పడ్డారు షాపులు కిరాయిలు కట్టలేని పరిస్థితి ఉండే, ప్రస్తుత గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో మంగలి వారికి ఉపాధి లేకుండా పోయిందని ఆవేదన చెందారు. చివరిగా నాన్నపై మమకారంతో తనకు ఉన్న అనుభవాలను నెమరువెసుకున్నారు. ఈ దీర్ఘ కావ్యంలో సాధరణ దైనందిన జీవనంలో జరిగే కుల వృత్తిని దాంట్లో ఉన్న కష్టనష్టాలు ఎదురైనా పూర్వికులు వృత్తిని బాధ్యతగా తీసుకుని సేవలు అందిస్తారు. అప్పుడే ఆ రంగానికి పరిపూర్ణత వస్తుంది అలానే కవి తమ విజ్ఞానవంతుడు కాబట్టి సామాజానికి తెలియపర్చాలని ఈ దీర్ఘ కావ్యం వెలుగులోకి తీసుకువచ్చారు. కవిత్వం అనేక రకాలుగా కవిత వస్తువులతో రాయవచ్చు అందుకే సమాజంలో రాజకీయ, ఆర్థిక, సామాజికంగా ఒక వెనుకబడిన కులం గురించి రాయడం వారి మార్పుకై తాపత్రయపడటము విశేషముగా భావించాలి.

తెలుగు బహుజన కవిత్వంలో ఈ వృతిపై ఇదే మొదటి దీర్ఘ కావ్యం. అసిపె పుస్తకం రచయిత స్వయంగా తన కుల వృత్తిని చేస్తూ ఉన్నదున్న దీర్ఘ కావ్యంలో కుల విశిష్టతను కులంకషంగా వివరిస్తూ ఏ సందర్భాన్ని వదిలి పెట్టకుండా గ్రామీణ పరి భాషలో అర్థవంతంగా ముందుకు సాగింది ఇలాంటి పుస్తకం రావడం బహుజన కవిత్వంలో ఒక మంచి తరుణమనే చెప్పాలి.




# శంఖవరం కేజీబీవీలో విద్యార్థినిలకు దోమతెరల పంపిణీ..

- ముఖ్యఅతిథిగా టీడీపీ సీనియర్ నేత పర్వత సురేష్..

**శంఖవరం ఆగస్టు 10 మనం ప్రతినిధి:** శంఖవరం కస్తూర్బా గాంధి బాలికా విద్యాలయం నందు దోమతెరల పంపిణీ మరియు శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర కిట్స్ పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి అన్నవరం దేవస్థాన పాలకమండలి సభ్యులు పర్వత సురేష్ విచ్చేశారు.సరియైన ఆహారం, పరిశుభ్రత, పట్ల జాగ్రత్తలు, తీసికుంటే ఆరోగ్య రీత్యా ఎదురుకొనే సమస్యలు తగ్గుతాయని, విద్యార్థుల కు తెలియజేశారు. అనంతరం శంఖవరం మండలం ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన వైద్యాధికారి ఎస్ ఎస్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ, దోమల వల్ల వచ్చే రోగాలు, దోమల బెడతను అరికట్టేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలు, దోమ తెరలు వల్ల ఉపయోగాలు, ఆరోగ్యం పట్ల తీసికొనే చర్యలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం టీడీపీ సీనియర్ నేత పర్వత సురేష్, వైద్యులు ఎస్ఎస్ రాజీవ్ కుమార్, రవిశంకర్, కేజీబీవీ ప్రిన్సిపాల్ బి. బాల మణికుమారి చేతుల మీదుగా విద్యార్థులకు దోమ తెరలు, విద్యార్థులుకు శ్రీ సర్వేపల్లి రాధా కృష్ణ విద్య మిత్ర కిట్స్ పంపిణీ అందచేశారు.. ఈ కార్యక్రమం లో కేజీబీవీ విద్యాలయ పేరెంట్స్ కమిటీ చైర్మన్ అందుగుల అనూష, శంఖవరం ప్రభుత్వ ఆసుపత్రి ఎస్ యు ఓ బి. ఎర్రాబ్బాయి, ఎంపీహెచ్ఎస్ (ఎం) ఎం వి ఎస్ రామకృష్ణరావు ఆర్. నూకరాజు, ఎం .శ్రీనివాసరావు, ఓ ఎస్ పి. కనకరావు, సిహెచ్ఓ ఎం ఎల్ హెచ్ పి ఆర్. రత్నశ్రీ, ఏఎన్ఎం .అనంత లక్ష్మి జి . సుగుణ, ఆశ వర్కర్లు జి . సునీత పి.విజయ జె..సూర్యకాంతం కె జి బి వి ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయల బృందం పాల్గొన్నారు.




# సంక్షేమం, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

**శంఖవరం ఆగస్టు 10 మనం ప్రతినిధి:** ప్రజల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత కల్పిస్తూ కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తోందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ సాధనాల లక్ష్మీబాబు అన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా ఆదేశాల మేరకు కత్తిపూడి గ్రామంలోని 161వ వార్డులో నిర్వహించిన 'ఇంటింటికీ టీడీపీ' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్న ఈశ్వరుడు ఆధ్వర్యంలో మాజీ ఎంపిటిసి లక్ష్మీ బాబు టీడీపీ నాయకులు, కార్యకర్తలు వార్డులోని ప్రతి ఇంటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాల వివరాలతో కూడిన కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాధనాల లక్ష్మీబాబు మాట్లాడుతూ, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన అనుభవం, దూరదృష్టితో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. గత రెండేళ్లలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, రహదారుల నిర్మాణం, తాగునీటి సదుపాయాలు, విద్య, వైద్యం, వ్యవసాయం తదితర రంగాలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించడంతో పాటు, స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడమే ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నాయకులు తెలిపారు. ప్రజలతో నేరుగా మమేకమై ప్రభుత్వ పనితీరును వివరించడం ద్వారా సంక్షేమ ఫలాలు ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కంచ బోయిన శ్రీను,నక్కా శ్రీను,టీడీపీ నాయకులు, కూటమి నేతలు, కార్యకర్తలు, మహిళలు, యువత, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దత్తత కుటుంబానికి నిత్యావసర సరుకులు, నూతన వస్త్రాలు వితరణ- డీ.టీ.ఓ




**అమలాపురం ఆగష్టు 10 మనం న్యూస్ :** రోడ్డు ప్రమాదంలో చేతికి అందొచ్చిన పెద్దకొడుకుని కోల్పోయిన గంటి చిన పేట గ్రామానికి చెందిన దత్తత కుటుంబానికి రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు మరియు నూతన వస్త్రాలను జిల్లా రవాణాధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు సోమవారం అందజేశారు. పి4 స్ఫూర్తితో దత్తత తీసుకున్న ఈ కుటుంబాన్ని సోమవారం సాయంత్రం సందర్శించారు. తండ్రిని, అన్నని కోల్పోయిన మనోజ్ చదువు ఆగిపోవడంతో డిగ్రీ పూర్తిచేయాలని ఫీజు వివరాలు తెలియచేయాలని డీ.టీ.ఓ చెప్పారు. ధైర్యంగా ఉండాలని, ఆరోగ్యపరమైన ఇబ్బందులుంటే ఫోన్ ద్వారా తెలియచేయాలని మృతుడి తల్లికి సూచించారు . ఈ సందర్భంగా ఇరుగుపొరుగు వారితో మాట్లాడి వీరిని జాగ్రత్తగా చూసుకోమని డీ.టీ.ఓ విజ్ఞప్తి చేశారు.

# దోమలు పెరగకుండా ఇంటి పరిసర ప్రాంతాలు పరిశుభ్రం గా ఉంచుకోవాలి

- మినిమించిలిపాడు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి రమేష్ రెడ్డి

**పోడూరు ఆగస్టు 10 మనం న్యూస్ :** దోమలు పెరగకుండా ఇంటి పరిసర ప్రాంతాల్లో ప్రజలు పరిశుభ్రత పాటించడం ద్వారా రోగాలు బారిపడకుండా ఉంటారని మినిమించిలిపాడు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి కె బి కె ఎస్ రమేష్ రెడ్డి తెలిపారు.సోమవారం అయన మినిమించిలిపాడు గ్రామం లో దోమలు లార్వా నిర్మూలన స్ప్రేయింగ్ చేయించిన సందర్భం గా మాట్లాడుతూ ప్రజలు ప్రతి ఒక్కరు వారం లో ఒకరోజు శుక్రవారం రోజున తమ ఇళ్ళలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమం చేయాలని తెలిపారు ఈ కార్యక్రమం లో ఇళ్ల వద్ద గోడ కు టైర్ లు ఉంచడం రుబ్బురోలు ఉపయోగించకుండా బయట ఉంచడం పగిలిన గ్లాసులు త్రాగిన కొబ్బరి బోండాలు ఉండటం వలన వాటిలో నీరు నిల్వ ఉండటం దోమ లార్వా ఇందులో ఉండి దోమలు గా వృద్ధి చెంది మనుషులు ను కాటు వెయ్యడం ద్వారా మలేరియా ఫైలేరియా డెంగ్యూ చికెన్ గున్యా వంటి జ్వరాలు ప్రబలుతాయని ఈ సందర్భం గా



తెలిపారుగ్రామం లో నిల్వ ఉన్న నీటి ప్రాంతాలు లో అపరిశుభ్రం ప్రాంతాల్లో దోమల లార్వా నిర్మూలన స్ప్రేయింగ్ చేసారు.

ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి ఫణికుమార్ టీడీపీ పార్టీ అధ్యక్షులు బొల్లా నాగేశ్వర రావు, గౌరవ అధ్యక్షులు నెక్కంటి సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ముక్కే ఏసుబాబు, ఉప అధ్యక్షులు ఉండ్రు లింగమూర్తి మండల బి సి సెల్ కార్యదర్శి ముక్కే సత్యనారాయణ మండల తెలుగు యువత కార్యదర్శి బొల్లా దుర్గా ప్రసాద్ జనసేన అధ్యక్షులు ముక్కే రవి రాజు బీజేపీ నాయకులు కూటమి నాయకులు మరియు వైద్య ఆరోగ్య శాఖ కి చెందిన హెల్త్ అసిస్టెంట్ డి రామకృష్ణ,రాజకుమారి పాల్గొన్నారు

ఎలుబండి శ్రీనును పరామర్శించిన

# తుమ్మలపల్లి రమేష్



**కిర్లంపూడి ఆగష్టు 10:( మనం న్యూస్ ):** జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం తామరాడ గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఎలుబండి శ్రీను పిఠాపురం సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ఆసుపత్రికి వెళ్లి శ్రీనును పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని, యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వైద్యులతో మాట్లాడి శ్రీనుకు మెరుగైన వైద్యం అందించాలని, అవసరమైన వైద్య సేవలు అందేలా చూడాలని కోరారు. శ్రీను త్వరగా కోలుకోవాలని తుమ్మలపల్లి రమేష్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అనుకుల శ్రీకాంత్, జనసేన నాయకులు కాయల మణికంఠ, దోని పూసలు, వడ్రే దత్త, సంకాబత్తుల రాంబాబు, కొలమూరు భద్ర తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో డేంజర్ బెల్స్: నిశ్శబ్దంగా విస్తరిస్తున్న పేగు గాయాలుజీర్ణకోశ నిపుణుల సంచలన హెచ్చరిక!

- భారతదేశంలో అకస్మాత్తుగా పెరుగుతున్న ఇన్ఫ్లమేటరీ బవెల్ డిసీజ్ బాధితుల సంఖ్య
- సాధారణ పైల్స్, మోషన్ ఇన్ఫెక్షన్ అనుకుంటే ప్రాణాలకే ప్రమాదం

**రాజమహేంద్రవరం : ఆగష్టు 10 మనం న్యూస్ :** దేశంలో వేగంగా విస్తరిస్తున్న ఇన్ఫ్లమేటరీ బవెల్ డిసీజ్ (ఐబిడి) తీవ్రతపై ప్రముఖ జీర్ణకోశ వైద్య నిపుణులు గోపి శ్రీకాంత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు సిటీ : 1.1.2. ఢిల్లీ ఎయిమ్స్ వంటి ప్రతిష్టాత్మక సంస్థలో ఆచార్యుడిగా సేవలందించి, జీర్ణకోశ, కాలేయ రుగ్మతలు, అడ్వాన్స్డ్ ఎండోస్కోపీ చికిత్సల్లో అంతర్జాతీయ ఖ్యాతి గడించిన ప్రముఖ స్పెషలిస్ట్ గోపి శ్రీకాంత్ ప్రస్తుతం హైదరాబాద్ హైటెక్ సిటీలోని యశోద హాస్పిటల్స్ లో కన్సల్టెంట్




గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ గా సేవలు అందిస్తున్నారు. రాజమండ్రిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పాత్రికేయ సమావేశంలో పదేపదే వచ్చే విరేచనాలు లేదా మలంలో రక్తం పడటాన్ని చాలామంది సాధారణ పైల్స్ లేదా ఇన్ఫెక్షన్ గా భావించి ఉపేక్షిస్తున్నారని, దీనివల్ల పేగులలో శాశ్వత గాయాలు ఏర్పడి పరిస్థితి విషమిస్తోందని వివరించారు. గ్లోబల్ బర్డెన్ ఆఫ్ డిసీజ్ నిర్వహించిన జాతీయ అధ్యయనం ప్రకారం మనదేశంలో లక్ష జనాభాకు సగటున 2.34 రేటుతో దాదాపు 31,800 కొత్త ఐబిడి కేసులు నమోదు కావడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. 1990తో పోలిస్తే ప్రస్తుతం బాధితుల సంఖ్య రెట్టింపై దాదాపు 2.7 లక్షలకు చేరింది. అల్సరేటివ్ కొలైటిస్, క్రోన్స్ డిసీజ్ అనే ప్రధాన రకాలతో కూడిన ఈ వ్యాధి చిన్నపిల్లల నుంచి వయోవృద్ధుల వరకు అందరినీ కబలిస్తోంది. వ్యాధి తీవ్రత, రోగి వయస్సును బట్టి 5-అమినోసాలిసిలేట్స్, స్వల్పకాలికసిటీ కార్టికోస్టెరాయిడ్స్, ఇమ్యునో మాడ్యులేటర్లు, అడ్వాన్స్డ్ బయోలాజిక్స్, టార్గెటెడ్ ఓరల్ థెరపీలతో పాటు అత్యవసర వేళల్లో శస్త్రచికిత్సల ద్వారా వ్యాధిని అదుపు చేయవచ్చు. హైదరాబాద్ హైటెక్ సిటీలోని యశోద హాస్పిటల్స్ జీర్ణకోశ విభాగం సకల ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన మెరుగైన సంరక్షణను అందిస్తూ సంక్లిష్టమైన కేసులను సైతం విజయవంతంగా చికిత్స చేస్తోంది సిటీ : 1.1.2. విపరీతమైన కడుపునొప్పి, వాంతులు, అధిక జ్వరం, గ్యాస్ పోకపోవడం వంటి అత్యవసర లక్షణాలు ఉన్నవారు వెంటనే అత్యవసర వైద్య విభాగాన్ని ఆశ్రయించాలి. ఈ పాత్రికేయ సమావేశంలో సంస్థ మార్కెటింగ్ ప్రతినిధి ఎస్.వి. రామకృష్ణ పాల్గొన్నారు.

# ఎస్సీ బాలుర హాస్టల్ మూసివేతపై భగ్గుమన్న నిరసన..



- 41 మంది విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వెంటనే పునఃప్రారంభించాలి...

**శంఖవరం ఆగస్టు 10 మనం ప్రతినిధి:** కాకినాడ జిల్లా శంఖవరం మండలం శంఖవరం గ్రామంలోని ఎస్సీ బాలుర హాస్టల్ మూసివేతపై దళిత, విద్యార్థి, ప్రజా సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. కొద్ది రోజుల క్రితం వరకు హాస్టల్లో 41 మంది విద్యార్థులు వసతి పొందుతుండగా.. పాఠశాలకు హాస్టల్ దూరంగా ఉందనే కారణంతో ఉన్నఫలంగా మూసివేయడం పేద, దళిత విద్యార్థుల విద్యకు ఆటంకం కలిగించడమేనని నాయకులు మండిపడ్డారు. విద్యార్థుల ప్రయోజనాలే ముఖ్యం ఏళ్లుగా కొనసాగుతున్న హాస్టల్ను మూసివేయడానికి బదులు విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా మెరుగైన వసతులు కల్పించాలని నాయకులు డిమాండ్ చేశారు. పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువును కొనసాగించేందుకు ప్రభుత్వ హాస్టళ్లు ఎంతో కీలకమని, అలాంటి వసతి గృహాన్ని మూసివేయడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. హాస్టల్ పాఠశాలకు దూరంగా ఉంటే విద్యార్థులకు రవాణా సౌకర్యం ఏర్పాటు చేయాలని, అంతేకానీ హాస్టల్ను మూసివేయడం పరిష్కారం కాదని స్పష్టం చేశారు. విద్యార్థులకు భోజనం, వసతి, విద్యా సామగ్రి తదితర అన్ని రకాల సదుపాయాలు కల్పించి హాస్టల్ను యథావిధిగా కొనసాగించాలని కోరారు. తహసీల్దార్కు వినతి హాస్టల్ పునఃప్రారంభించాలని డిమాండ్ చేస్తూ దళిత, విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు భారీ నిరసన చేపట్టారు. అనంతరం తహసీల్దార్కు వినతిపత్రం అందజేశారు. మూసివేసిన ఎస్సీ బాలుర హాస్టల్ను తక్షణమే తెరిచి విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. పాఠశాలకు దూరం సమస్యగా ఉంటే ప్రత్యేక రవాణా సౌకర్యం ఏర్పాటు చేసి విద్యార్థుల చదువుకు ఎలాంటి ఆటంకం లేకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమం ఉధృతం చేస్తాం హాస్టల్ పునఃప్రారంభించే వరకు దశలవారీగా ఉద్యమాన్ని కొనసాగిస్తామని నాయకులు హెచ్చరించారు. విద్యార్థుల విద్యా హక్కును కాపాడేందుకు అన్ని వర్గాల ప్రజలను కలుపుకుని పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ రావు భారత్ పార్టీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు తంతాటి కిరణ్, సీనియర్ దళిత నాయకుడు సరమళ్ల మధుబాబు, ఏఐఎం రాష్ట్ర నాయకుడు దిలీప్కుమార్, ఏఐఎం కాకినాడ జిల్లా అధ్యక్షుడు చినబాబు, మహిళా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, బీఎస్పీ ప్రత్తిపాడు ఇన్చార్జి గునపర్తి అపురూప్ తదితరులు పాల్గొన్నారు. దళిత నాయకులు బత్తిన తాతాజీ, బొట్ల లావరాజు, దడాల బాబ్జి, ముఖే వీరబాబు, బీర గాంధీ, బీర రామకృష్ణ, ప్రసాద్, గుణపర్తి రాఘవ, గంటా భాస్కర్, ముఖే నాని బాబు, ఎలుగుండి రాము, సరిపల్లి వెంకటేష్, కందనాడ అప్పారావు, బోడపాటి మోహన్, తదితరులు పాల్గొని హాస్టల్ పునఃప్రారంభించాలని డిమాండ్ చేశారు.

# అంగన్వాడీ కేంద్రంలో తహసీల్దార్ ఫాజిల్ తనిఖీ



- చిన్నారులకు అందుతున్న విద్య, పౌష్టికాహారంపై పరిశీలన

**పోడూరు ఆగస్టు 10 మనం న్యూస్ :** పోడూరు గ్రామంలోని రజకపేటలో ఉన్న 9వ అంగన్వాడీ కేంద్రాన్ని తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ సోమవారం తనిఖీ చేశారు. మూడు నుంచి ఆరు సంవత్సరాల వయసు గల చిన్నారులకు అందుతున్న పూర్వ ప్రాథమిక విద్య, ప్రభుత్వం నిర్దేశించిన పట్టిక ప్రకారం అందిస్తున్న పౌష్టికాహారాన్ని పరిశీలించారు.చిన్నారుల ఆరోగ్యం, చురుకుదనం, మానసిక వికాసాన్ని తెలుసుకునేందుకు ప్రభుత్వం రూపొందించిన 'నవచేతన' కార్యక్రమం అమలు తీరును పరిశీలించారు. చిన్నారుల వయసుకు అనుగుణంగా వారి ఎదుగుదల, అభివృద్ధి దశలను పరిశీలించి వివరాలను నమోదు చేస్తున్న విధానాన్ని కూడా పరిశీలించారు.అంగన్వాడీ కేంద్రం సంతృప్తికరంగా పనిచేస్తోందని తహసీల్దార్ తెలిపారు. ఆయన వెంట సమగ్ర శిశు అభివృద్ధి సేవల పర్యవేక్షకురాలు హసీనా, గ్రామ రెవెన్యూ అధికారి వర్మ, అంగన్వాడీ కార్యకర్త, సహాయకురాలు పాల్గొన్నారు.

# వాసవి పెనుగొండలో చెత్త కుప్పలు అటకెక్కిన పారిశుద్ధ్యం!

**వాసవి పెనుగొండ ఆగస్టు 10 మనం న్యూస్ :** పశ్చిమగోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గం పెనుగొండ మండలం వాసవి పెనుగొండ గ్రామపంచాయతీ పరిధిలోని జె.వి.ఎల్. నగర్లో పారిశుద్ధ్యం పూర్తిగా అటకెక్కింది. రోడ్ల పక్కన, నివాస ప్రాంతాల మధ్య పెద్దఎత్తున చెత్త పేరుకుపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చెత్త కుప్పల్లో పందులు సంచరిస్తుండటంతో పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా మారడంతో పాటు దుర్వాసన వెదజల్లుతోంది. ఇళ్ల మధ్యలోనే చెత్త పేరుకుపోవడంతో దోమలు, ఈగలు విపరీతంగా పెరిగే పరిస్థితి నెలకొంది. దీంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. అపరిశుభ్ర వాతావరణం కారణంగా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని ఆవేదన చెందుతున్నారు. గ్రామపంచాయతీ అధికారులు ఇప్పటికైనా పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి జె.వి.ఎల్. నగర్లో పేరుకుపోయిన చెత్తను తొలగించడంతో పాటు దోమల నిర్మూలన, పారిశుద్ధ్య కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. కేవలం చెత్త తొలగించడమే కాకుండా చెత్త పేరుకుపోకుండా నిరంతరం పర్యవేక్షణ చేపట్టి, ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# అంకిత సేవకు అరుదైన గుర్తింపు

- అవార్డు గ్రహీతకు ఘన సన్మానం

**శంఖవరం ఆగస్టు 10 మనం ప్రతినిధి :** దేవాదాయ శాఖలో మూడు దశాబ్దాలకు పైగా సేవలందిస్తూ... తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ... భక్తులు, ఆలయాలు, ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేస్తున్న డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర రావు ప్రతిష్ఠాత్మక అవార్డు లభించింది. 1989లో ప్రభుత్వ సేవలోకి అడుగుపెట్టిన ఆయన అంచెలంచెలుగా ఎదుగుతూ వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వర్తించారు. తన పనితీరు, అనుభవం, నిబద్ధతతో ఉన్నత స్థాయికి చేరుకున్నారు. వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా పనిచేసిన సమయంలో ఆలయ అభివృద్ధి, భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించిన ఆయన... అనంతరం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో అదనపు బాధ్యతలు చేపట్టి తన సేవలను కొనసాగిస్తున్నారు. పదవి ఏదైనా... బాధ్యత ఎంత పెద్దదైనా. పని పట్ల నిబద్ధత, సేవ పట్ల అంకితభావం ఆయనలో ఎప్పుడూ ఒకే విధంగా కొనసాగడం ఆయన ప్రత్యేకత. అధికారిగా తన విధులను నిర్వర్తించడంతో పాటు. తోటి ఉద్యోగుల సమస్యల



పరిష్కారంలోనూ ముందుండటం ద్వారా వారి విశ్వాసాన్ని పొందారు. ఉద్యోగ సంఘాల నాయకుడిగా సుదీర్ఘకాలం ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ఆయనపై ఉన్న నమ్మకానికి నిదర్శనంగా నిలిచింది. ఆయన సేవలను, కృషిని గుర్తిస్తూ అందించిన ఈ అవార్డుతో పాటు... ఏఎన్ఎన్ తెలుగు ఛానల్ యాజమాన్యం కూడా నల్లం సూర్య చక్రధర రావు ఘనంగా సత్కరించింది. శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... నిజాయితీగా, నిబద్ధతతో పనిచేసే అధికారులకు లభించే గుర్తింపు మరింత మందికి స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. దేవాదాయ శాఖలో ఆయన సేవలు మరింత విస్తరించాలని... భక్తులకు, ఆలయాలకు మరింత సేవ చేసే అవకాశం కలగాలని... భవిష్యత్తులో మరిన్ని పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షిస్తూ. నల్లం సూర్య చక్రధర రావు హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు, తెలియజేశారు.

# అచెయ్యేరు భవాని సెంటర్‌లో వెలచిన శ్రీ కనకదుర్గమ్మకు ఆషాఢ సారె సమర్పణ

**కాత్రేనికోన ఆగష్టు 10 మనం ప్రతినిధి :** కాత్రేనికోన మండల పరిధి చెయ్యేరు గ్రామ పంచాయతీ శివారు చెయ్యేరు భవాని సెంటర్ వేంచేసి ఉన్న శ్రీ కనక దుర్గమ్మ సన్నిధిలో సోమవారం ఆషాఢ సారె కార్యక్రమం భక్తి సందడితో జరిగింది. కనక దుర్గమ్మను ఇంటి ఇలవేల్పుగా, ఆడపడుచుగా భావించిన మహిళా భక్తులు సమీప ప్రాంతాల నుంచి పసుపు, కుంకుమ, గాజులు, చీరలు, సారె సామగ్రితో తరలి వచ్చి అమ్మవారికి ఘనంగా సమర్పించారు. భక్తులు ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసి సారె సమర్పించిన వారికి ఉచిత ప్రసాదాలు అందించింది.

# గురుకులాల్లో సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

**భీమవరం ఆగస్టు 10 మనం న్యూస్ :** రాష్ట్రంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని మాల మహానాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు నన్నేటి పుష్పరాజ్ డిమాండ్ చేశారు.ఈ మేరకు ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలలకు ప్రభుత్వం తగినన్ని నిధులు కేటాయించి,వాటిని సక్రమంగా ఖర్చు చేసేలా అధికారులను పర్యవేక్షించాలని కోరారు.అలాగే తల్లిదండ్రులు కూడా తరచూ పాఠశాలలను సందర్శించి తమ పిల్లల విద్యాభ్యాసం, వసతి గృహాల్లోని సౌకర్యాలు, ఆహారం తదితర అంశాలను పరిశీలించాలని పుష్పరాజ్ సూచించారు. బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ఉచితంగా నాణ్యమైన విద్య అందిస్తే మరింత మంది విద్యార్థులు ఉన్నత విద్య వైపు మొగ్గు చూపుతారని తెలిపారు.అయితే రాష్ట్రంలోని కొన్ని గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన సదుపాయాల కల్పనలో ప్రభుత్వం విఫలమవుతోందని ఆయన విమర్శించారు. ప్రతి గురుకుల పాఠశాలలో మౌలిక వసతులను మెరుగుపరిచి విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో చదువుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

గురుకుల పాఠశాలల్లో చేరేందుకు విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఉన్న అపోహలను తొలగించేలా విస్తృత అవగాహన కల్పించి, గురుకుల విద్యపై నమ్మకం పెంచే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని నన్నేటి పుష్పరాజ్ కోరారు.

# పక్కా ప్లాన్ ప్రకారమే టీడీపీ నేత ఇంతియాజ్ హత్య

- మంత్రి టీజీ భరత్




**కర్నూలు ఆగస్ట్ 10మనం న్యూస్:** కర్నూలులో వైసీపీ రౌడీ మూకలు హత్యలు, హత్యాయత్నాలతో అరాచకాలు చేస్తున్నాయని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ మండిపడ్డారు. పక్కా పథకం ప్రకారమే టీడీపీ కార్యకర్త ఇంతియాజ్ బాషాను దారుణంగా హత్య చేశారని ఆరోపించారు. వైసీపీ రాజకీయ హత్యలకు పాల్పడుతోందని అన్నారు. కర్నూలులోని ఆయన కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత ఎన్నికల్లో ఇంతియాజ్ బాషా ఇండిపెండెంట్గా నామినేషన్ వేశారని మంత్రి తెలిపారు. తన నామినేషన్ను ఉపసంహరించుకోవాలని అప్పట్లో వైసీపీ వర్గీయులు ఇంతియాజ్ను బెదిరించారని, ఆయన ఇంటికి వెళ్లి గొడవకు దిగారని చెప్పారు. అనంతరం ఇంతియాజ్ టీడీపీలో చేరారని తెలిపారు. ఇంతియాజ్ బాషా హంద్రీ నదిలో వైసీపీ కబ్జాలను, అక్రమాలను బయటపెట్టారని మంత్రి పేర్కొన్నారు. వైసీపీ అక్రమాలను ప్రశ్నించినందుకే ఇంతియాజ్ను హత్య చేశారని ఆరోపించారు. గత రెండేళ్లలో కర్నూలులో మూడు హత్యలు జరిగాయని, ప్రతి హత్యలోనూ వైసీపీ ప్రమేయం ఉందని మంత్రి ఆరోపించారు. ఇంతియాజ్ను చంపుతామని పరోక్షంగా వారం రోజుల ముందే సోషల్ మీడియాలో పోస్టులు వచ్చినా ఇంటెలిజెన్స్ వర్గాలు ఎందుకు అంచనా వేయలేకపోయాయని ప్రశ్నించారు. ఇంటెలిజెన్స్ వ్యవస్థ ఏం చేస్తుందో అర్థం కావడం లేదు.

ఇప్పటికైనా పోలీసులు ఈ విషయాన్ని సీరియస్గా తీసుకోవాలి అని మంత్రి అన్నారు. గతంలో కావాలనే తన కార్యాలయం ఎదురుగా రెచ్చగొట్టే విధంగా వైసీపీ నేతలు ర్యాలీలు నిర్వహించారని టీజీ భరత్ తెలిపారు. ఈ విషయాన్ని పోలీసులకు చెప్పి, తన కార్యాలయం ఉన్న మార్గంలో కాకుండా ఇతర మార్గాల్లో నిరసనలు చేసుకునేలా చూడాలని కోరినప్పటికీ వైసీపీ నేతల ధోరణిలో మార్పు రాలేదన్నారు. పోలీసులు ఈ విషయాన్ని సీరియస్గా తీసుకోవాలని సూచించారు. కర్నూలులో నెలకొన్న పరిస్థితులను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కలిసి వివరిస్తానని మంత్రి తెలిపారు. వైసీపీ ధోరణి ఇలాగే ఉంటే చూస్తూ ఊరుకునేది లేదు అని స్పష్టం చేశారు. 1994 నుంచి 2004 వరకు టీడీపీ ప్రభుత్వ హయాంలో కర్నూలులో ఫ్యాక్షనిజాన్ని అదుపులోకి తెచ్చామని టీజీ భరత్ గుర్తు చేశారు. అవసరమైతే మళ్లీ కఠిన చర్యలు తీసుకోవాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. ఫ్యాక్షన్ రాజకీయాలను అంతమొందించినట్లే, ఇప్పుడున్న రౌడీ మూకలను కూడా తుడిచిపెట్టేలా కఠిన చర్యలు తీసుకుంటాం అని మంత్రి టీజీ భరత్ స్పష్టం చేశారు.

## వినాయక నిమర్జనం డీజే లకు స్వస్తి పలుకుదాం

- మన సంప్రదాయాలతో సాంస్కృతి కార్యక్రమాలతో నిమజ్జనం చేద్దాం
- పర్యావరణాన్ని కాపాడుకుందాం
- సిఐ వెంకటేశ్వరరావు



**బేతంచేర్ల ఆగస్ట్ 10 (మనం న్యూస్)** పట్టణంలో పోలీస్ స్టేషన్ ఆవరణంలో సీఐ వెంకటేశ్వరరావు హిందూ గణేష్ కమిటీ సభ్యులతో గణేష్ నిమజ్జన విషయాల పై సమావేశం నిర్వహించారు సమావేశంలో సీఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వినాయకుడి విగ్రహాలు మట్టి విగ్రహాలు ఏర్పాటు చేద్దాం పర్యావరణాన్ని కాపాడే బాధ్యత మనందరిదీ పట్టణాల కు దీటుగా కమిటీ సభ్యులు పర్యవేక్షణలో వివిధ సాంస్కృతి కార్యక్రమాల తో వినాయక నిమజ్జన నిర్వహిస్తున్నారు నిమజ్జన రోజు డీజే లు వద్దు మన సాంస్కృతి కార్యక్రమాల తో వినాయకుని గంగమ్మ ఒడిలోకి చేరుద్దాం ఎవరైనా కమిటీ సభ్యులు వారి ఆదేశాలను ఉల్లంఘిస్తే డీజే లను సీజ్ చేస్తామని అన్నారు హిందూ గణేష్ కమిటీ సభ్యులు గౌరీ హుస్సేన్ రెడ్డి మాట్లాడుతూ యువకులు వినాయక చవితి నిమజ్జన రోజు డీజే లు కావాలి అంటున్నారు డీజే వల్ల మన హిందూ సంప్రదాయలు కనుమరుగైపోతాయి యువకులు మన సంప్రదాయాలను గౌరవిస్తూ మన సంప్రదాయాలతో వివిధ సాంస్కృతి కార్యక్రమాల తో గణేష్ నిమజ్జన నిర్వహిద్దాం యువకులు ఆదర్శంగా నిలవాలి అని ఈ విషయాన్ని వినాయకుడి ఏర్పాటు చేసే ప్రతి ఒక్కరూ గమనించాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై రమేష్ బాబు బుగ్గన చంద్రమౌళి గూని నాగరాజు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా వుండాలి



**మహానంది, ఆగస్టు10,మనంన్యూస్.** ఆలయ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా వుండేలా చూసుకోవాలని ఈఓ శ్రీనివాస రెడ్డి తెలిపారు. సోమవారం మహానంది క్షేత్ర పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట టెంపుల్ ఇన్స్పెక్టర్ మల్లయ్య, మనోజ్ లు వున్నారు.

## గోవిందరెడ్డి మృతి పార్టీకి తీరనిలోటు

మంత్రాలయం , ఆగస్టు 10,మనం న్యూస్ ;- బిజెపి సీనియర్ నాయకులు గోవిందరెడ్డి మృతి పార్టీకి తీరని లోటు అని ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి , జనసేన పార్టీ ఇన్చార్జ్ బి లక్ష్మన్న అన్నారు. మండల పరిధిలోని మాధవరం గ్రామంలో మంత్రాలయం నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ విష్ణువర్ధన్ రెడ్డి తండ్రి బిజెపి సీనియర్ నాయకులు గోవిందరెడ్డి భౌతికకాయానిక ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి , రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు, జనసేన పార్టీ మంత్రాలయం నియోజకవర్గం ఇన్చార్జి వాల్మీకి బి లక్ష్మన్న పూలమాలలు వేసి నివాళులర్పించారు. భారతీయ జనతా పార్టీకి ఎనలేని సేవ చేశారు. ఆయన సేవలను దృష్టిలో ఉంచుకొని ఆదోని బిజెపి ఎమ్మెల్యే పార్థసారథి , మంత్రాలయం జనసేన పార్టీ ఇన్చార్జి వాల్మీకి బి లక్ష్మణ జనసేన పార్టీ మంత్రాలయం మండల అధ్యక్షులు బివి రవిచంద్ర ఎన్ గోవింద్ రెడ్డి భౌతిక కాయానికి బిజెపి జెండాను కప్పి నివాళులర్పించి గౌరవించారు. వారితోపాటు కర్నూలు జిల్లా మాజీ బిజెపి అధ్యక్షులు కనిగిరి నీలకంఠం, పెద్దకడబూరు బిజెపి నాయకులు పురుషోత్తం గౌడ్,టిడిపి నాయకులు మాజీ జెడ్పీటీసీ సి ఆర్ లక్ష్మయ్య, మూరవాణి జయన్న,సతీష్ నాయుడు, ఎమ్మినూరు బిజెపి నాయకులు దయాసాగర్, మరియు బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, పురుషులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అంతర్ పంటలపై రైతులు అవగాహన కల్పించిన ఎలినో కాంబా టుశాస్త్రవేత్తల బృందం

**సి.బెళగల్ ఆగస్టు 10 మనం న్యూస్ :** ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎల్నినో కాంబాట్ శాస్త్రవేత్తల బృందం కర్నూలు జిల్లా సి.బెళగల్ మండలంలో సోమవారం నాడు పోలకల్, కొండాపురం, ముడుమాల, కొత్తకోట గ్రామాల్లో పర్యటించి రైతులతో సమావేశమై ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల యాజమాన్యంపై అవగాహన కల్పించింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సాంకేతిక సలహా మరియు శిక్షణ కేంద్రం (ఏరువాక కేంద్రం), కర్నూలు ప్రధాన శాస్త్రవేత్త మరియు కోఆర్డినేటర్ డా. ఆర్. శారద జయలక్ష్మీ దేవి, ప్రధాన శాస్త్రవేత్త డా. పి. సుజాతమ్మ, సీనియర్ శాస్త్రవేత్త డా. ఎస్. బాలాజీ నాయక్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. కె.



మౌనిక, వివిధ గ్రామాల విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు టి. కృష్ణ, ఎస్. ఆఫ్రిన్, జి. విజయలక్ష్మితో పాటు రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు మాట్లాడుతూ, ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితుల్లో రైతులు ఆందోళన చెందకుండా అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఎవాటి నివారణకు రైతులు పిప్రోనిల్ + ఫ్లోనికమైడ్ 160 మి.లీ./ఎకరం లేదా అఫిడాపైరోపెన్ 400 మి.లీ./ఎకరం లేదా ఎసిటామిప్రిడ్ 40 గ్రా./ఎకరం మందుల్లో తగినదాన్ని మాత్రమే, శాస్త్రవేత్తలు/వ్యవసాయ శాఖ అధికారుల సూచన మేరకు పిచికారీ చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా అవసరానికి మించి ఎరువులు, పురుగుమందులు వినియోగించడం వల్ల సాగు ఖర్చులు పెరగడంతో పాటు పర్యావరణంపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని, కాబట్టి పంటను నిరంతరం పరిశీలిస్తూ, ఆర్థిక నష్టపరిధి (ఉఖీఔ) ఆధారంగా మాత్రమే పురుగుమందులను వినియోగించాలని సూచించారు. రైతులు పంటల్లో ఏవైనా సమస్యలు తలెత్తిన వెంటనే సమీపంలోని ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు లేదా వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి తగిన సాంకేతిక సలహాలు పొందాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

## మంత్రాలయం బిజెపి ఇంచార్జి విష్ణువర్ధన్కు పితృ వియోగం



**మంత్రాలయం , ఆగస్టు 10,మనం న్యూస్ ;-** మంత్రాలయం నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జ్ విష్ణువర్ధన్ రెడ్డి తండ్రి నల్లగాని గోవింద రెడ్డి అనారోగ్యంతో సోమవారం మృతిచెందారు.. విషయం తెలుసుకున్న మంత్రాలయం టీడీపీ ఇన్చార్జ్ ఎన్. రాఘవేంద్ర రెడ్డి , మాజీ సర్పంచ్ రఘునాథరెడ్డి కుటుంబ సభ్యులతో ఆయన స్వగృహానికి వెళ్లి నల్లగాని గోవింద రెడ్డి భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి, కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న వ్యక్తిని కోల్పోవడం ఎంతో బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పించారు.

## 2025 మెగా డీఎస్సీలో అక్రమ నియామకాలు

**పేపర్ లీకేజీపై సమగ్ర విచారణ జరిపించాలి**




**ఎమ్మిగనూరు ఆగస్టు 10 మనం న్యూస్** పట్టణంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు నియోజకవర్గ ఇన్చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి ఆధ్వరంలో ఈ కార్యక్రమానినిర్వహించారు నియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాల నుంచి వేలాది మంది నిరుద్యోగ యువత, విద్యార్థులు, డీఎస్సీ అభ్యర్థులు, యువకులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు శిల్పా ఎస్టేట్లోని వైఎస్సార్సీపీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ సోమప్ప సర్కిల్ వరకు సాగింది. డీఎస్సీ బాధితులకు న్యాయం చేయాలి.. నిరుద్యోగ భృతి వెంటనే అమలు చేయాలి.. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి.. నారా లోకేష్ డౌన్ డౌన్ అంటూ చేసిన నినాదాలతో పట్టణం మారుమోగింది. ర్యాలీలో రాష్ట్ర కార్యదర్శి, నియోజకవర్గ పరిశీలకులు తెర్నేకల్ సురేంద్ర రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి మండల కన్వీనర్ బసిరెడ్డి, రాష్ట్ర మేధావుల ప్రధాన కార్యదర్శి కనకవీడు లక్ష్మీకాంత్ రెడ్డి, ఎంపీపీ కేశన్న, గారు తదితరులు పాల్గొన్నారు తెర్నేకల్ సురేంద్ర రెడ్డి గారు మాట్లాడుతూ.. ఎన్నికల ముందు యువతకు నిరుద్యోగ భృతి, 20 లక్షల ఉద్యోగాలు, ఫీజు రీయింబర్స్మెంట్ పెంపు వంటి అనేక హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని విస్మరించిందని విమర్శించారు. డీఎస్సీ అభ్యర్థులు, నిరుద్యోగ యువత, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కోరారు మండల సీనియర్ నాయకులు బి.ఆర్. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కంటే రాజకీయ ప్రచారానికే ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు.

**ఇది మెగా డీఎస్సీ కాదు.. దగా డీఎస్సీ**

డీఎస్సీ కాదు.. దగా డీఎస వ్యాఖ్యానించారు. డీఎస్సీ వ్యవహారంలో వచ్చిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి నిజానిజాలను ప్రజల ముందుంచాలని, అవసరమైతే సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారునిరుద్యోగ భృతిని వెంటనే అమలు చేయాలని, విద్యా దీవెన, వసతి దీవెన, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

సంక్షేమ పథకాలు ప్రజల హక్కు వాటిని రాజకీయ బెదిరింపులకు ఉపయోగించుకునే హక్కు ఎవరికీ లేదు. నోటీసులతోనూ, పోలీసు ఆంక్షలతోనూ ప్రజల గొంతును అణచలేరు విద్యార్థులు, నిరుద్యోగుల న్యాయం కోసం మా పోరాటం కొనసాగుతుంది నియామకాలు, పేపర్ లీకేజీపై ఆయన డిమాండ్ చేశార జరుగుతున పట్టించ నిరుద్యోగు పోరాటం ఆగదు అని ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, యువజన-విద్యార్థి విభాగాల నాయకులు, గ్రామ, వార్డు కమిటీ ప్రతినిధులు, విద్యార్థులు, యువత, పార్టీ అభిమానులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు'.

## భక్తి మార్గంలో అన్నదాన సేవ.. ఉరుకుంద ఈరన్నస్వామి పాదయాత్రికులకు ఆతిథ్యం

- కోడుమూరు, గూడూరు, గోనెగండ్ల తదితర ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు



**ఎమ్మిగనూరు: ఆగష్టు 10 మనం న్యూస్** శ్రావణమాస అమావాస్య సందర్భంగా ఉరుకుంద శ్రీ ఈరన్నస్వామి దర్శనం కోసం పాదయాత్రగా వెళ్తున్న భక్తులకు ఎమ్మిగనూరు మండలం రాళ్లదొడ్డి గ్రామంలో అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కోడుమూరుకు చెందిన పండ్ల ఊరుకుందు ఆధ్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమం జరిగింది. పిలిచి తలిస్తే అగ్గిదేవుడు శ్రీ ఉరుకుంద ఈరన్నస్వామి అనే విశ్వాసంతో కోడుమూరు, గూడూరు, కైరవాడి, గోనెగండ్ల తదితర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు పాదయాత్రగా ఉరుకుంద గ్రామానికి తరలివెళ్లి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకుంటారని నిర్వాహకులు తెలిపారు. గత 10 సంవత్సరాలకు పైగా రాళ్లదొడ్డి గ్రామంలో పాదయాత్ర భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. స్వామివారిని కొలిచిన భక్తులకు కోరిన కోరికలు నెరవేరుతాయని, శ్రీ ఉరుకుంద ఈరన్నస్వామి ఆశీస్సులు భక్తులందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. శ్రావణమాసం మొత్తం భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో నియమాలు పాటిస్తూ స్వామివారి దర్శనం కోసం పాదయాత్రలు చేస్తారని తెలిపారు. ఉరుకుంద గ్రామంలో ప్రతి నెల అమావాస్య సందర్భంగా రెండు రోజుల పాటు అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో గ్రామస్తులు గొల్ల రంగస్వామి, వీరు యాదవ్, గోరంట్ల మద్దిలేటి, గొల్ల గోవిందు, ఈరన్న, రాజ్కుమార్, శ్రీధర్, వినోద్, బోయ శీను, పాండు తదితరులు పాల్గొన్నారు

## ఉరుకుంద గ్రామం నందు పిడిఎస్ఎస్ పనులు కింద నిరంతర విద్యుత్ సరఫర



**కౌతాళం ఆగస్టు 10 మనం న్యూస్:** కౌతాళం మండల పరిధిలోని ఉరుకుంద గ్రామంలో శ్రావణమాస ఉత్సవాల సందర్భంగా విద్యుత్ శాఖ తగిన ముందస్తు చర్యలలో భాగంగా పిడిఎస్ఎస్ పదుల క్రింద 16 సంఖ్య గల నియంత్రకలను ఏర్పాటుచేసి నిరంతర నాణ్యత గల మరియు ఆల్ఫా ఓల్టేజ్ నివారించడానికి చార్జి చేయడం జరిగినది ఈ పనులు విద్యుత్ శాఖ ఎస్ఈ ఈ ఓ కర్నూల్ ఆరు ప్రతాప్ కుమార్ నిరంతర పర్యవేక్షణలో ఎం. భాస్కర్ రావు ఈఈ కర్నూల్ విశ్వ శాంతి స్వరూప్ డిప్యూటీ ఇన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సురేష్ కుమార్ డిప్యూటీ కాంట్రాక్టర్, ఏ నర్సన్న అసిస్టెంట్ ఇంజనీర్, మల్లికార్జున అసిస్టెంట్ ఇంజనీర్, శ్రీనివాసులు లైన్ ఇన్స్పెక్టర్ మరియు కౌతాళం మండల విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ చర్యలకు గ్రామ ప్రజలు మరియు వ్యాపారస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



**దేవనకొండ,ఆగస్టు 11,( మనం న్యూస్ ):** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని ఉద్యోగుల సంఘం నాయకులు పేర్కొన్నారు. సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,తెర్నెకల్ నందు తెర్నేకల్ ఉద్యోగుల సంఘం తరపున తెర్నెకల్ హైస్కూల్ విద్యార్థులకు 40 వేల రూపాయల విలువ చేసే గ్రాఫైట్ తో తయారుచేసిన 20 హాకీస్టిక్స్, 20 టీషర్ట్స్, 10 బాల్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తెర్నెకల్ ఉద్యోగ సంఘ సభ్యులు మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడల పట్ల ఉన్న ఆసక్తిని గమనించి భవిష్యత్తులో హాకీ క్రీడలో రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించాలని తెలుపుతూ హాకీ మెటీరియల్ ను అందజేశారు.

విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో రాణించాలని అప్పుడే పాఠశాలకు గ్రామానికి మంచి పేరు వస్తుందని పేర్కొనడమైనది. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జయరాముడు, ఉపాధ్యాయిని రాధిక మాట్లాడుతూ హాకీ స్టిక్స్ ఇవ్వడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేయడమైనది. ఈ కార్యక్రమంలో సాఫ్ట్వేర్ వెంకప్ప,తెర్నెకల్ ఎంప్లాయిస్ సంఘము అధ్యక్షుడు సుధాకర్ బాబు, గౌరవ అధ్యక్షుడు రామచంద్ర,సెక్రెటరీ వెంకప్ప,ట్రెజరర్ రాజశేఖర్ మరియు సంఘము సభ్యులు శ్రీరాములు, మధుసూదన్ అనిల్, భీమన్న, వీరేష్,పెద్దయ్య, ఖాజా, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమము

- సి.బెళగల్ ఎస్సై వేణుగోపాల్ రాజు



**సి.బెళగల్ ఆగస్టు 10మనం న్యూస్:** సి.బెళగల్ మండల కేంద్రంలో సోమవారం నాడు బ్రాహ్మణ దొడ్డి గ్రామం నందు సి.బెళగల్ ఎస్సై వేణుగోపాల్ రాజు ఆధ్వర్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సి. బెలగల్ పోలీస్ మహిళా పోలీస్ సిబ్బందితో కలిసి బ్రహ్మణదొడ్డి గ్రామంలో గ్రామస్థులకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న నేరాలు, మహిళల భద్రత తదితర అంశాలపై గ్రామస్థులకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్లు, లింకులు, అనుమానాస్పద యాప్లు, ఆన్లైన్ ఆఫర్ల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. బ్యాంక్ ఖాతా వివరాలు, ఏటీఎం/డెబిట్ కార్డు వివరాలు, ఓటీపీ, పిన్, పాస్వర్డు వంటి వ్యక్తిగత మరియు ఆర్థిక సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. అదేవిధంగా మహిళలపై వేధింపులు, ఈవ్టీజింగ్, గృహ హింస, ఇతర రకాల నేరాలు జరిగినప్పుడు భయపడకుండా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని మహిళలకు సూచించారు. మహిళలు, బాలికల భద్రతకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. మహిళలు తమకు ఎదురయ్యే ఇబ్బందులను కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు లేదా పోలీసుల దృష్టికి తీసుకురావాలని, ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైనప్పుడు సంబంధిత అత్యవసర సహాయ నంబర్లను వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు. గ్రామస్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండటంతో పాటు, మహిళల భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని, అనుమానాస్పద కార్యకలాపాలు లేదా నేరాలకు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఎస్ఐ సూచించారు. ఈ కార్యక్రమంలో సి. బెలగల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ మరియు మహిళా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## టీడీపీ కార్యాలయంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు



**నందవరం ఆగస్టు 10 మనం న్యూస్:** నందవరం మండలంలోని స్థానిక టీడీపీ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో టిడిపి మండల కన్వీనర్ కాసింవలి పుట్టినరోజు ను టిడిపి కార్యాలయంలో పార్టీ నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ పుట్టినరోజు జరుపుకుం టున్న వారికి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మిట్టసంపురం వీరేష్. వడ్డి గోపాల్. వీరేష్. భీమేష్. వెంకటేశులు భీమేష్. పెద్దకొత్తులి కృష్ణ. మరియు వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## ఎలినీనో అవగాహన మరియు రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించిన...ఏవో

**కౌతాళం ఆగస్టు 10 మనం న్యూస్ :** కౌతాళం మండలం వివిధ గ్రామాలలో ఎల్ నినో ప్రభావం మీద ప్రాంతీయ వ్యవసాయం పరిశోధన స్థానం నంద్యాల శాస్త్రవేత్తలు మరియు కౌతాళం మండల వ్యవసాయ అధికారి మరియు ఉద్యాన అధికారి ఆధ్వర్యంలో రైతన్న మీకోసంలో భాగంగా ఎల్ నినో అవగాహన సమావేశాలు మరియు క్షేత్ర సందర్శన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా కౌతాళం మండలంలోని ఎరిగేరి,కామవరం, ఉరుకుంద మరియు చిరుతపల్లి ఆర్ఎస్కె పరిధిలోని వివిధ గ్రామాలలోని పంటలను సందర్శించి రైతులతో ముఖాముఖి చర్చించడం జరిగింది. వర్షాలు ఆలస్యమైన ఈ సమయంలో ఏఏ పంటలను వేసుకోగలము అనే అంశాలపై రైతులను సన్నద్ధం చేయడం జరిగింది.ఆగస్టు చివరి వారం వరకు వర్షాలు ఆలస్యం అయితే తక్కువ కాల పరిమితి కలిగిన పంటలైన అలసందలు,పెసలు, జొన్నలు,సజ్జలు, కొర్రలు,రాగులు వంటి చిరుధాన్యాలని మరియు పప్పు ధాన్యాల పంటలను వేసుకొని రైతులు తమ పొలాలను ఖాళీగా ఉంచకుండా తదుపరి రబీలో సన్నద్ధమవ్వాల్సిందిగా కోరడం జరిగినది. ప్రస్తుతం పొలాల్లో ఉన్నటువంటి పత్తి, మిరప మరియు కంది వంటి పంటలలో వివిధ సమస్యలపై చర్చించడం జరిగింది. పత్తిలో మెగ్నీషియం సల్ఫేట్ 1% వంటి మందులను ఆకులపై పిచికారి చేసి మెగ్నీషియం పోషక లోపాన్ని సవరించుకోవలసినదిగా రైతులకు తెలియజేయడం జరిగింది.వర్షం రాక పంట గిడిశ బారి ఉన్నచోట పంట కీలక దశల్లో ఉన్నప్పుడు పొటాషియం నైట్రేట్ ద్రావణాన్ని 5 గ్రాములు లీటరు నీటికి చొప్పున లేదా 19:19:19 లేదా యూరియా 20 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలి.ఈ కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానము నంద్యాల శాస్త్రవేత్త డా. ఎస్. ఇషా పర్వీన్,డా.ఎం. జయలక్ష్మి ,డా.ఆర్. నసీరుద్దీన్,డా. బి. హ్. చైతన్య, డా. సతీష్ బాబు,డా . ఎస్. రమదేవి పాల్గొన్నారు.ఆ తదుపరి మండల వ్యవసాయ అధికారి కే.శేషాద్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం రైతన్న మీకోసం కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. అందులో భాగంగా ఎల్ నినో మీద ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు మరియు పంట పరిస్థితులను అంచన వేయడం జరుగుతుంది.ఆ తదుపరి రఘువరన్,ఉద్యాన అధికారి మాట్లాడుతూ మిర్చి సాగును తగ్గించుకోవాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్కె సిబ్బంది విఏఏలు మరియు రైతులు పాల్గొన్నారు.




## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**మంత్రాలయం , ఆగస్టు 10,మనం న్యూస్ ;-** పేద ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎంపిటిసి మేకల వెంకటేష్ , టీడీపీ పట్టణ అధ్యక్షుడు వరదరాజు , మండల కోశాధికారి కమ్మసాలి నరసింహ ఆచారి ,మంచాల సొసైటీ డైరెక్టర్ డిసి తిమ్మప్ప లు అన్నారు. సోమవారం టీడీపీ ఇన్చార్జ్ రాఘవేంద్ర రెడ్డి ఆదేశాలు తో మంత్రాలయంలోని రామచంద్రనగర్ కాలనీల్లో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించారు. కాలనీల్లోఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమమే పథకాలు ప్రజలు వివరిస్తూ అవగాహన కల్పించారు. కాలనీలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు

త్రాగునీటి సమస్య తీర్చాలని కాలనీవాసులు కోరారు వారం రోజులలో త్రాగునీరు సమస్య ను తీరుస్తామన్నారు టవర్ ఎరియాలో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు పనులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు అశోక్ రెడ్డి , టీడీపీ యువ నాయకులు చిన్నభీమ , మద్రి శివ , మంగలి మల్లికార్జున , రాజన్న , మేకల నరసింహ , తదితరులు ఉన్నారు.

## రెహమాన్‌కుమారుడికి గాయాలు

ప్రముఖ సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ కుమారుడు, గాయకుడు అమీన్ ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. చెన్నైలో అమీన్ తన స్నేహితుడు భార్గవ్ తో కలసి కారులో వెళ్తుండగా, ఎదురుగా వచ్చిన ట్యాక్సీ వారి వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో అమీన్, భార్గవ్ తో పాటు ట్యాక్సీ డ్రైవర్ కు స్వల్ప గాయాలయ్యాయి. దీంతో వారు ఆసుపత్రిలో చేరారు. చికిత్స అనంతరం డిశ్చార్జి అయినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## ‘కొరటాల – బాలయ్య’ సినిమాపై కొత్త అప్‌డేట్?

కొరటాల శివ దర్శకత్వంలో బాలయ్య బాబు హీరోగా ఓ సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. ఐతే, మొదట ఈ నెల మూడో వారం నుంచి రెగ్యులర్ షూటింగ్ ను స్టార్ట్ చేయాలని ప్లాన్ చేసినా.. బాలకృష్ణకు మోకాలి గాయం కావడంతో షెడ్యూల్ రద్దు అయింది. ఐతే సెప్టెంబర్ సెకండ్ వీక్ నుంచి ఈ సినిమాకు సంబంధించి ఒక కీలకమైన షెడ్యూల్ మొదలుకానుందని తెలుస్తోంది. ఈ షెడ్యూల్ లో బాలయ్య లేని సన్నివేశాలను తీయబోతున్నారని తెలుస్తోంది. కేవలం ఈ



షెడ్యూల్ కోసమే సుమారు 15 రోజులకు పైగా షూటింగ్ సాగనుంది. అన్నట్టు ఈ సినిమాలో ఫ్యామిలీ ఎమోషన్స్ ప్రధానంగా ఉంటాయని తెలుస్తోంది. స్టోరీ కూడా ప్రత్యేకంగా ఉంటుందట. దేవర తర్వాత కొరటాల శివ చేస్తున్న సినిమా కావడంతో.. కథ పై కొరటాల బాగా కసరత్తులు చేశారట. కాగా సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

### 40 ఎకరాల బీడు భూమి..

## అత్యాధునిక క్రికెట్ శిక్షణ కేంద్రంగా రూపాంతరం!

గత కొద్ది రోజులుగా సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ పేరు మార్మోగుతోంది. ఆటగాళ్ల గాయాల విషయంలో సరైన చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. తాజాగా ఈ సీవోఈను బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్, కార్యదర్శి దేవజిత్ సైకియా, బోర్డు అధికారులు సందర్శించారు. సీవోఈ హెడ్ వీవీఎస్ లక్ష్మణ్ తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. క్రీడాకారులకు అన్ని సదుపాయాలను కల్పించడంలో లక్ష్మణ్ కృషి అభినందనీయం. అయితే, దాదాపు 40 ఎకరాల బంజరు భూమిని సకల సదుపాయాలతో కూడిన ‘సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్’గా తీర్చిదిద్దడంలో బీసీసీఐ మాజీ కార్యదర్శి.. ప్రస్తుత ఐసీసీ ఛైర్మన్ జై షా పాత్ర అత్యంత కీలకం. ఇదే విషయాన్ని తాజాగా బీసీసీఐ కార్యదర్శి సైకియా, సీవోఈ హెడ్ లక్ష్మణ్ గుర్తు చేసుకున్నారు.

‘‘సీవోఈ ఇంత స్థాయిలో అభివృద్ధి కావడానికి జై షా వేసిన అడుగులే కారణం. కార్యదర్శిగా ఉన్నప్పుడు.. బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్లో అందరితో చర్చించి ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక ఆయనదే కీలక పాత్ర. యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని పట్టుబట్టారు. పాత జాతీయ క్రికెట్ అకాడమీ స్థానంలో అద్భుతమైన సదుపాయాలు కలిగిన ఎక్సెలెన్స్ సెంటర్ను నిర్మించాం. ప్రాజెక్టును ప్రారంభించే క్రమంలో చాలా నిబంధనలను పాటించాల్సి వచ్చింది. ఈ క్రమంలో ఎదురైన చట్టపరమైన అడ్డంకులను తొలగించడానికి జై షా వ్యక్తిగతంగా చాలాసార్లు ఇక్కడికి వచ్చారు. దాదాపు 40 ఎకరాల బీడు భూమిని క్రమబద్ధీకరించుకొనే క్రమంలో సవాళ్లు ఎదురయ్యాయి. నిరుపయోగంగా ఉన్న ఈ భూమిని తిరిగి తీసుకోవాలని కొందరు స్థానికులు భావించారు. మేం అనుకొన్న సమయానికి పనిని ప్రారంభించడానికి ల్యాండ్ ప్రక్రియ అడ్డంకిగా మారింది. అప్పుడు జై షా కృషి మరువలేనిది. అందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చి ఇబ్బందులను తొలగించి మార్గం సుగమం చేశారు’’ అని దేవజిత్ గుర్తు చేసుకున్నారు.

**రెండేళ్లలోనే..**

‘‘కేవలం రెండేళ్లలోనే అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో కూడిన సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్ సెంటర్ సిద్ధం చేయగలిగాం. ఇందులో ఎక్కువ క్రెడిట్ జై షాదే. ఈ ప్రాజెక్టు పట్ల చాలా ఆసక్తి చూపించారు. ఆర్కిటెక్ట్స్, ఎల్ అండ్ టీ టీమ్తో నిరంతరం



సంప్రదింపులు జరిపారు. ఇదంతా నేను దగ్గర నుంచి చూశా’’ అని వీవీఎస్ లక్ష్మణ్ తెలిపాడు. 2022 ఫిబ్రవరి 14న ఈ నిర్మాణ పనులు ప్రారంభించగా.. 2024 నవంబర్ లో సీవోఈ కార్యకలాపాలు మొదలైన సంగతి తెలిసిందే.



## గౌతమ్ గంభీర్ రికార్డుపై కన్నేసిన రవీంద్ర జడేజా

టీమిండియా స్టార్ ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా దాదాపు 8 నెలల తర్వాత తిరిగి జాతీయ జట్టు తరపున ఆడేందుకు సిద్ధమయ్యాడు. ఆగస్టు 15 నుంచి గాలె వేదికగా శ్రీలంకతో జరగనున్న తొలి టెస్టులో జడేజా బరిలోకి దిగనున్నాడు. ఈ మ్యాచ్ కు ముందు జడేజాను పలు అరుదైన రికార్డులు ఊరిస్తున్నాయి.

**జడేజా ముందున్న రికార్డులు ఇవే**

ఈ మ్యాచ్ లో జడేజా మరో రెండు వికెట్లు పడగొడితే టెస్టుల్లో 350 వికెట్ల మైలు రాయిని అందుకున్న ఐదో భారత బౌలర్ గా నిలుస్తాడు.

అదేవిధంగా మరో 4 వికెట్లు సాధిస్తే శ్రీలంకపై టెస్టుల్లో అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్ల జాబితాలో ఐదో స్థానానికి చేరుకుంటాడు. ప్రస్తుతం ఈ రికార్డు వెటరన్ పేసర్ ఇషాంత్ శర్మ పేరిట ఉంది. ఇషాంత్ శర్మ 12 టెస్టుల్లో 36 వికెట్లు తీయగా, జడేజా 7 టెస్టుల్లోనే 23.72 సగటుతో 33 వికెట్లు పడగొట్టాడు.

ఈ జాబితాలో అనిల్ కుంబ్లే (74 వికెట్లు), రవిచంద్రన్ అశ్విన్ (62), హర్భజన్ సింగ్ (53), కపిల్ దేవ్ (45) మొదటి నాలుగు స్థానాల్లో ఉన్నారు.

దేవిధంగా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ రికార్డుపై కూడా అతడు కన్నేశాడు. మరో 60 పరుగులు చేస్తే టెస్టుల్లో అత్యధిక పరుగులు చేసిన జాబితాలో గంభీర్(4,154)ను జడ్డూ అధిగమిస్తాడు. కాగా జడేజా మంచి టచ్ లో ఉన్నాడు. శ్రీలంక ఎలెవన్తో జరిగిన ప్రాక్టీస్ మ్యాచ్ లో జడేజా బ్యాట్ తో పాటు బంతితో కూడా రాణించాడు.

## సీఎస్కే హెడ్ కోచ్‌గా బ్రెండన్ మెక్ కల్లమ్!

ఐపీఎల్-2027 సీజన్ కు ముందు చెన్నై సూపర్ సూపర్ కింగ్స్ తమ కొత్త హెడ్ కోచ్ కోసం వేట ప్రారంభించింది. హెమాంగ్ బదానీ, రవిచంద్రన్ అశ్విన్, రాహుల్ ద్రవిడ్ వంటి భారత మాజీ ఆటగాళ్ల పేర్లు ప్రచారంలోకి వచ్చినప్పటికీ.. సీఎస్కే మాత్రం విదేశీ హెడ్ కోచ్ కోసం వెతుకుతున్నట్లు తెలుస్తోంది. స్టీఫెన్ ఫ్లెమింగ్ స్థానంలో మరో న్యూజిలాండ్ లెజెండ్ బ్రెండన్ మెక్ కల్లమ్ ను తమ జట్టు ప్రధాన కోచ్ గా ఎంపిక చేయాలని సీఎస్కే భావిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. కాగా మెక్ కల్లమ్ ఇటీవల ఇంగ్లండ్ టెస్టు జట్టు హెడ్ కోచ్ బాధ్యతల నుంచి తప్పుకొన్న సంగతి తెలిసిందే. అయితే అతడు ఇంగ్లీష్ జట్టు వైట్ బాల్ కోచ్ గా మాత్రం కొనసాగుతున్నాడు. త్వరలోనే ఈ పదవి నుంచి కూడా అతడు వైదొలిగే అవకాశమున్నట్లు పలు రిపోర్ట్ లు పేర్కొంటున్నాయి. ఇకపై అతడు ఫ్రాంచైజీ క్రికెట్ పై దృష్టిసారించే అవకాశముందన్న ప్రచారం జరుగుతోంది.



కాగా మెక్ కల్లమ్ కు సీఎస్కేతో మంచి అనుబంధం ఉంది. అతడు ఫ్లెమింగ్ నాయకత్వంలో సీఎస్కే తరపున ఆడాడు. ఈ నేపథ్యంలోనే అతడిని తమ కోచ్ గా నియమించాలని నియమించాలని భావిస్తున్నట్లు క్రికెట్ వర్గాలు వెల్లడించాయి. కానీ దీనిపై సీఎస్కే నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. మరోవైపు ముంబై ఇండియన్స్ కెప్టెన్, స్టార్ ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యాను ట్రేడ్ చేసుకోవడానికి కేకేఆర్, లక్నో సూపర్ జెయింట్స్ తో పాటు సీఎస్కే కూడా ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం. అయితే ప్రస్తుతం ఫ్రాంచైజీ పూర్తి దృష్టి హెడ్ కోచ్ ఎంపికపైనే ఉందంట. కోచ్ ఎంపిక ఖరారైన తర్వాతే పాండ్యాపై ఒక నిర్ణయానికి వచ్చే అవకాశం ఉంది.

## షార్ట్ నిక్కర్‌లో ప్రగ్యా జైస్వాల్

**మోస్ట్ హాటెస్ట్ బ్యూటీ ప్రగ్యా జైస్వాల్ గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. ఇప్పటివరకు పలు తెలుగు చిత్రాల్లో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఈ భామ.. కమర్షియల్ సినిమాల్లో తన అందాలతో యువతను ఆకట్టుకుంది. సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టివ్ గా ఉంటూ ఎప్పటికప్పుడు గ్లామరస్ ఫొటోలను షేర్ చేస్తూ అభిమానులను అలరిస్తోంది. దీంతో సోషల్ మీడియాలో ప్రగ్యా జైస్వాల్ కు ఉన్న ఫాలోయింగ్ కూడా రోజురోజుకూ పెరుగుతోంది. తాజాగా ఈ బ్యూటీ మరోసారి తన గ్లామర్ ట్రీట్తో కుర్రకారును కట్టిపడేసింది. వైట్ కలర్ పొట్టి నిక్కర్ కు మ్యాచింగ్ టీ షర్ట్ ధరించిన ప్రగ్యా.. సోఫాపై డిఫరెంట్ యాంగిల్స్ లో కూర్చొని ఫొటోలకు పోజులిచ్చింది. తన గ్లామరస్ లుక్ హైలైట్ అయ్యేలా ఇచ్చిన ఈ స్టిల్స్ లో ప్రగ్యా జైస్వాల్ మరింత హాట్ గా కనిపించింది.**

**దీంతో ఈ ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారి నెటిజన్ల దృష్టిని ఆకర్షిస్తున్నాయి.**



## ‘ఇంద్రపుత్ర’గా కిరణ్ అబ్బవరం.. టైటిల్ ఫిక్స్!

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం ప్రస్తుతం ‘చెన్నై లవ్ స్టోరీ’ విజయానందంలో ఉన్నారు. ఐతే, తన కెరీర్ లోనే భారీ బడ్జెట్తో రూపొందే ఓ పౌరాణిక చిత్రం కోసం ఆయన ప్రేరణ అరోరా మరియు జీ స్టూడియోస్తో జతకట్టారన్న విషయం తెలిసిందే. ఐతే, ఈ చిత్రానికి ‘ఇంద్రపుత్ర’ అని పేరు పెట్టినట్లు చిత్ర బృందం తాజాగా అధికారికంగా ప్రకటించింది. ‘కాంతార: చాప్టర్ 1’ చిత్రానికి ఫస్ట్ అసిస్టెంట్ డైరెక్టర్గా పనిచేసిన శ్రీకాంత్ పుప్పాల ఈ పాన్-ఇండియా చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ అక్టోబర్లో ప్రారంభం కానుంది. కీర్తన్ సహ-నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రం, నిర్మాతలు ప్లాన్ చేస్తున్న పౌరాణిక ప్రపంచంలో మొదటి భాగం కానుంది. ఇక ఈ సినిమాకి సంబంధించిన నటీనటులు, సాంకేతిక నిపుణులు మరియు ప్రాజెక్ట్కు సంబంధించిన మరిన్ని వివరాలు రాబోయే రోజుల్లో వెల్లడి కానున్నాయి.



## ‘అగధ’ కేవలం హారర్ మాత్రమే కాదు.. – నిర్మాత శ్యామ్ ప్రసాద్ రెడ్డి

టాలీవుడ్ సీనియర్ నిర్మాత ఎమ్.ఎస్.రాజు కొంత లాంగ్ గ్యాప్ తర్వాత దర్శకత్వ బాధ్యతలు చేపట్టి తెరకెక్కించిన లేటెస్ట్ హారర్ థ్రిల్లర్ చిత్రం ‘అగధ’. కామాక్షి భాస్కర్ల, ఉల్కా గుప్తా, శ్రవణ్ రెడ్డి ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఈ చిత్రానికి సంబంధించిన గ్రాండ్ ప్రీ-రిలీజ్ ఈవెంట్ను హైదరాబాద్లో తాజాగా నిర్వహించారు. ఈ వేడుకలో ప్రముఖ నిర్మాత శ్యామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ‘అగధ’ చిత్రం తప్పక విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్.ఎస్. రాజుతో తనకున్న 45 ఏళ్ల అనుబంధాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ‘‘సినిమా కథనంపై పూర్తి పట్టు సాధించిన ప్యాషనేట్ ప్రొడ్యూసర్ ఆయన. ఇప్పుడు ‘అగధ’ అనే డిఫరెంట్ కాన్సెప్ట్తో వస్తున్నారు. ట్రైలర్ విజువల్స్, సంగీతం, ఎడిటింగ్ అద్భుతంగా ఉన్నాయి. ఇది కేవలం భయపెట్టే హారర్ సినిమా మాత్రమే కాదు.. మంచి ఎమోషన్స్, థ్రిల్లింగ్ సన్నివేశాలతో కూడిన గొప్ప అనుభూతినిచ్చే చిత్రం అవుతుంది’ అని శ్యామ్ ప్రసాద్ రెడ్డి తెలిపారు. అలాగే, కామాక్షి భాస్కర్ల స్క్రీన్ ప్రెజెన్స్ సినిమాను ముందుండి నడిపిస్తుందని, చిత్రబృందానికి పెద్ద విజయం దక్కాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు.



## ‘కొరియన్ కనకరాజు’.. గ్రాండ్ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా చిరంజీవి!

మెగాప్రిన్స్ వరుణ్ తేజ్ కథానాయకుడిగా నటించిన ‘కొరియన్ కనకరాజు’ చిత్రం థియేటర్లలో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. మేర్లపాక గాంధీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ హారర్ కామిడీ ఎంటర్ టైనర్ ను ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్ టైన్మెంట్స్, యూవీ క్రియేషన్స్ సంస్థలు సంయుక్తంగా నిర్మించాయి. బాక్సాఫీస్ వద్ద ఈ సినిమా మంచి విజయాన్ని సాధించింది. ఈ విజయాన్ని పురస్కరించుకుని చిత్రయూనిట్ ‘మెగా బ్లాక్ బస్టర్ సెలబ్రేషన్స్’ పేరుతో సక్సెస్ మీట్ ను నిర్వహిస్తోంది. ఆగస్టు 11 సాయంత్రం 4 గంటల నుంచి హైదరాబాద్ లోని ఐటీసీ కోహినూర్ హోటల్ లో ఈ వేడుక జరగనుంది.

**ముఖ్య అతిథిగా మెగాస్టార్ చిరంజీవి**

ఈ గ్రాండ్ ఈవెంట్ కు మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. వరుణ్ తేజ్ తో పాటు చిత్ర బృందాన్ని నేరుగా అభినందించేందుకు ఆయన ఈ వేడుకకు వస్తుండటంతో అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది. రాయలసీమ నేటివిటీకి కొరియన్ ఫాంటసీ అంశాలను జోడించి దర్శకుడు మేర్లపాక గాంధీ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. ఇందులో వరుణ్ తేజ్ నటనతో పాటు సత్య కామెడీ ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఈ విజయోత్సవ వేడుక ద్వారా చిత్రబృందం తమ ఆనందాన్ని అభిమానులతో పంచుకోనుంది.




Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No.New:3-88, Old : 3-22, Chandra Theatre, Gosala, Penamaluru Mandal, Krishna District,(AP),Pin -521151, And Published at H.No.23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet Guntur(District) AP-522002. EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939.